

2వ పేజీలో...

## విద్యార్థి దశ నుండే లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

**మత్తు పదార్థాలకు బానిసలయితే భవిష్యత్తు అంధకారమే...**

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు...**

లక్ష్మీదేవిపల్లి, మార్చి 12 ప్రభాతవార్త: ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా "మత్తుపదార్థాల వినియోగం


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 13, మార్చి 2026    16 పేజీలు


- ఇక్కడి రెవెన్యూని భ్రష్టు పట్టించారు
- దొంగ వారసత్వాలు.. నకిలీ పార్టేషన్లు
- బతికున్న వారిని రికార్డుల్లో చంపేసి మరీ మ్యుటేషన్లు
- కొన్నింట్లో డెత్ సర్టిఫికెట్లే పెట్టకుండా బరితెగింపు
- రాష్ట్రస్థాయికి చేర్చిన వెలుగుమట్ల ఉదంతం
- సమగ్ర నివేదిక తెప్పించుకున్న సిసిఎల్ఏ
- నాచారం రెవెన్యూలో ఆ 36 కుంటల సంగతేంటి
- అల్లిపల్లి పాతికెకరాల వివాదం తీవ్ర రూపం
- ఇలా ఇంకెన్నో అవినీతి ఫైళ్ళు
- అశ్వారావుపేటలో ఎస్సి ల కడుపుకొట్టిన ప్రముఖుడు
- సర్కార్ భూమిలో వీళ్ళకి పట్టాలెలా వచ్చాయి
- ఇదీ వివాదం కానున్నది





2వ పేజీలో...

# ఎంత బరితెగింపు!?

## దమ్మపేటలో వందల కోట్ల భూకుంభకోణం

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

తవ్వేకొద్దీ దమ్మపేట తహశీల్దార్ కార్యాలయంలో అవినీతి ఊట పెల్లుబుకుతున్నది. ఒకటా రెండా ఎన్నని చెప్పగలం దాదాపు రూ.1000 కోట్ల విలువైన ఏజన్సీ భూములు అడ్డగోలుగా రికార్డుల్లోకి పక్కా పట్టాలుగా వచ్చి కూర్చున్నాయి. 1/70 సవరణని ఎన్నిసార్లు ఉటంకించినా ఒకటే..అదే..,"ఏజన్సీలో గిరిజనేతర రైతుల మధ్యన భూక్రయవిక్రయాల నిషేధం". ఆయా కుటుంబాల మధ్య క్లాస్1 వారసుల పార్టేషన్లు ఏదా సక్సెషన్లు, ఈ ప్రక్రియను మాత్రమే చట్టం అనుమతిచ్చింది. అందుకే దొడ్డిదారిన కొనుగోళ్ళు చేసేయడం.,పట్టాదారు మరణిస్తే వారికి వారసులమనో.,పార్టేషనయితే నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొంది పని కానిచ్చేయడమో చేస్తున్నారు. ఇది ఎక్కడి దాకా వచ్చిందంటే.,కొన్ని సక్సెషన్లలో పట్టాదారు బతికుండగానే రికార్డు పరంగా మరణించినట్లు



2వ పేజీలో...

## ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- శిక్షణ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలి
- గ్రామ పంచాయతీ నిధులను ప్రణాళిక బద్ధంగా వినియోగించాలి
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

**ప్రభాతవార్తప్రతినిధి, ఖమ్మం**

ఫలానా నాయకుని హయంలో మా ప్రాంతం బాగా అభివృద్ధి చెందిందని ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,!! గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, మునిసిపల్

## ఏకలవ్య పాఠశాలలో ఫుడ్ పాయిజన్



2వ పేజీలో...

- 30 మంది విద్యార్థిని, విద్యార్థులకు అస్వస్థత
- 13మందికే అంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేసిన పాఠశాల యాజమాన్యం
- ముగ్గురు విద్యార్థులకు ఆగని విరోచనాలు
- 108లో తరలింపు

**దమ్మపేట రూరల్ మార్చి 12 ప్రభాతవార్త**

దమ్మపేట మండల పరిధిలోని ఏకలవ్య పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఫుట్పాయిజన్ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం సాయంత్రం నుంచి పాఠశాలలోని 30 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఎనిమిది మంది

## భద్రాద్రిలో ముదురుతున్న పంచాయతీ

- అభివృద్ధి పేరుతో అర్ధరాత్రి ఇసుక తోలకాలు
- పట్టుకున్న సీఐపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు
- డస్ట్ అని నమ్మపలకిస్తూ ఆగ్రహాలు
- అధికారంలో ఉంటే అందరూ చిన్న చూపేనా అంటూ ఎదురవుతున్న ప్రశ్నల పర్వం
- ఇసుక ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ నుంచి బయటకు ఎలా వెళ్లిందంటూ ఏఎస్పి ఆరా

2లో..

### పోలీస్, సర్పంచ్ మధ్యవార్





**భద్రాచలం టౌన్, ప్రభాతవార్త**

గతంలో భద్రాచలం పోలీస్ స్టేషన్ అంటే పాడు బడ్డ బంగ్లాల... వాస్తుకు పనికిరాని భవనంలో

## ఎంత బరితెగింపు !?

### మొదటి పేజీ తరువాయి..

నకిలీ డెత్‌సర్టిఫికెట్లు సృష్టించి వారసత్వ హక్కులు పొందడం చూస్తే., నిజంగా వ్యవస్థని ఎంతగా నాశనం చేస్తున్నారో.. ఆశ్చర్యం కలుగుతుంది. నిజమెంతో తెలియలేదుగానీ.,కొన్ని సందర్భాల్లోనయితే డెత్ సర్టిఫికెట్లు పెట్టకుండానే "సక్సెషన్" మ్యుటేషన్ చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. ప్రత్యేకించి ఇలాటి బాపతు కేసులపై కొందరు మండల ప్రముఖులు రికార్డులన్నీ సేకరించి.,పెద్దస్థాయిలో ఫిర్యాదు చేయడానికి సిద్ధపడ్డారట. వాళ్ళు ప్రభాతవార్తకూ ఆధారాలు అందిస్తామన్నారు. ఇకపోతే పార్టేషన్ల విషయానికి వస్తే అల్లిపల్లి ప్రాంతంలో పాతికెకరాలకు సంబంధించి ఓ రాజకీయ ప్రముఖుడి పాత్రమీద రెవెన్యూలోపల వివాదం సాగుతున్నట్లు వినికిడి. ఇప్పటికే ఇందులో 15 ఎకరాల యాజమాన్య హక్కు మార్పిడి జరిగిపోగా.,తత్తిమా 10 ఎకరాల దగ్గర సమస్య తీవ్రతరమవుతున్నట్లు చెబుతున్నారు. ఇంతకుమునుపు తహశీల్దార్ ఈ సాహసానికి ఒడిగట్టినట్లు తెలుస్తున్నది. ఒరిజినల్ పట్టాదారు ప్రమేయం లేకుండానే రాజకీయ అండతో కైవశం చేసుకున్నట్లు ప్రచారం జోరుగా ఉంది కానీ నిజాలేమిటో రికార్డులు చేతికి అందితే తప్ప ఖచ్చితంగా వెల్లడించడానికి వీలుండదు. ఐతే దీనికి సంబంధించి పట్టాదారు మాత్రం మానసికంగా నలుగుతున్నట్లు తెలుస్తున్నది.

#### రాష్ట్రస్థాయిలో మల్లారం

మల్లారం రెవెన్యూ గ్రామం ఇప్పుడు రాష్ట్రస్థాయిలో మార్మోగుతున్న విషయం తెలియంది కాదు. ప్రముఖులంతా చాలామంది ఇందులోనే ఉన్నారు. ఓపక్క ఇంత గొడవ జరుగుతుంటే ఈమధ్యనే ఇద్దరు గిరిజనేతరుల మధ్యన ఏకంగా ఓ 4 ఎకరాల ఖరీదైన భూమికి సక్సెషన్ ఇచ్చేసి రెవెన్యూ వారు అవినీతికి పరాకాష్టగా నిలిచినట్లు వార్తలు వస్తున్నాయి. నాగుపల్లిలో జరిగినట్లుగా చెప్పబడుతున్న ఇది ఇప్పుడు రాజధాని దాకా చేరింది. సమస్త ఆధారాలతో కొందరు ఫిర్యాదుచేయబోతున్నారని వినికిడి.

#### నాచారం లో ఆ 36 కుంటల పార్టేషన్

ఇదే మండలంలోని నాచారం రెవెన్యూకూడా గిరిజన ప్రాంతమే. కాగా ఓ 36 కుంటల పైచిలుకు భూమికి తాజా పార్టేషన్ ఇచ్చిపారేసినట్లు విస్తృత ప్రచారం జరుగుతున్నది. ఐతే ఆ శ్లాట్ చలాన్ తేదీ 2024 సంవత్సరం చివరిలోది. అందువల్ల ఇప్పుడైతే పార్టేషన్ అనేది తహశీల్దార్ చేతుల్లో లేనందున ఇది పాతదేనా లేక కొత్తగా ఏదైనా మాయచేశారా.,అసలు ఇది నిజమా కాదా అనేది తెలియడంలేదు. పాత తహశీల్దార్ శ్రీకారం చుట్టి మధ్యలో వదిలేస్తే.,తర్వాత వచ్చిన తహశీల్దార్‌కి 'డిజిటల్ కీ" ఫ్రీ అవుతుందనే ఓ ప్రచారం బాగా ఉంది. ఆర్‌డిఓ ఇవ్వాల్సిన అప్రూవల్స్ ఈవిధంగా దొడ్డిదారిన తహశీల్దార్లకు సాధ్యమేనా ? ఏమో తెలియదు మరి.

#### అశ్వారావుపేటలో రాజుకున్న చిచ్చు

ఇక్కడి ప్రభుత్వ సర్వే నెంబర్లో ఓ రాజకీయ ప్రముఖుడు ఏకంగా పట్టాదారు పాస్‌బుక్ చేయించుకున్న ఉదంతం వెలుగు చూసింది. ఇంతకు మునుపు ఇది నిరుపేద ఎస్‌సి ల పేరుతో ఎసైన్డ్ పట్టాలుగా ఉన్నాయి. అలాంటిది వారి పేర్లు తొలగించి ఈ అపరకోటీశ్వరులు సర్కారీ భూముల్ని ఏవిధంగా కాజేశారో.,ఇందుకు సహకరించిన తహశీల్దార్ ఎవరో తేలాలంటూ బాధితులు హైద్రాబాద్ స్థాయిలో ఫిర్యాదు చేయబోతున్నారు.

---

## ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ఇతర ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, రాష్ట్ర కేబినెట్ ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని, ప్రజల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన లబ్ధిదారు లకు అవి చేరేలా చూడాలని తెలిపారు. డబ్బు సంపాదించడం కోసం ప్రజా ప్రతినిధులు ఎవరు రాజకీయంలోకి రాలేదని అన్నారు. సర్పంచ్ నుంచి కలెక్టర్ వరకు ప్రజలకు సేవ చేసే అవకాశం భగవంతుడు మనకు అందించారని, మనం అధికారంలో ఉన్న సమయంలో గ్రామంలో మంచి అభివృద్ధి జరిగింది, మంచి పనులు జరిగాయనే మంచి పేరు సంపాదించాలని తాపత్రయ పడతామని మంత్రి అన్నారు. ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత మనపై నేడు ఉందని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కొంత సమయం కేటాయిస్తే క్షేత్రస్థాయిలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. పాలక వర్గాలు లేక గ్రామాలకు నిధులు రాలేదని, గత నెలన్నర కాలంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల అయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు విడుదల అవుతాయని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి జనాభా ఆధారంగా 5 లక్షల నుంచి 60 లక్షల రూపాయల వరకు నిధులు విడుదల అయ్యాయని, ఈ నిధులు ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. చట్ట పరిధిలో నిధులను సద్వినియోగం చేయాలని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా కాపలాదారుగా ఉండాలని తెలిపారు. పేద ప్రజలకు నిరంతరం మంచి చేసే విధంగా, రాజకీయాలకతీతంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం గెలిచిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. ప్రతి ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా తన సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య ఏ గ్రామంలో లేకుండా ఉండే విధంగా అధికారులు, నూతన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు సద్వినియోగం అయ్యే విధంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు తెలిపారు. గ్రామాలలో సమస్యలు కేవలం డబ్బుతో మాత్రమే పరిష్కారం కావని అన్నారు. సిసి రోడ్ల, డ్రైయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టడం చాలా కీలకమని అన్నారు. గ్రామాలలో నిర్మించే నూతన రోడ్లు, డ్రైయిన్ సమయంలో అధికారులు ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ అధికంగా ఉండాలని, ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. ప్రజలతో నిరంతరం ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ సమయస్ఫూర్తితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు సరిగ్గా వినియోగించుకోవాలని సూచించారు. ..జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం కీలకమని తెలిపారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పట్టణ ప్రాంత ప్రజా ప్రతినిధులకు విధి నిర్వహణ, ప్రభుత్వ ముఖ్యమైన కార్యక్రమాలు ప్రజలకు అందించేందుకు ఉన్న నిబంధనలు విధివిధానాల గురించి తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో 99 రోజుల కార్యాచరణ చేపట్టడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి తమ గ్రామం, మున్సిపల్ వార్డు/డివిజన్ పరిధిలో నిబంధనల ప్రకారం బాగా పనిచేసి జాతీయస్థాయిలో ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, పంచాయతీ రాజ్ డిప్యూటీ కమీషనర్, జిల్లా ప్రత్యేక అధికారిణి విద్యాలత, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిపిఓ రాంబాబు, డిఆర్డిఓ కె. శ్రీరామ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రామారావు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మీ ్మ, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు నాయక్, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు, సర్పంచులు, మునిసిపల్ చైర్ పర్సన్లు, వార్డు కౌన్సిలర్ లు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

## ఏకలవ్య పాఠశాలలో ఫుడ్ పాయిజన్

### మొదటి పేజీ తరువాయి..

బాలురు 22 మంది బాలికలు వాంతులు విరోచనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాల్సిన అధ్యాపకులు విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. పట్వారి గూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల్ని పాఠశాలకు రప్పించి ఇక్కడే వైద్యం అందించి విద్యార్థులకు సపర్యాలు చేసి విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే గురువారం రాత్రి 8 గంటలకు దమ్మపేట తాసిల్దార్ రామ్ నరేష్ కు విషయం తెలియడంతో హుటాహుటిన ఏకలవ్య పాఠశాలకు చేరుకొని పాఠశాల యాజమాన్యాన్ని నిలదీశారు. తాసిల్దార్ రామ్ నరేష్ తనిఖీ సమయంలో సైతం ముగ్గురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతతో విరోచనాలు, వాంతులు తో బాధపడుతూ ఉండటంతో మరింత ఆగ్రహానికి గురయ్యారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న కనీస సమాచారాన్ని ఇవ్వకుండా దాచిన పాఠశాల యాజమాన్య తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. విద్యార్థులను పర్యవేక్షి ంచాల్సిన డాక్టర్ సైతం అందుబాటులో లేకపోవడంతో ఆయన మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ పట్వారి గూడెం ప్రభుత్వ వైద్యాధికారి దివాకర్ కు ఫోన్ చేసి వివరాలు సేకరించగా అప్పటివరకు 13 మంది విద్యార్థులే అస్వస్థ గురువు అయినట్టు యాజమాన్యం తెలపగా వైద్యాధికారి దివాకర్ మాత్రం మొత్తం 30 మంది విద్యార్థిని, విద్యార్థులు అస్వస్థకు గురైనట్టు వెల్లడించారు. దీనితో పాఠశాల యజమాన్యంపై కోపోద్రిక్తుడైన తాసిల్దార్ విషయాన్ని కలెక్టర్ దృష్టిలో ఉందని పాఠశాల యాజమాన్యంపై తప్పక చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వెంటనే విద్యార్థులను 108 అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్యశాల కు తరలించారు.

---

## భద్రాద్రిలో ముదురుతున్న పంచాయతీ

### మొదటి పేజీ తరువాయి..

ఉండేది.. అటువంటి పోలీస్ స్టేషన్ ను భద్రాచలంలో ఎస్హెచ్ఓ గా బాధ్యతలు చేపట్టిన నాగరాజు హయంలో ఎన్నో రూపురేఖలు మార్చారు. చూడడానికే అసహ్యం ఉండే పోలీస్ స్టేషన్ భవనం.. ఇప్పుడు జిల్లాలోని అంతటి మైదానం కలిగిన, ఆకర్షణీయమైన పోలీస్ స్టేషన్ లేదంటే అతిశయోక్తి కలుగక మానదు. అటువంటిది అంత అందమైన భవనం రూపొందించినందుకు సిఐ నాగరాజుకు దిష్టి తగిలిందో ఏమో... ఆయన వ్యక్తిగత కారణాలతో సెలవు పై ఊరు వెళ్లిన వెమ్మటే ఆయనపై ఫిర్యాదుల పర్వం రేకెత్తుతుంది.

#### పోలీస్, సర్పంచ్ మధ్యవార్

భద్రాచలం సిఐ నాగరాజుపై సర్పంచ్ పూనెం కృష్ణ దొర తన అనుచరగణంతో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్యే, మేము అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని అందులో భాగంగా అభివృద్ధి పనులు చేపట్టామని, ఆరవ తేదీ సాయంత్రం మిగిలిన డస్టును తీసుకొని వెళుతుంటే భద్రాచలం సిఐ అదుపులోకి తీసుకున్నారని,నేను వదిలేయమని అడిగగా తీసుకెళ్తే బాగుండదని అన్నారని, అదే రోజు పదిన్నర గంటలకు ఫోన్ చేసి ఏమనుకుంటున్నారు, ఇది పద్ధతి కాదు, ఇంకోసారి పోలీస్ స్టేషన్ కు వస్తావా అని బెదిరించారని, రోడ్డు పోసే కాంట్రాక్టర్ ను, ట్రాక్టర్ డ్రైవర్ ను సెల్లులో ఉంచి ఇబ్బందులకు గురి చేశారని, ఈ విషయాన్ని ఖండించానని, ఇసుక అక్రమ రవాణా చేసే వారిని కాకుండా అభివృద్ధి కోసం వే బిల్లు, అనుమతులు ఉన్న ఇసుకను అధికారికంగా తీసుకు వెళుతుంటే హరాస్మెంట్ చేశారని దీనిని ఖండిస్తున్నానని, ఒక ఆదివాసి సర్పంచ్ అయిన నన్ను అవమానించారని, ఈ విషయంపై ఏ ఎస్ పి కు ఫిర్యాదు చేశానని, విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.

#### ఇసుక ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ నుంచి బయటకు ఎలా వెళ్లిందంటూ ఏఎస్పి ఆరా

ఈ ఘటనకు గల కారణం సిఐ సర్పంచ్ కు ఫోన్ చేయడమేనని, అసలు సిఐ సర్పంచ్ కు ఎందుకు ఫోన్ చేశారని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆరా తీసినట్లు సమాచారం. అర్ధరాత్రి ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ను సీఐ అదుపులోకి తీసుకుంటే ఆయనకే తెలియకుండా పోలీస్ స్టేషన్ నుంచి ట్రాక్టర్ బయటకు ఎందుకు వెళ్లిందని, ఎవరి ద్వారా వెళ్లిందని ఆరా తీస్తున్నారు. సిఐ కి తెలియకుండా ఇసుక ట్రాక్టర్ బయటికి వెళ్లడంతోనే మరల ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్ కు తీసుకురావాలని సిఐ ఫోన్ చేయడం జరిగిందని నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం.

#### అభివృద్ధి పేరుతో అర్ధరాత్రి ఇసుక తోలకాలు

ఈ ఘటనకు కారణమైన ట్రాక్టర్ ను పట్టుకున్నది అర్ధరాత్రి 11. 30 గంటలకు అని పోలీసు వర్గాలు వెల్లడిస్తున్నాయి. అదేవిధంగా పలువురు ప్రతిపక్ష నేతలు సైతం ఈ అంశంపై స్పందిస్తున్నారు. వేబిల్లు వంటి అన్ని అనుమతి పత్రాలు ఉంటే పట్టపగలు కాకుండా అర్ధరాత్రి రవాణా చేయడానికి గల ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అసలు ఇసుక మాఫియాకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ అని ఆరోపిస్తున్నారు. ఇటీవల ఎడ్ల బండ్ల విషయంలో కొందరు యూత్ నాయకులు కలగజేసుకొని, వారం వారం ముడుపులు ముట్ట చెప్పాలని ఇబ్బందులకు గురి చేసినట్లు వెల్లడిస్తున్నారు. ఒక పోలీసు అధికారి ఆయన విధులను సక్రమంగా నిర్వర్తిస్తుంటే లేనిపోని ఆరోపణలు చేస్తూ, వారి మాట చెల్లుబాటు కాలేదని కోపంతోనే ఫిర్యాదులు చేయడం వంటి దుశ్చర్యలకు బాధపడడంతో వారి స్వభావం ఏంటో అర్థం అవుతుందని మండిపడుతున్నారు. మా ఇసుక రవాణాకు వేబిల్లు ఉంది... అనుమతి పత్రాలు ఉన్నాయి అంటూ అర్ధరాత్రి నడపడమే కాకుండా, మరలా నడిపింది ఇసుక కాదు డస్ట్ అంటూ నమ్మ పలికించడం ఏమాత్రం సరైనదో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని దుయ్యబడుతున్నారు. ఏది ఏమైనా ఒక ప్రజాప్రతినిధిగా ఎన్నికైతే అధికారులు చిన్న చూపు అవుతారా అను ప్రశ్నిస్తున్నారు. గెలిచిన పీఠంకి మించి అన్ని విషయంలో జోక్యాలు చేసుకుంటే ఉన్న పీఠం ఊడుతుంది అంటూ హితవు పలుకుతున్నారు.

## విద్యార్థి దశ నుండే లక్ష్యాలను ఏర్పరచుకోవాలి...

### మొదటి పేజీ తరువాయి..

అనర్థాలు" అంశంపై స్థానికులకు, విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. లక్షీ ్మదేవిపల్లి పోలీసులు, ఈగిల్ టీం హైదరాబాద్ ఆధ్వర్యంలో చాతకొండ రోడ్డులోని ఎస్ఎస్ కన్వెన్షన్ ఫంక్షన్ హాలు లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో భాగంగా డ్రగ్స్ వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారుగా 700 మందికి పైగా విద్యార్థినీ, విద్యార్థులు, స్థానికులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ ఎస్పీకి స్వాగతం పలికారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిసలయితే ఎవరి భవిష్యత్తయినా అంధకారం అవుతుందని అన్నారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుండే లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ లక్ష్యాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు కష్టపడి చదువుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల దైనందిన కార్యకలాపాలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, ఫారెస్ట్ డివిజనల్ అధికారి కోటేశ్వరరావు, ఎక్సయిజ్ అడిషనల్ ఎస్పీ కరంచంద్, మండల విద్యాధికారి కృష్ణయ్య, ఈగల్ టీం ఇన్స్పెక్టర్ రామ్ ప్రసాద్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, లక్షి ్మదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో ఫుడ్ పాయిజన్ .

**30 మంది విద్యార్థిని,విద్యార్థులకు అస్వస్థత.**

**13మందికే అంటూ కప్పిపుచ్చే ప్రయత్నం చేసిన పాఠశాలయాజమాన్యం.**

**ముగ్గురు విద్యార్థులకు ఆగని విరోచనాలు.108లో తరలింపు**

*దమ్మపేట రూరల్ మార్చి 12 ప్రభాతవార్త :*

దమ్మపేట మండల పరిధిలోని ఏకలవ్య పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఫుట్పాయిజన్ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బుధవారం సాయంత్రం నుంచి పాఠశాలలోని 30 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురయ్యారు. ఎనిమిది మంది బాలురు 22 మంది బాలికలు వాంతులు విరోచనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాల్సిన అధ్యాపకులు విషయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. పట్వారి గూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల్ని పాఠశాలకు రప్పించి ఇక్కడే వైద్యం అందించి విద్యార్థులకు సపర్యాలు చేసి విషయాన్ని బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే గురువారం రాత్రి 8 గంటలకు దమ్మపేట తాసిల్దార్ రామ్ నరేష్ కు విషయం తెలియడంతో హుటా హుటిన ఏకలవ్య పాఠశాలకు చేరుకొని పాఠశాల యాజమాన్యాన్ని నిలదీశారు. తాసిల్దార్ రామ్ నరేష్ తనిఖీ సమయంలో సైతం ముగ్గురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతతో విరోచనాలు, వాంతులు తో బాధపడుతూ ఉండటంతో మరింత ఆగ్రహానికి గురయ్యారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న కనీస సమాచారాన్ని ఇవ్వకుండా దాచిన పాఠశాల యాజమాన్య తీరుపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. విద్యార్థులను పర్యవేక్షించాల్సిన డాక్టర్ సైతం అందుబాటులో లేకపోవడంతో ఆయన మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తూ పట్వారి గూడెం ప్రభుత్వ వైద్యాధికారి దివాకర్ కు ఫోన్ చేసి వివరాలు సేకరించగా అప్పటివరకు 13 మంది విద్యార్థులే అస్వస్థ గురువు అయినట్టు యాజమాన్యం తెలపగా వైద్యాధికారి దివాకర్ మాత్రం మొత్తం 30 మంది విద్యార్థిని, విద్యార్థులు అస్వస్థకు గురైనట్టు వెల్లడించారు. దీనితో పాఠశాల యజవాన్యంపై కోపోద్రిక్తుడైన తాసిల్దార్ విషయాన్ని కలెక్టర్ దృష్టిలో ఉందని పాఠశాల యాజమాన్యంపై తప్పక చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. వెంటనే విద్యార్థులను 108 అంబులెన్స్ ద్వారా మెరుగైన వైద్యశాల కు తరలించారు.





# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన లారీ....

**ఇద్దరువ్యక్తులు మృతి...**

**మండలపాడు,రేజర్లలో విషాదం....**

*సత్తుపల్లి మార్చి 12 ప్రభాత వార్త*

జామకాయలుఅమ్ముకొని జీవనోపాధిసాగిస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని లారీ ఢీకొట్టిన సంఘటనలో అక్కడకక్కడే ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటనమండల పరిధిలోని నారాయణపురం గ్రామ సమీపంలో గురువారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం పెనుబల్లి మండలం మండల పాడు గ్రామానికి చెందిన పానేలెం సులేమాన్ ( 55) సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన సాలి నాగేశ్వరరావు (60) ప్రతిరోజు మోటార్ సైకిల్ పై వెళ్లినారాయణపురం సమీపంలోని గ్రామాల్లో జామకాయలు కొనుగోలు చేసుకుని విక్రయిస్తూ జీవిస్తుంటారు. దీనిలో భాగంగా గురువారం జామ తోటలోకి వెళ్లి కాయలు కోసుకొని ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తుండగా నారాయణపురం గ్రామ మూలమలుపు వద్దకు రాగానే ఏపీ 16 టి టి 6677 నెంబర్ గల లారీ అజాగ్రత్తగా అతివేగంగా వస్తు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో పైన తెలిపిన ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు






# దెందుకూరు హత్య కేసులో నిందితునికి జీవిత శిక్ష

**రూ. పది వేలు జరిమానా విధించిన న్యాయమూర్తి**

**ప్రాసిక్యూషన్ కు సహకరించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్**

*మధిర మార్చి 12 ప్రభాతవార్త*

నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను చేపడుతున్న మెగా కన్స్ట్రక్షన్ కంపెనీలో పనులు చేసేందుకు వచ్చిన సహచరుల మధ్య ఏర్పడిన చిన్న వివాదం క్షణికావేశానికి గురై ఒకరిని బలంగా ఇనుపరాడ్ తో కొట్టడంతో మృతి చెందిన సంఘటనలో కోర్టు నిందితునికి జీవితకాలశిక్ష ను పదివేల జరిమానాను విధించింది. ఇందుకు సంబంధించి ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.వివరాలు ఇలా ఉన్నాయి.గత ఏడాది జూన్ 8న రాత్రి సమయంలో మధిర రూరల్ మండలం దెందుకూరు శివారులో ఉన్న మెగా రోడ్డు కన్స్ట్రక్షన్ కంపెనీలో పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రం, గంజాం జిల్లా, అమరావతి మండలం, బోరిపాథర్ గ్రామానికి చెందిన శిభా భిషోయ్ (29) తన సహచరుడై సుమంత్ కుమార్ పండే పై చిన్న వివాదం నేపథ్యంలో జరిగిన ఘర్షణ నేపథ్యంలో కక్ష పెంచుకొని, రాత్రి భోజనం తర్వాత మంచం పై పడుకొని ఉన్న సుమంత్ కుమార్ పండే పై ఇనుపరాడుతో దాడి చేసాడు. తలకుబలమైన గాయం కావడం తీవ్ర రక్తస్రావం అవడంతో భయంతో దాడి అనంతరం నిందితుడు పారిపోయాడు. విషయాన్ని గుర్తించిన సహచరులు సెక్యూరిటీ సూపర్వైజర్ హుటాహుటిన గాయపడిన అతనిని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అతను మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఈ సంఘటనపై సెక్యూరిటీ సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ ౖ భార్గవి కేసు నమోదు చేయగా సిఐడి మధు దర్యాపు నిర్వహించారు. కేసుకు సంబంధించి అభియోగ పత్రాన్ని న్యాయంస్థానంలో సమర్పించారు. వాదోపవాదనలు విన్న సత్తుపల్లి 6వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి యం.శ్రీనివాస్ నిందిదీనిపై నేరాన్ని ధృవీకరిస్తూ జీవిత ఖైదు, 10 వేల రూపాయలు జరిమానా విధిస్తూ. గురువారం తీర్పు వెల్లడించారని మధిర ఇన్స్పెక్టర్ మధు తెలిపారు.ప్రాసిక్యూషన్ కు సహకరించిన మధిర రూరల్ పోలీసు అధికారులకు, ఇన్వెస్టిగేషన్ అధికారులు ఇన్స్పెక్టర్ మధు,ఎస్సై లక్ష్మీ ౖ భార్గవి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజారావు, కోర్టు కానిస్టేబుల్ బి. వీరబాబు కోర్టు.లైజన్ ఎస్సై శ్రీకాంత్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# ఆటో ద్విచక్ర వాహనం ఢీ వ్యక్తి గాయాలు....

*చింతకాని ప్రభాతవార్త మార్చి 12*



మండలం పరిధిలో రేపల్లెవాడ గ్రామ సమీపంలో ఆటో ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది వివరాలు మేరకు బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన దొడ్డ సుధాకర్ (34) అనే వ్యక్తి చింతకాని వెళుతుండగా ఈ ఘటన చోటు చేసుకోవడం జరిగిందని వారన్నారు ఈ ఘటనలో సుధాకర్ కుగాయాలయ్యాయి వెంటనే స్పందించిన108 సిబ్బంది ఇఎంటీ కోట భానుసహన్, పైలట్ నంద్రు రత్నాకర్ ప్రథమ చికిత్స కోసం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు

# వివాహిత మహిళ అదృశ్యం.. కేసు నమోదు

*ములకలపల్లి మార్చి 12 ప్రభాతవార్త :*

మండలంలోని నల్లివారిగూడెం గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళ అదృశ్యమైన ఘటనపై గురువారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. నల్లివారిగూడెం గ్రామానికి చెందిన ఎస్.కే. మెహరీనా 40, భర్త మీరా, కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. ఫిబ్రవరి 16న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# ఇల్లందులో దొంగల బీభత్సం ఒకే రోజు రెండు ఇళ్లలో భారీ చోరీ!

**తాళం వేసిన ఇళ్లే టార్గెట్..**

**రెచ్చిపోయిన కేటుగాళ్లు.**

**వరుస దొంగతనాలతో ఇల్లందు వాసుల కలకలం**

**ఆరు తులాల బంగారం 20,000 నగదు అపహరఇల్లందు**

*అర్బన్, మార్చి 12, ప్రభాత వార్త:*

ఇల్లందు లో దొంగలు హల్ చల్ చేస్తూ గురువారం ఒకేరోజు రెండు ఇళ్లలో చోరీకి తెగబడ్డారు. తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి ఇంటి తాళాలు పగలగొట్టి చోరీలకు పాల్పడుతున్నారు. సుభాష్ నగర్ లో సరికొండ గోపయ్య ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాను బద్దలు కొట్టి ఆరు తులాల బంగారం, 15 తులాల వెండి, రూ. 20వేల నగదును దొంగిలించినట్లు బాధితులు పేర్కొన్నారు. అదేవిధంగా సంజయ్ నగర్ లోని రామాలయం పక్కన జానీ మియా ఇంట్లో సైతం కొంత బంగారాన్ని ఎత్తుకెళ్లారు. వరుస చోరీలతో పట్టణంలోని ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగలు దొంగలు రెక్కీలు నిర్వహిస్తూ తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తున్నట్లు తెలుస్తుంది. చోరీల విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు విలువైన బంగారం, వెండి, నగదును వారి ఇండ్లలో ఉంచవద్దని, వెంట తీసుకువెళ్లాలని సూచించారు. అదేవిదంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ముందస్తుగా పోలీస్ శాఖకు సమాచారం ఇస్తే, ఆ ఏరియాలో పోలీసుల గస్తీని పెంచుతామని తెలిపారు. బస్తీలలో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు సంచరిస్తున్నట్లు అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# వివాహిత మహిళ అదృశ్యం.. కేసు నమోదు

*ములకలపల్లి మార్చి 12 ప్రభాతవార్త :*

మండలంలోని నల్లివారిగూడెం గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళ అదృశ్యమైన ఘటనపై గురువారం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. నల్లివారిగూడెం గ్రామానికి చెందిన ఎస్.కే. మెహరీనా 40, భర్త మీరా, కూలీగా పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. ఫిబ్రవరి 16న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించకపోవడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై మధుప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రకటన

ఇదిగో మీ కోసం పేపర్‌లో ఇవ్వడానికి సరైన ప్రకటన (Paper Statement) సిద్ధం చేశాను స్పష్టంగా, చట్టపరమైన పద జాలంతో ప్రకటన ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా పేరిట ఒరిజినల్ రిజిస్టర్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెంబర్ : 13865/2022 డాక్యుమెంట్) తేదీ 15112022 SRO ఖమ్మం సంబంధిం చినది, జిరాక్స్ తీసుకోవుటకై కాంట్రాక్టర్స్ కాలనీ, పాల్వంచ నుండి బస్టాండ్ వైపు వెళుతుండగా మార్గమధ్యంలో కవర్ నుండి జారిపోయి పోయినది.అట్టి డాక్యుమెంట్ ప్రస్తుతం నా అధీనంలో లేదు. కావున ఎవరికైనను పై పేర్కొన్న ఒరిజినల్ డాక్యుమెంట్ దొరికిన యెడల దయచేసి క్రింద తెలిపిన చిరునామా కు సంప్రదింపు నంబర్‌కు అప్పగించగలరు. తగిన పారితోషికము ఇవ్వబడును.ఇంకా, పై పేర్కొన్న డాక్యుమెంట్‌ను ఎవరైనా తమ స్వప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయుటయితే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

పేరు: చావా శ్రీనివాసరావు
చిరునామా: కాంటాక్ట్ కాలనీ, పాల్వంచ
సంప్రదింపు నం.: 98493 97823
తేదీ: 12.3.2026
స్థలం: కొత్తగూడెం

# పది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

భద్రాచలం టౌన్, ప్రభాతవార్త :

గురువారం భద్రాచలం నన్నపనేని ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని ,విద్యార్థులకు నుప ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ ఇవ్వటంతో పాటు పదో తరగతి కామన్ ఎగ్జామ్స్ కి అవసరమైన పరీక్ష కిట్లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లంవెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలు రాయాలని పట్టుదల అంకుటితదీక్షతో మీరు పెట్టుకున్న లక్ష ్యం వైపు వెళ్లి ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో ఉండాలని ఆకాంక్షి ంచారు.అలాగే నుప అనిల్ తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజం కోసం నుప ఫౌండేషన్ ఏర్పాటు చేసి రెండుతెలుగు రాష్ట్రాల్లో తన ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు ముఖ్యంగా పేదవిద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ఫౌండేషన్ ఫౌండర్ నుప అనీల్ ను అభినందించారు .అలాగే పాఠశాల



ప్రధానోపాధ్యాయులు వారు మాట్లాడుతూ నుప ఫౌండేషన్ చేస్తున్న కృషిని అభినందిస్తూ నుపా అనిల్ ఈ సందర్భంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొరకంచి శ్రీనివాసరావుమరియు పాఠశాల సిబ్బంది బి. కృష్ణ, రేసు వెంకటేశ్వర్లు, ధనికొండ శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రమణ,కొమరం శ్రీనివాస్, పటేల్ ,మంజులాదేవి, కాంగ్రెస్ నాయకులు బురగం శ్రీనివాస్ ,నక్క వెంకన్న,ఆదివాసి సీనియర్ నాయకులుముర్రం వీరభద్రం ఆదివాసి ఉద్యోగ సంక్షేమ పరిషత్తు నాయకులు శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి లేకుండా చేయాలని చూస్తున్నా మోడీ సర్కార్

**సారపాక ప్రభాతవార్త :** బూర్గంపాడు మండలం మోతే పట్టి నగర్ లో ఉపాధి పని చేస్తున్న ఉపాధి కార్మికుల్ని సందర్శించిన బూర్గంపాడు వ్యకస మండల కమిటీ ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రాల్లో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి పనిని పేరు మార్చ టమే కాకుండా ఉపాధి పని పేదలకి లేకుండా చేయాలనే యొక్క ఆలోచనతో పని పైన విపరీతమైన భారాలు మోపిన సర్కార్ ఆ విధంగా మీరు పని చేస్తేనే మాస్టర్ ఉంటుందని ఆదేశాలు ఇవ్వటం వల్ల ఉపాధి కార్మికులు పని చేయలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేకమైన విధానాలని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉపాధి కార్మికులతో పోరాటాలు ఉద్యమాలు



చేయక తప్పదని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వ్యకస మండల అధ్యక్షులు ఎస్కె అబిదా, గుమ్మడి మంగా తుమ్మల గురుస్వామి, బోడ నాగేశ్వరావు, తుమ్మల నాగయ్య, దుర్గ .సింధు .జయశ్రీ ,శిరీష ,శ్రీ విజయ, సత్తపురి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా డ్రైన్ నిర్మించడం సరైనది కాదు



భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :

భద్రాచలం గ్రామ పంచాయతీ నిధుల నుండి రూ.16 లక్షలు వెచ్చించి హడావుడిగా కళ్యాణం ముందు రామాలయం పడమట మెట్ల వైపు ఇంత పెద్ద డ్రైన్ ని అధికారులు ఇష్టానుసారంగా నిర్మించడం సరైంది కాదని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంపీ నర్సారెడ్డి అన్నారు. గురువారం రామాలయ శాఖ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రామాలయం వద్ద నిర్మిస్తున్న సైడ్ కాలువ నిర్మాణంలో ఒక క్రమ పద్ధతి లేకుండా మలుపులు వంకర్లతో నిర్మిస్తున్నారని అన్నారు. ఇన్ని మలుపులతో ఉన్న సైడ్ డ్రెయిన్ లో ఎక్కడికక్కడ బురద చేరిపోయి రోడ్డుమీదికి మురుగునీరు రావటం ఖాయమని అన్నారు. వర్షాకాలంలో వచ్చే భారీ వరదలు ఎన్ని మలుపులతో నిర్మించిన డ్రైన్ ఎట్టి పరిస్థితులలో తట్టుకునే అవకాశం లేదని ఈ డ్రైన్ నిర్మాణంతో రామాలయ పడమట మెట్లు విస్తా కాంప్లెక్స్ బురదమయం అవటం ఖాయమని స్పష్టం చేశారు. శ్రీరామనవమి ముందు ఇటువంటి పనులు చేపట్టడంతో ఇటు చిరు వ్యాపారస్తులకు నష్టం తో పాటు కళ్యాణ ఏర్పాట్లకు తీవ్రమైన ఆటంకం కలిగే అవకాశం ఉంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశ నలుమూలల నుండి యాత్రికులు రానున్న నేపథ్యంలో పంచాయతీ అధికారుల తీరుతో అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. ఇప్పటికైనా అధికారులు యుద్ధ ప్రాతిపదికన సైడ్ డ్రైవ్ ని ఒక క్రమ పద్ధతిలో 18 వ తారీకు లోపే పూర్తి చేసి బ్రహ్మోత్స వాలకు ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రీరామనవమి బ్రహ్మోత్స వాలపైనే ఆధారపడి రామాలయం ప్రాంత చిరు వ్యాపారస్తులపై అధికారులు చేపట్టిన చర్యలతో తీవ్ర నష్టం వాటిలే అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే ఓపక్క ఇసుక కొరత ఉన్న నేపథ్యంలో ఇంత హడావుడిగా ఇన్ని లక్షల రూపాయల సైడ్ నిర్మించడం ఎంతవరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. ఇన్ని మలుపులు వంకరలతో సైడ్ నిర్మిస్తే భవిష్యత్తులో అనేక రకాల సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని ఇప్పటికైనా అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టి ఒక క్రమ పద్ధతిలో సైడ్ డ్రైన్ నిర్మించాలని లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని నర్సారెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు ధనకొండ రాఘవయ్య శాఖ కార్యదర్శి ఆది కోసి రమణ తదితరులు పాల్గొన్నారు.

# సాగు నీటికి అధిక ప్రాధాన్యత

## - ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు

చర్ల,మార్చి12 ( ప్రభాతవార్త ):

వ్యవసాయ రంగంలో సాగునీటికి అధిక ప్రాధాన్యత ఇస్తామని నియోజకవర్గంలోని అన్నీ మండలాల్లో నెలకొన్న సాగునీటి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేస్తామని ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు అన్నారు.గురువారం మండలంలోని సున్నం గుంపు గ్రామంలో పోడు రైతుల పొలంలో నూతనంగా మంజురైన బోర్లను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సాగునీటి రంగంలో ప్రతి ఎకరం తడిపించే బాధ్యతను తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.గోదావరి చెంతనే ఉన్న సాగినీటి సౌకర్యం లేని వేలాది ఎకరాల భూమికి సాగునీటి సరఫరా చేయించే కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. ఇటీవల ఇరగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి సాగునీటి వనరుల నిర్మాణాలు కు నివేదిక అందించానన్నారు. తమ



ప్రభుత్వం చేతల ప్రభుత్వం అనివఅభివృద్దే ద్యేయంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ప్రతి పేదోడి ఇంటికలను సహకారం చేస్తామని ప్రజా సమస్యలు ఏమన్నా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ ఆత్మ కమిటీ చైర్మన్ ఇందల బుచ్చిబాబు చీమలమర్రి మురళి పొలిన లంక రాజు ముమ్మినేని అరవింద్ ఇర్పా వసంత్ ఏఈ రాము గ్రామ పెద్దలు సుబ్బయ్య కామయ్య గంగరాజు బిక్షపతి గిరిజన రైతులు గ్రామస్తులుపాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

## - పంపిణీ చేసిన ఎమ్మెల్యే, తహసిల్దార్

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్షి ్మ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు.పట్టణంలోని 42 కుటుంబాలకు రూ.42,04,872లు కళ్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదగా సంబంధితలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టడమే పోలీసుల ధ్యేయం

## - దుమ్ముగూడెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వాడకంపై కలిగే నష్టాలపై అవగాహన

## - ప్రజలకు అవగాహన కల్పించిన హైదరాబాద్ ఈగల్ టీం



**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** మాదక ద్రవ్యాల మహమ్మారిని తరిమికొట్టడమే పోలీస్ శాఖ ధ్యేయంగా పనిచేస్తుందని దుమ్ముగూడెం సీఐ టి వెంకటప్పయ్య అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామ పంచాయతీల పరిధిలో మాదకద్రవ్యాల వాడకం వాటి వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన సదస్సులు గురువారం నిర్వహించారు మండల పరిధిలోని నరసాపురం లక్ష్మీనగరం పెద్దనల్లబెల్లి పర్ణశాల గ్రామపంచాయతీల లో ఈ అవగాహన సదస్సులు నిర్వహించారు హైదరాబాదుకు చెందిన ఈగల్ బృందం ప్రజలకు డ్రగ్స్ మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు హైదరాబాద్ ఈగల్ డిఎస్పి సి హరిచంద్ర రెడ్డి మాదకదవ్యాల నియంత్రణపై దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు " డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు " అనే నినాదాలతో ప్రజల్లో చైతన్యాన్ని నింపారు ఈ సదస్సుల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞను చేయించారు ప్రతి ఒక్కరితో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని సమాజాన్ని డ్రగ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అధికారుల సమక్షంలో ప్రజల చేత బహిరంగ ప్రతిజ్ఞను చేయించారు అలాగే యువకులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు యువత వ్యసనాల వైపు వెళ్లకుండా క్రీడలపై ఆసక్తి




పెంచుకోవాలని విద్యలో కూడా రాణించి జీవితంలో ఉన్నత స్థాయిని పొందాలని పలువురు అధికారులు తెలిపారు మాదకద్రవ్యాల వాడకం వల్ల పలు దుష్ప్రభావాలు చోటు చేసుకుంటాయని శారీరక మానసిక ఆర్థిక అనర్థాలు వస్తాయని ప్రజలకు అవగాహన కల్పించారు మత్తు పదార్థాల వల్ల రేపటి సమాజానికి యువత భవిష్యత్తుకు కలిగే హానిని అధికారులు సదస్సులో ప్రజలకు వివరించారు దుమ్ముగూడెం మండల పరిధిలో మాదక ద్రవ్యాల లభ్యతను పూర్తిగా అరికట్టడం అక్రమరవాణా పై కఠినంగా చర్యలు తీసుకోవడం దుమ్ముగూడెం పోలీసుల ముఖ్య ఉద్దేశమని సిఐ వెంకటప్పయ్య తెలిపారు ప్రజల భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసులకు ప్రజల సహాయ సహకారాలు అవసరమని దుమ్ముగూడెం సి ఐ తెలిపారు గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని 1908 ద్వారా ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు తెలిపారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఏవో నవీన్ కుమార్ ఎంఈఓ సమ్మయ్య సిడిపిఓ జ్యోతి నరసాపురం వైద్యాధికారి సుభాష్ ఎస్సైలు రాజశేఖర్ గణేష్ పలువురు పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది ఎక్సైజ్ శాఖ సిబ్బంది వైద్య శాఖ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

**- అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ**

**- పోలీస్ ఈగల్ ఫోర్స్ తెలంగాణ సంయుక్త ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై సదస్సు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** గంజాయి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. గురువారం చంద్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల సదస్సులో భాగంగా జూలూరుపాడు సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీ లక్ష్మీ, ఈగల్ ఫోర్స్ తెలంగాణ సీఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు పాల్గొని మాట్లాడారు. యువత గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలై ఉజ్వల భవిష్యత్తు అంధకారం చేసుకోకుడదని తెలిపారు. డ్రగ్స్ నివారణకు పోలీస్ డిపార్ట్మెంట్ అవిశ్రాంతంగా కృషి



చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీలక్ష్మి, ఈగల్ ఫోర్స్ సీఐ రామ్ నాయక్ తహశీల్దార్ బి సంధ్యారాణి, సీడీపీవో సలోమని, డాక్టర్ వెంకట ప్రకాష్, ఎక్సైజ్ ఎస్ఐ రామకృష్ణ, ఎంపీడీవో కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పల్ రెడ్డి, ఏఎస్సై పాపయ్య హెడ్ కానిస్టేబుల్స్ ఆదినారాయణ, రవి, హైమత్, గ్రామ పెద్దలు మాలోత్ బోజ్యానాయక్ సారేపల్లి శేఖర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కొత్తగూడెం క్లబ్‌కి తరలి వచ్చిన అంగన్వాడీ...

**కొత్తగూడెం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:**



కొత్తగా గెలుపొందిన సర్పంచులకు కొత్తగూడెం లోని కొత్తగూడెం క్లబ్ లో ప్రజాపాలన ఒక రోజు ట్రైనింగ్ నిర్వహించారు. కొందరు మహిళా సర్పంచులు చిన్నారులతో హాజర య్యారు. సంక్షేమాధికారి స్వర్ణలత లెనీనా.. సర్పంచి పిల్లల సంరక్షణకు శిక్షణ కేంద్రం సమీ పంలో అంగన్వాడీ టీచర్, ఆయాలను ఏర్పాటు చేశారు. సర్పంచి లకు ఇబ్బంది కలుగకుండా రైటర్బస్తీ గొల్లగూడెం అంగన్వాడి టీచర్స్ అధ్వర్యంలో క్రష్ సెంటర్ ఏర్పాటు చేసారు. వారి బాగోగులు చూస్తున్నారు. పాలు పట్టిస్తూ, ఆట వస్తువులు, ఊయల ఏర్పాటు చేశారు. శిక్షణ తరగతులు పూర్తయ్యే వరకు తల్లిలా లాలించారు.

## సీతారామ లింక్ కాలువలు మాకొద్దు

**- ఎమ్మెల్యేకి రైతులు వినతి**

**- కాలువల వల్ల సన్న చిన్న కారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నాం**

**- ఉపయోగం లేని కాలువలు మాకు వద్దు అంటున్న రైతులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ శివారు నుండి ప్రవహిస్తున్న సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువ నుంచి చంద్రుగొండ మండల పరిసర ప్రాంతాల్లోని రైతులకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో చెరువులను, గొలుసుకట్టు చేరువలను, నింపేందుకు నూతనంగా నిర్మిస్తున్న లింకు కాలువలను చంద్రగొండ రైతులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగా భూ సర్వే కొచ్చిన అధికారులను బుధవారం రైతులు అడ్డుకొని సర్వేను నిలుపుదల చేశారు. ఇదే విషయాన్ని గురువారం చంద్రుగొండ వచ్చిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ను కలిసి తమ ఆవేదన వెళ్ళబోసుకున్నారు. సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ లింక్ కాలువల ద్వారా తమకు ఎలాంటి ప్రయోగం లేదని. ఈ కాలవ ద్వారా తమ విలువైన భూముల కోల్పోవడమే కాకుండా... చిన్న సన్న కారు రైతులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. కావున సన్న చిన్న కారు రైతులకు



ఎలాంటి ఉపయోగం లేని ఈ కాలువలు తమకొద్దంటూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ను రైతులు వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రైతులకు సాగునీరు అందించేందుకు ఈ ప్రాజెక్టు ప్రారంభించడం జరిగిందన్నారు. ముందు సర్వే చేసిన తర్వాత పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుందామని ముందుగా సర్వేను నిలుపుదల చేయొద్దని రైతులకు సూచించారు. ఏ ఒక్క చిన్న రైతుకు నష్టం వాటిల్లకుండా ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేలా కృషి చేస్తానన్నారు. రైతుల అభీష్టం మేరకే ఏ నిర్ణయమైనా తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రైతులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**- నార్కోటెక్ డీఎస్పీ శంకర్ యాదవ్**

**ముల్కలపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:**



మహిళలు, పిల్లల భద్రతకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, వారి రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పాల్వంచ డీఎస్పీ పి. శంకర్ యాదవ్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం ముల్కలపల్లి మండలంలోని జగన్నాధపురం హైస్కూల్‌లో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

### - మత్తుకు దూరంగా.. చదువుకు దగ్గరగా

ఈ సందర్భంగా నార్కోటెక్ డీఎస్పీ శంకర్ యాదవ్ మాట్లాడుతూ.. నేటి యువత, విద్యార్థులు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. మత్తు పదార్థాల సేవనం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా ఉజ్వలమైన భవిష్యత్తు అంధకారమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

### - పోలీసుల ప్రత్యేక నిఘా:

పిల్లల భద్రత కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, డ్రగ్స్ రవాణా లేదా విక్రయాల గురించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధు ప్రసాద్, ఎక్సైజ్ ఎస్సై సరిత, ఐసిడిఎస్ ఏసీడీపీఓ సీతరాములు హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటనర్సమ్మ, గర్ధవర్ భద్రు నాయక్, ఎంఈఓ సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం మరియు గ్రామస్థులు, పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా గిఫ్ట్‌లు పంపిణీపై ముస్లిం పెద్దలు అసంతృప్తి

**- సరిపడ గిఫ్ట్ ప్యాకెట్లు ఇవ్వకపోవడంతో అసంతృప్తి**

**- గిఫ్ట్ ప్యాకెట్లు తీసుకోకుండా వదిలేసి వెళ్లిపోయినా మత పెద్దలు**

**- రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి సరిపడ గిఫ్ట్‌లు అందిస్తాం: ఎమ్మెల్యే**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్రంలో ఉన్న అన్ని కులాల మతాల వారిని సమానంగా చూడాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం, దసరాకు చీరలు, క్రిస్మస్ కానుకలు, ముస్లింలకు రంజాన్ తోఫా అందిస్తూ వచ్చింది. గురువారం రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రంజాన్ తోఫా కానుకల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని నిరుపేదలకు గిఫ్ట్ లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇదే సమయంలో ముస్లిం మత పెద్దలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం మండలంలో ఉన్న ఏడు మజీదులకు గాను ఒక్కొక్క మజీద్ కి 150 రంజాన్ తోఫా గిఫ్ట్ లు అందించే వారని. అలా మండలంలో ఉన్న ఆరు మజీద్ లకు గాను గతంలో 900 నుంచి 1000 తోఫా గిఫ్ట్ లు ఇచ్చేవారన్నారు. ఇప్పుడు ఉన్న



ప్రభుత్వం కేవలం మండలంలో ఉన్న అన్ని మజీద్ లకు కలిపి143 గిఫ్ట్ ప్యాక్ లు మాత్రమే ఇవ్వడంపై మత పెద్దలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసేదని కానీ ఈ సంవత్సరం అది కూడా ఇవ్వడం లేదన్నారు.. కావున మండల వ్యాప్తంగా కనీసం 500 గిఫ్ట్ ప్యాక్ లు ఐనా ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అందరికీ గిఫ్ట్ లు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో మత పెద్దలు మిగతా గిఫ్ట్ ప్యాక్ లు వచ్చిన తర్వాతనే ఇవి తీసుకుని వెళ్తామని అక్కడే వదిలేసి వెళ్లారు. దీంతో రంజాన్ గిఫ్టుల పంపిణీ కార్యక్రమం అరకొరగానే పంపిణీ చేసి ముగించారు.

## నిరుపేద విద్యార్థిని చదువు కోసం ఎన్ఆర్ఐ దాతృత్వం...

**కొత్తగూడెం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:** శ్రీ శారద కుటీర్



విద్యాలయం లో 10వ తరగతి చదువుతున్న డి. మధుప్రియ ఆర్థిక ఇబ్బందుల కారణంగా 9వ తరగతి మరియు 10వ తరగతి పాఠశాల ఫీజులు, పరీక్ష ఫీజులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న ఎన్ఆర్ఐ మంచి మనసుతో స్పందించి, న్యాయవాది మరపాక రమేష్ కుమార్, స్పోర్ట్స్ కోచ్ మల్లికార్జున్ ద్వారా మధుప్రియకు సంబంధించిన 9వ, 10వ తరగతి స్కూల్ ఫీజులు, ఎగ్జామ్స్ ఫీజులు 54 వేలు చెల్లించి తమ ఉదారతను చాటుకున్నారు. ఎన్ఆర్ఐ సేవాభావాన్ని పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, స్థానికులు అభినందించారు. అలాగే విద్యార్థిని మధుప్రియ కుటుంబ సభ్యులు కూడా వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని డిగ్రీ కాలేజ్ పిడి కాశీమళ్ళ రమేష్ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు

**- పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో హర్షం**

**వ్యక్తం చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు**

**చంద్రుగొండ ప్రభాతవార్త:** ఇంటర్ మొదటి సంవత్సర వార్షికోత్సవ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి ద్వితీయ వార్షికోత్సవ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర వార్షికోత్సవ పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ చీఫ్ సూపర్డెంట్ వి కవిత, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ.... ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో ముగిశాయన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 278 మందికి గాను 268 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందన్నారు. పదిమంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదు అన్నారు. దీంతో 96 శాతం మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

## బేతాళపాడు చౌక దుకాణంలో విచారణ

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 12:** మండల పరిధిలోని



బేతాళపాడు గ్రామ పంచాయతీలో ఉన్న చౌక దుకాణంలో పౌరసరఫరాల శాఖ రెవెన్యూ ఇన్స్పెక్టర్ నెక్కిలి వెంకటేశ్వర్లు గురువారం విచారణ చేపట్టారు. మండల తహసీల్దార్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి అదే గ్రామ పంచాయతీ పరిధిలోని గుగులోతు కుమార్ అనే వ్యక్తి చౌక దుకాణం నిర్వహణపై పలు ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేయడంతో విచారణ చేశారు. కుమార్ తండ్రి రాందాసు 2019లో మరణించాడని, చెల్లెలు అంకితకు 2016లో వివాహం జరగటంతో అత్తవారింటికి వెళ్లిందని, అయినా గత 10 ఏళ్ల నుంచి రేషన్ కార్డులో వాళ్ల పేర్లు తొలగించలేదని తెలిపాడు. రేషన్ కార్డులో ముగ్గురు పేర్లు ఉన్నా కానీ తన ఒక్కడికే చౌక దుకాణం ద్వారా సరుకులు ఇస్తూ, పదేళ్లుగా కుటుంబ సభ్యుల పేరు మీద ప్రభుత్వం ద్వారా మంజూరవుతున్న సరుకులను కాజేస్తున్నారని ఫిర్యాదులు ఆరోపించాడు. రేషన్ దుకాణం ద్వారా జరుగుతున్న అన్యాయం, అక్రమంపై విచారించి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను లిఖితపూర్వకంగా కోరినట్లు ఈ సందర్భంగా కుమార్ తెలిపాడు.

# త్రివేణి విద్యార్థులు యోగ పోటీలలో మేటి

లక్ష్మీ   మ్రదేవిపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:

స్థానిక లక్ష్మీ   మ్రదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల విద్యార్థులు ఆన్లైన్ వేదికగా శివజ్యోతి యోగకేంద్రం బెంగుళూరు వారు యోగోత్సవ్ 2026 పురస్కరించి నిర్వహించిన పోటీలలో పలురకాల ఆసనాలు ప్రదర్శించి యోగ చైతన్య అవార్డ్స్ 2026 కైవశం చేసుకొన్న విద్యార్థులు కె.సంతోష్ (9వ తరగతి), పి.శ్రేష్ఠ (8వ తరగతి), సి.హెచ్. హరితేజ (8వ తరగతి), ఎమ్. ప్రతీక్ రాణా (8వ తరగతి), ఎన్. త్రినాథ్ (8వ తరగతి), ఎమ్. హర్షనందన్ (6వ తరగతి), డి. దోహన్స్ (6వ తరగతి) లను త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ అభినందిస్తు, చదువుతోపాటు యోగ, తదితర అంశాలలో క్రీడాస్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి,



సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, శ్రీకాంత్ యోగ గురువుల గుమలాపురం సత్యనారాయణ పాల్గొన్నారు.




# ఏరియా స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశం

రుద్రంపూర్, మార్చి 12 ప్రభాతవార్త:

జీఎం ఆఫీస్ లో ఏరియా స్థాయి మీటింగ్ జరిగినది. ఈ మీటింగ్ లో ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజు, అందరు హెచ్ ఓ డి లు, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టీ యు సి పాల్గొనడం జరిగినది. ఈ సమావేశం లో కేజీఎం ఏరియా సమస్యలను ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ అధికారుల వద్ద ప్రస్తావించడం జరిగినది. అండర్ గ్రౌండ్ కార్మికులచే ఏరియా లోని సర్ ఫేస్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, కేజీఎం ఏరియా లో కాళీ అయిన క్వాటర్ లను శిదిలం చేయవద్దని, ఖాళీగా వున్న బి టైపు, ఎన్ సి టైప్ క్వాటర్ లను  ఎంప్లాయిస్ తో భర్తీ చేయాలన్నారు. ఏరియా వర్క్ షాపు లో కొత్త క్యాంటీన్ హాల్ నిర్మించాలి. అదేవిదంగా ప్లే డే లు, పి హెచ్ డి లు మరియు టెక్నీషియన్స్, మ్యాన్ పవర్ ను పెంచాలని, పీవీకే చెక్ పోస్ట్, జి 8 చెక్ పోస్ట్, ఆర్ సి హెచ్ పి



ఇన్ అవుట్ చెక్ పోస్ట్ లలో ఏ సి లను ఏర్పాటు చేయాలని, రుద్రంపూర్ జయ శంకర్ సార్ గ్రౌండ్ నందు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్, మరియు సకినాల సమ్మయ్య, టీ. నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం...

## - వన్ టౌన్ సిఐ కరుణాకర్...

కొత్తగూడెం క్రైమ్, మార్చి 12 ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్  ఆదేశానుసారం ప్రజా పాలన  ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం వన్ టౌన్ పరిధిలోని శేషగిరినగర్ గ్రామం లో గంజాయి నిర్మూలన పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్ని శాఖ ల అధికారుల సమన్వయం తో ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా పిల్లల భద్రత  గంజాయి అడ్డుకట్ట అనే విషయం పై కూలంకుశంగా ప్రజలకి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి 1టౌన్ సీఐ  కరుణాకర్, ఎస్సై విజయ, సిబ్బంది, హైదరాబాద్ నుండి వచ్చిన ఇగల్ టీం సీఐ  రవీందర్ హాజరు పలు విషయాలని వివరించారు.

# యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు.

## - బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దు...

## - 2 టౌన్ సీఐ ప్రతాప్....

**రుద్రంపూర్, మార్చి 12 ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం ప్రాంతంలోని చమన్‌లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రామవరం టూ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో పిల్లల భద్రత, డ్రగ్స్‌కు అడ్డుకట్ట, చైల్డ్ సేఫ్టీ, యాంటీ డ్రగ్ డ్రైవ్‌పై విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని రామవరం సీఐ ప్రతాప్ పిలుపునిచ్చారు. గురువారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో భాగంగా రామవరం సెంటర్ నుండి గణేష్ చమన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజే పాటలు, డప్పు చప్పుళ్లతో యువతకు, ప్రజలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ముందుగా రామవరం సెంటర్‌లో విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలతో కలిసి మానవహారం నిర్వహించి డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డప్పు వాయిద్యాలతో అవగాహన ర్యాలీగా బయలుదేరి చమన్‌కు చేరుకున్నారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ నుండి వచ్చిన ఈగల్ టీమ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ హాజరై డ్రగ్స్ మరియు గంజాయి వల్ల సమాజానికి కలిగే ప్రమాదాలపై వివరంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామవరం టూ టౌన్ సీఐ డీ. ప్రతాప్ మాట్లాడుతూ యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా కుటుంబాలను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. నేటి సమాజంలో చాలామంది యువకులు క్షణికానందం కోసం మత్తుకు బానిసలై తీవ్రమైన నేరాలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే డ్రగ్స్ బారిన పడి ఎంతోమంది యువకులు జైలు పాలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. దీనివల్ల వారి కుటుంబాలు కూడా తీవ్రంగా బాధపడుతున్నాయని పేర్కొన్నారు. కేవలం తాము దూరంగా ఉండటమే కాకుండా, తోటి వారు కూడా ఈ అలవాట్ల బారిన పడకుండా అవగాహన కల్పించాల్సి న బాధ్యత ప్రతి విద్యార్థి, యువకుడిపై ఉందని హితవు పలికారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి ప్రవర్తన, స్నేహితుల వర్గం, బయటకు వెళ్లే సమయాలపై పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. పిల్లలు అనుమానాస్పద వ్యక్తులతో కలవడం లేదా మత్తు పదార్థాల వినియోగానికి లోనవుతున్నట్లు అనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.హైదరాబాద్ ఈగల్ ఫోర్స్ నుంచి వచ్చిన పోలీస్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కాలంలో డ్రగ్స్ మరియు గంజాయి వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ సమస్యను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ బృందం రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ రవాణా, అమ్మకాలు మరియు వినియోగాన్ని గుర్తించి అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తుందని ఆయన హెచ్చరించారు. గంజాయి లేదా డ్రగ్స్ వినియోగం కేవలం ఆరోగ్యానికే కాకుండా కుటుంబాలకు, సమాజానికి కూడా తీవ్రమైన నష్టం కలిగిస్తుందని చెప్పారు. అందువల్ల యువత ఈ అలవాట్లకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే సైబర్ క్రైమ్ గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం చాలా మంది సైబర్ మోసాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగడం, లింకులు పంపించడం వంటి మోసపూరిత చర్యలకు ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ వివరాలను ఎవరికీ చెప్పకూడదని, తెలియని లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు.పోలీసులు డ్రగ్స్ నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ ప్రజల సహకారం లేకుండా పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించడం సాధ్యం కాదని అధికారులు తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి తమ పరిసరాల్లో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల వినియోగం కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా రామవరం ప్రాంతాన్ని గంజాయి రహిత ప్రాంతంగా మార్చేందుకు ప్రజలు, విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు మరియు పోలీసులు అందరూ కలిసి పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టూ టౌన్ ఎస్ఐ కిషోర్, మనీషా, ఇతర పోలీస్ అధికారులు, స్థానిక పెద్దలు, ఉపాధ్యాయులు, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు, హైస్కూల్ విద్యార్థులు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి..

## - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

కొత్తగూడెం లీగల్, మార్చి 12 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, ఈ నెల 28న శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి ఎం రాజేందర్ గురువారం ఒక ప్రకటన లో వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కక్షి   దారులు తమ పెండింగ్ కేసులను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ ఒక అద్భుతమైన అవకాశమని పేర్కొన్నారు. రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, మోటార్ వాహన ప్రమాద నష్టపరిహార కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, ఆస్తి పంపకాల వివాదాలు, అద్దె వివాదాలు, ఇతర సివిల్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇ చలాన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, టెలిఫోన్ కేసులు , మనోవర్తి కేసులు, కొట్టుకున్న కేసులు, మొదలైన కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగే పని లేకుండా తక్షణమే తుది తీర్పు లభిస్తుందని తెలిపారు. ఇక్కడ గెలుపోటములు ఉండవని, ఇరుపక్షాల అంగీకారంతోనే నిర్ణయం జరుగుతుందని అన్నారు. దీనిపై మళ్ళీ అప్పీలుకు వెళ్లే అవకాశం ఉండదని తెలిపారు. జిల్లాలోని కక్షి   దారులు, ప్రతివాదులు తమ న్యాయవాదుల ద్వారా లేదా నేరుగా సంబంధిత కోర్టులలో సంప్రదించి తమ కేసులను లోక్ అదాలత్ జాబితాలో చేర్చుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కోర్టుల చుట్టూ తిరిగే శ్రమను, ఖర్చును తగ్గించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కోరారు.

# పరీక్షా సామాగ్రి పంపిణి చేసిన సత్యం స్వచ్ఛంద సంస్థ

కొత్తగూడెం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:




సత్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం రైటర్ బస్తి, గొల్లగూడెం,28 వ డివిజన్ కు చెందిన 10వ తరగతి విద్యార్థిని పడిశాల అలేఖ్య కు(చిట్టి) త్వరలో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు గాను ఎగ్జామ్ పాడ్, పౌచ్, పెన్నులు, పెన్సిల్, స్కేల్ పంపిణీ చేసారు. సంస్థ కోశాధికారి పొన్నెకంటి జయ కుమారి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నెకంటి సంజీవరాజు,వసంత పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత...

పాల్వంచ టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:



పాల్వంచ పట్టణానికి చెందిన సయ్యద్ ఆషీద్ కుమార్తె చిన్నారి ఐజా ఫిర్దోజ్ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 60,000 చెక్కును గురువారం పాల్వంచ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు చేతుల మీదుగా లబ్ధిదారునికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నూకల రంగారావు మాట్లాడుతూ, నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష   ్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లోని ముఖ్యమంత్రి సహాయ నిధి పని చేస్తుందని, ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలుస్తారని పేర్కొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో భరత్ విద్యార్థుల ప్రతిభ

మధిర మార్చి 12 ప్రభాతవార్త :

విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ లో పట్టణానికి చెందిన భరత్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రతిభను చాటారు. జిల్లా స్థాయి లో 3వ ర్యాంకర్ పోతురాజు లోహిత్ శ్రీనివాస్ మనోన్విత లకు సంఘం జిల్లా బాధ్యులు వేణు రూ. 1000లనగదు జ్ఞాపికలను ప్రశంసపత్రం అందజేసి శాలువా విద్యార్థులను తో సత్కరించారు . ఈ సందర్భంగా విజేతలను భరత్ స్కూల్ యాజమాన్యం శీలం విద్యాలతా వెంకట రెడ్డి లు జింకల కోటేశ్వరరావు, కటికలరవీంద్ర రెడ్డి తదితరులు అభినందనలు తెలియజేసారు.






# అంగన్వాడీ కేంద్రాలకు బీరువాలు వితరణ

**బోనకల్, ప్రభాతవార్త:** మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో 5 అంగన్వాడీ కేంద్రాలకు రూ 25 వేల విలువచేసే ఐదు బీరువాలను గురువారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్ చావా పురుషోత్తం తన పుట్టినరోజు సందర్భంగా వితరణగా అందజేశారు. వృత్తి రిత్య హైదరాబాదులో స్థిరపడి ఆయన తన స్వగ్రామానికి ఏదో ఒకటి చేయాలని తలంపుతో అంగన్వాడీ కేంద్రాలకు బీరువాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పిల్లల నాగేశ్వరరావు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు లు మాట్లాడుతూ హైదరాబాదులో నివాసం ఉన్నప్పటికీ సొంత గ్రామం పై ఉన్న మమకారంతో అంగన్వాడీ కేంద్రాలకు బీరువాలను వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో



ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి. అంగనవాడి టీచర్లు నిర్మల శైలజ. అనిత రాజ్యం.రాజ్యలక్ష్మి. కల్పనప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి...

## - ఏంఈఓ రామారావు వెల్లడి

చింతకాని ప్రభాతవార్త మార్చి 12 :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం తేదీ 14 /3/26 నుండి 13/ 4/ 2026 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందనీ మండల విద్యాశాఖ అధికారి సాలాది రామారావు పేర్కొన్నారు ఈ పరీక్షలను చింతకాని మండలంలో 3 పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు ...జడ్పీహెచ్ఎస్ చింతకాని,జీహెచ్ఎస్ నాగులవంచ, జడ్.పి.హెచ్.ఎస్ పందిళ్ళపల్లి,ఆయా పరీక్షా కేంద్రాల్లో 383 ప్రభుత్వ విద్యార్థులు, 84 ప్రైవేటు విద్యార్థులు కలిపి మొత్తం 467 మంది విద్యార్థులు పరీక్షలకు సంబంధించి సంసిద్ధులై ఉన్నారన్నారు.. పరీక్ష కేంద్రాల వారీగా చింతకానిలో191 విద్యార్థులకు గాను 20 మంది ఇన్విజిలేటర్ లు ,నాగులవంచ పరీక్షా కేంద్రంలో 168 విద్యార్థులకు గాను 16 మంది ఇన్విజిలేటర్లు , పందిళ్ళపల్లి పరీక్షా కేంద్రంలో 108 మంది విద్యార్థులకు గాను 12 మంది ఇన్విజిలేటర్లు రెండు విడతలుగా విధుల్లో పాల్గొంటున్నారనీ వారు అన్నారు . ఇందుకుగాను అన్ని ఏర్పాట్లు



చేసామన్నారు ప్రతి పరీక్షా కేంద్రంలో నిఘా కెమెరాలు ఏర్పాటు చేయనైనది, ఆదేవిధంగా బాలబాలికలకు ప్రత్యేక టాయిలెట్లు నిర్వహణ మంచినీటి నిర్వహణ మెడికల్ సర్వీసెస్ కూడా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు ఈ పరీక్షలలో ఎటువంటి అక్రమాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు అలాగే పరీక్షల మధ్య ఉన్న ఖాళీ రోజుల్లో విద్యార్థులకు అంతరాయం లేకుండా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వారికి మధ్యాహ్న భోజనం కూడా అందిస్తున్నామని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించడం జరిగిందనీ, అంతేకాకుండా పరీక్షా కేంద్రాల నిర్వహణ జరిగే పాఠశాలల్లో మిగిలిన 6 నుండి 9 తరగతులకు మధ్యాహ్నం పూట 1 నుండి 5 గంటల వరకు తరగతులు నిర్వహించబడతాయనీ వారు అన్నారు విద్యార్థులు అందరూ సంసిద్ధులై ఉండి మంచిగా పరీక్షలు రాసి, 100 శాతం ఉత్తీర్ణులు కావాలని,చింతకాని మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని విద్యార్థులకు సూచించారు..వీరిలో తెలుగు మీడియం 30 మంది ఇంగ్లీష్ మీడియం 428 మంది మొత్తంగా బాలికలు 231 బాలు 236 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాస్తారని ఆయన అన్నారు.

# 28న జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

మధిర మార్చి 12 ప్రభాతవార్త :



ఈ నెల 28న నిర్వహించనున్న తొలి మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని మధిర కోర్టు న్యాయమూర్తి వేముల దీప్తి కోరారు. గురువారం స్థానిక ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన మెగా లోక్ అదాలత్ సన్నాహక సమావేశం లో ఆమె మాట్లాడారు.లోక్ అదాలత్ విజయవంతానికి పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ అధికారులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది అందరూ సమన్వయం తో పని చేయాలని సూచించారు. ప్రజల న్యాయ వివాదాల త్వరగా పరిష్కారం అయ్యేందుకు లోక్ అదాలత్ ఒక ప్రధాన వేదికగా నిలుస్తుందన్నారు. రాజీ పడదగ్గ కేసులైన క్రిమినల్, సివిల్, ఎన్ ఐ యాక్ట్, ప్రమాద బీమా,వివాహ, కుటుంబ తగాదాలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశం లో బార్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ బి.పుల్లారావు, మధిర సి. ఐ డి. మధు, డి. రమేష్, ఎస్ఐలు పవన్, రమేష్ కుమార్, సాయిరాం, జనార్దన్ రెడ్డి, వెంకన్న, లక్ష్మీ ్మ భార్గవి, రమేష్,న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలి....

## - రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

**ప్రభాతవార్తప్రతినిధి, ఖమ్మం:** ఫలానా నాయకుని హయంలో మా ప్రాంతం బాగా అభివృద్ధి చెందిందని ప్రజల మన్ననలు పొందేలా ప్రజా ప్రతినిధులు పని చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులు, మునిసిపల్ ఛైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు, ఇతర ప్రజా ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి, రాష్ట్ర కేబినెట్ ఆలోచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని, ప్రజల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గురించి అవగాహన కల్పించడంతో పాటు అర్హులైన లబ్దిదారు లకు అవి చేరేలా చూడాలని తెలిపారు.డబ్బు సంపాదించడం కోసం ప్రజా ప్రతినిధులు ఎవరు రాజకీయంలోకి రాలేదని అన్నారు. సర్పంచ్ నుంచి కలెక్టర్ వరకు ప్రజలకు సేవ చేసే అవకాశం భగవంతుడు మనకు అందించారని, మనం అధికారంలో ఉన్న సమయంలో గ్రామంలో మంచి అభివృద్ధి జరిగింది, మంచి పనులు జరిగాయనే మంచి పేరు సంపాదించాలని తాపత్రయ పడతామని మంత్రి అన్నారు.ఓట్లు వేసిన ప్రజలకు మంచి చేయాల్సిన బాధ్యత మనపై నేడు ఉందని అన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం కొంత సమయం కేటాయిస్తే క్షేత్రస్థాయిలో మంచి మార్పు కనిపిస్తుందని అన్నారు. పాలక వర్గాలు లేక గ్రామాలకు నిధులు రాలేదని, గత నెలన్నర కాలంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల అయ్యాయని, మార్చి 31 లోపు మరిన్ని నిధులు విడుదల అవుతాయని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి జనాభా ఆధారంగా 5 లక్షల నుంచి 60 లక్షల రూపాయల వరకు నిధులు విడుదల అయ్యాయని, ఈ నిధులు ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాలని అన్నారు. చట్ట పరిధిలో నిధులను సద్వినియోగం చేయాలని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా కాపలాదారుగా ఉండాలని తెలిపారు.పేద ప్రజలకు నిరంతరం మంచి చేసే విధంగా, రాజకీయాలకతీతంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉంటాయని, ప్రస్తుతం గెలిచిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం పని చేయాలని కోరారు. ప్రతి ప్రాంత అభివృద్ధికి పార్టీలకతీతంగా తన సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య ఏ గ్రామంలో లేకుండా ఉండే విధంగా అధికారులు, నూతన ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని మంత్రి సూచించారు. గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు సద్వినియోగం అయ్యే విధంగా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు తెలిపారు.గ్రామాలలో సమస్యలు కేవలం డబ్బుతో మాత్రమే పరిష్కారం కావని అన్నారు. సిసి రోడ్ల, డ్రైయిన్ నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టడం చాలా కీలకమని అన్నారు. గ్రామాలలో నిర్మించే నూతన రోడ్లు, డ్రైయిన్ సమయంలో అధికారులు ప్రజా ప్రతినిధుల పర్యవేక్షణ అధికంగా ఉండాలని, ఎక్కడ కూడా మురుగునీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. ప్రజలతో నిరంతరం ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉంటూ సమయస్ఫూర్తితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని అన్నారు. నేటి శిక్షణ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు సరిగ్గా వినియోగించు కోవాలని సూచించారు. ...జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం విజయవంతం చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయడం కీలకమని తెలిపారు. 99 రోజుల కార్యక్రమం పై స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నేడు ఈ శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులకు గుర్తింపు కార్డులు, 99 రోజుల కార్యక్రమంపై మెటీరియల్ అందించామని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు 10 థీమ్స్ లో చేపట్టే ప్రోగ్రాంలలో ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలైన వివిధ సంక్షేమ, అభివృద్ధి పనుల అమలు గురించి అవగాహన, పంచాయతీ, మున్సిపల్ చట్టాల గురించి కూడా శిక్షణ అందిస్తామని కలెక్టర్ తెలిపారు.

# సీతారాములు ఆశయ సాధన కోసం కృషి చేద్దాం: పోతినేని

**బోనకల్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ సిపిఎం సీనియర్ నాయకుడు ఆవుల సీతారాములు సంస్మరణ సభను గురువారం చొప్పకట్లపాలెంలో పార్టీ గ్రామ కార్యదర్శి చలమల హరికిషన్ రావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఆవుల సీతారాములు సంస్మరణ స్థూపాన్ని వద్ద సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు, పెద్ద బీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు మొదలగు వారు ఆవుల సీతారాములు గురించి మాట్లాడుతూ సీతారాములు ఎల్లప్పుడూ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడని, పార్టీ నియమాలు ఎన్నడూ ఉల్లంఘించలేదని, చొప్పకట్లపాలెం లో సిపిఎం ఎదుగుదలకు ఎనలేని కృషి చేశారని, ఆయన మరణం ఈ గ్రామ పార్టీకి లోటు కలిగించే విషయమైనప్పటికీ ఈ గ్రామ శాఖ సభ్యులందరూ ఐక్యంగా ఆయన అడుగుజాడల్లో నడిచి పార్టీ బలోపేతానికి కృషి చేసినప్పుడే ఆయన ఆశయాలను సాధించిన వారమైతామని అన్నారు. ఈ సంస్మరణ సభలో పార్టీ మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నర్సయ్య, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, శాఖా కార్యదర్శులు బోయినపల్లి పున్నయ్య, బండి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు చలమల హరికిషన్ రావు, ఉన్నం వెంకటేశ్వర్లు, బూసి వెంకటేశ్వర్లు మరియు శాఖ సభ్యులు పార్టీ అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ప్రపంచ కిడ్నీ దినోత్సవం

**కొత్తగూడెం, మార్చి 12 ప్రభాతవార్త:**
కొత్తగూడెం సింగరేణి ప్రధాన ఆసుపత్రి లో గురువారం చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ .కిరణ్ రాజకుమార్ ఆదేశాల మేరకు ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా మూత్ర పిండాల వ్యాధులు, నివారణ చర్యలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భముగా డివైసిఎంఓ కే.ఎస్.విశ్వమేధి, హెల్త్ డాక్టర్ డి. లలిత మాట్లాడుతూ... ప్రతీ సంవత్సరం మార్చి నెలలోని రెండో గురువారం నాడు అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, 2006లో ప్రారంభమైన ఈ ఉద్యమం, 2026 నాటికి రెండు దశాబ్దాలను పూర్తి చేసుకుంటోంది అని, “అందరికీ మూత్రపిండాల ఆరోగ్యం – ప్రజల సంరక్షణ, భూమి రక్షణ“ అనే నినాధంతో ఈ ఏడాది అంతర్జాతీయ కిడ్నీ దినోత్సవం నిర్వహించుకుంటున్నాం అని తెలిపారు. కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన పెంచడం మరియు నివారణాలను అందరికీ తెలియజేయటం ఈ కిడ్నీ డే యొక్క ముఖ్య ఉద్దేశం అని, మధుమేహం, అధిక రక్త పోటు, నొప్పి మాత్రలు ఎక్కువగా వేసుకోవటం ద్వారా దీర్ఘకాలిక మూత్రపిండాల వ్యాధులు వస్తాయని, కిడ్నీ వ్యాధిని “నిశ్శబ్ద వ్యాధి“ అని పిలుస్తారు, ఎందుకంటే 80 శాతం కిడ్నీలు దెబ్బతినే వరకు బయటకు ఎటువంటి




లక్షణాలు కనిపించవని ఏ లక్షణాలు కనిపించవు అని, కొన్ని లక్షణాలు గుర్తిచటం ద్వారా కిడ్నీ వ్యాధులబారిన పడకుండా ఉంటారని తెలుపుతూ కిడ్నీ వ్యాధుల నివారణ కొరకు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ, బిపి, షుగర్ ను నియంత్రణలో ఉంచుకుంటూ, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకొని కిడ్నీలను కాపాడుకోవాలని వివరించారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి నందు కిడ్నీ వ్యాదిన పడిన వారికి ప్రత్యేక డయాలసిస్ వార్డు ను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైసిఎంఓ కే.ఎస్.విశ్వమేధి, హెల్త్ డాక్టర్ డి. లలిత, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్యువల్ ఇంక్రిమెంట్ కోసం ఆడిట్ సిబ్బందితో తనిఖీ

**రుద్రంపూర్, మార్చి 12 ప్రభాతవార్త:**
కొత్తగూడెం ఏరియాలోని ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులకు మార్చి నెలలో అర్హతను అనుసరించి అన్యువల్ ఇంక్రిమెంట్ యొక్క బేసిక్ అప్డేషన్ కొరకు కార్పొరేట్ లోని ఆడిట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తనిఖీ చేయించడం జరిగింది. గతంలో ఈ అన్యువల్ ఇంక్రిమెంట్ ఆడిటింగ్ కార్పొరేట్ లోని కొత్తగూడెం రీజియన్ ఆఫీస్ కు వెళ్ళి ఆడిటింగ్ జరిగేది ఇప్పుడు ఈ ప్రక్రియను కొత్తగూడెం ఏరియా ఆడిట్ డిపార్ట్మెంట్ వారు వచ్చి ఉద్యోగుల యొక్క అన్యువల్ ఇంక్రిమెంట్ మార్చి నెలసరి జీతంతో రావడం కోసం, ఎటువంటి జాప్యం జరగకుండా ఉండుట కొరకు ఇంటర్నల్ ఆడిట్ డిపార్ట్మెంట్ కొత్తగూడెం రీజియన్ వారే వారి బృందంతో ఈ ఆడిటింగ్ ను కొత్తగూడెం ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, డిపార్ట్మెంట్ లలో పనిచేయు సంబంధిత క్లారికల్ సిబ్బందిని కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశపరిచి వారి



యొక్క మైన్స్, డిపార్ట్మెంట్ ఉద్యోగుల అన్యువల్ ఇంక్రిమెంట్ను ఆడిటింగ్ చేయించడం జరిగింది. అలాగే ఆడిటింగ్ లో వ్యక్తపరిచిన సందేహాలను పరిష్కరిస్తూ తగిన సమయంలో సుమారు 1,400 మంది ఉద్యోగుల యొక్క బేసిక్ అప్డేషన్ ప్రపోజల్స్ ను ఆడిటింగ్ చేస్తున్నారు. ఇందులో 216 మంది మంత్లీ రేటెడ్ ఉద్యోగులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గురువారంన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు పర్యవేక్షణలో ఐ. సుధీర్ డిజిఎం (ఫైనాన్స్) ఇంటర్నల్ ఆడిట్, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షతన ఈ ఆడిట్ కమిటీ తనిఖీ నిర్వహించడం జరిగింది.

## నేడు, రేవు రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు

**- ప్రారంభించనున్న కూనంనే**

**- హాజరుకానున్న నారాయణ, పల్లా, కే.రామకృష్ణ**

**కొత్తగూడెం టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:**
భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు, మున్సివల్ వార్డు కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఉపసర్పంచ్లకు తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ తరువున నేడు, రేపు రెండు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు.. పాల్వంచలోని సుగుణ గార్డెన్స్లో నిర్వహించే ఈ శిక్షణా కార్యక్రమాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబ శివరావు తొలి రోజు శుక్రవారం ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథులుగా సిపిఐ జాతీయ కంట్రోల్ కమీషన్ చైర్మన్ డాక్టర్ కె.నారాయణ, సిపిఐ జాతీయ కార్యదర్శులు పల్లా వెంకటరెడ్డి, కే రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ , సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్ పాషాతో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు హాజరుకానున్నారు. మొదటి రోజు 13వ తేది ఉ.10 గం.లకు ప్రారంభమయ్యే ఈ శిక్షణా తరగతుల్లో డాలర్ పుట్టుక, ప్రాధాన్యత, డాలర్ మారకపు విలువ, బడ్జెట్ పై అవగాహన అనే అంశాన్ని కూనంనేని వివరిస్తారు. అదే విధంగా ఉ.11 గం. నుండి 12 గం. వరకు ఆర్టికల్ 73,74 సవరణలు రాజ్యాంగ బద్ధత, స్థానిక సంస్థల ప్రాధాన్యత అనే అంశంపై మాడభూషి శ్రీధర్ మాట్లాడుతారు. మ.2 గం. నుండి 3 గం. వరకు ప్రజా స్వామ్యంలో స్థానిక సంస్థల పాత్ర అనే అంశంపై ప్రొఫెసర్ కోదండ రామ్, సా.4 గం. నుండి 5 గం. వరకు స్థానిక సంస్థలు, కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై ప్రొఫెసర్ హర గోపాల్




వివరించనున్నారు. అదే విధంగా రెండో రోజు 14వ తేది శనివారం ఉ.10.30 గం. నుండి 11.30 గం. వరకు భారతదేశ సమాఖ్య విధానం, రాష్ట్రాలకు, స్థానిక సంస్థలకు నిధుల కేటాయింపులో కేంద్రప్రభుత్వ వివక్షత అనే అంశంపై పరకాల ప్రభాకర్ వివరిస్తారు. మ. 12 గం. నుండి 1గం. వరకు ప్రభుత్వాలు, చట్టాల దుర్వినియోగం అనే అంశంపై ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతారు. సా.3 గం. నుండి 5 గం. వరకు ప్రజాప్రతినిధులుగా కమ్యూనిస్టుల పాత్ర అనే అంశంపై ప్రొఫెసర్ నాగేశ్వరరావు వివరించనున్నారు.

**- ఏర్పాట్లు పరిశీలించిన పాషా...**

రెండు రోజుల శిక్షణ తరగతులను పురస్కరించుకొని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా గురువారం సుగుణ గార్డెన్స్ లో ఏర్పాట్లను పరిశీలించారు. రాష్ట్రవ్యాప్తంగా తరలివస్తున్న నాయకులు ప్రజాప్రతినిధులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆయన వాలంటీర్లకు సూచించారు. ఈ శిక్షణా తరగతులను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులతో పాటు నియోజకవర్గ పుర ప్రముఖులు, వార్డు సభ్యులు హాజరు కావాలని పాషా కోరారు.

## కుల మతాలకతీతంగా అందరూ సోదరబావంతో మెలగాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, మార్చి 12 ప్రభాతవార్త:** సమాజంలోని ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా అందరూ సోదర భావంతో జీవించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని మజీద్ ఎ మహ్మదీయ కమిటీ ఆధ్వర్యంలో కొత్వాల తో పాటు 47 వ డివిజన్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు పూలమాలలు, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా



కొత్వాల మాట్లాడుతూ అన్నీ కులాల సారాంశం ఒక్కటే అనీ, ప్రతీ ఒక్కరూ మానవత్వంతో మెలుగుతూ పేద వారికి సహాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు షేక్ జానిమియా, ఎండీ ఇమామ్, షేక్ ఖాజామియా, షేక్ ఖాయ్యుం, కరీం, షేక్ ఫాకీర్ షేక్ అజ్మత్ అలీ, షేకు యాకుబ్ అలీ, షేక్ జాకీర్, షేక్ యాకూబ్, షేక్ గుమ్ము, షేక్ బల్లు, షేక్ ఖాసీం, షేక్ రంజాన్ అలీ, షేక్ జానీ, వనమా సత్యనారాయణ, చిన్న పండు తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం**

**కొత్తగూడెం టౌన్, మార్చి12 ప్రభాతవార్త:** ఈనెల 14 నుండి ప్రారంభం



కానున్న పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ సూపరింటెండెంట్కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి సమర్ధవంతంగా పరీక్షలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సన్నద్ధమవుతున్నందున పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగణంగా బస్సులు ఏర్పాటు చేసి విద్యార్థుల్లో మనో ధైర్యాని నింపాలని కోరారు. పరీక్షా కేంద్రాల్లో గాలి, వెలుతురు సజావుగా ఉండేలా చూడాలని, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, చల్లని మంచినీటి సదుపాయాన్ని కల్పించడంతో పాటు మూత్ర శాలలు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా అధికారులు చర్యలు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, మాణిక్యాల వినయ్, గుగులోత్ వంశీ, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, నాయకులు గణేష్, మనోజ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సర్పంచ్ ఈసం కళ్యాణి

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:** మండలంలోని లోతువాగు గ్రామపంచాయతీలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొన్ని ఏరియాలలో విద్యుత్ స్తంభాలు లేక చీకటిలో చాలా ఇబ్బందులు పడుతున్నాం అని ప్రజల సమస్యలు తెలుసుకొని గెలిచిన వెంటనే సర్పంచ్ ఈసం కళ్యాణి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా దృష్టికి తీసుకువెళ్లారు. పరిశీలించి స్పందించాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ఏడిఈ రఘురామయ్య, ఏఈ శ్రీకాంత్, లైన్మెన్ రాధాకృష్ణ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పేద ప్రజల కష్టాలు చూసి చలించి పోయిన అధికారులు గురువారం రోజు కరెంటు పోల్స్ వేసి లైన్ లాగడం జరిగింది. సర్పంచ్ ఈసం కళ్యాణి వెంటనే వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. పేద ప్రజల కష్టాలు చూసి వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారుల తీరుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కారం అయ్యేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి, సాబీర్ పాషా కి, విద్యుత్ శాఖ అధికారులకు, సర్పంచ్ ఈసం కళ్యాణి, బాధిత ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాకూబ్ పాషా, ప్రశాంత్ నగర్ వార్డ్ నెంబర్ బిల్లా, సిపిఐ నాయకులు ఈసం రాము, మెరుపు రమేష్, సాదిక్, నయీమ్, రేష్మ, తాహెరా, శర్మ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ ఒలింపియాడ్‌లో సర్వజ్ఞ విద్యార్థుల ప్రభంజనం

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 12, ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు మరోసారి తమ మేధస్సును చాటుకున్నారు. జాతీయఖినేషనల్ బ్రిలియంట్ ఒలింపియాడ్ఖి పరీక్షల్లో ఈ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి జాతీయ, రాష్ట్ర జిల్లా స్థాయిల్లో పతకాలను కైవసం చేసుకున్నారు. విజేతలకు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ పతకాలు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ ఆర్.వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కాకుండా, ఇలాంటి జాతీయ స్థాయి ఒలింపియాడ్ పరీక్షల్లో పాల్గొనడం ద్వారా వారిలో




విశ్లేషణాత్మక ఆలోచనలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.




# మేఘన సీడ్స్‌పై జరుగుతున్న అసత్య ప్రచారాలను ఖండించిన కంపెనీ ఎండి "కోడి" హరినాథ్ బాబు

**ఖమ్మం గాంధీచౌక్ ప్రభాతవార్త మార్చి 12:**

గత కొన్ని రోజులుగా సోషల్ మీడియా వేదికగా మేఘన సీడ్స్ సంస్థ పై వస్తున్న వార్తలు పూర్తిగా అసత్యం, అవాస్తవం, కల్పితం అని కంపెనీ ఎండి కోడి హరినాథ్ బాబు ఒక ప్రకటన లో ఖండించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తమపై దురుద్దేశంతో కంపెనీ ప్రతిష్టను దెబ్బతీయాలని లక్ష్యంతో ఒక దినపత్రికలో వచ్చిన తప్పుడు వార్తలు సృష్టించి తమపై చెడు ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రచారంలో పేర్కొన్న అంశాలకు వాస్తవాలకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. తమ కంపెనీ ఎల్లప్పుడూ రైతుల శ్రేయస్సు, క్షేమాన్ని కాంక్షి స్తూ నాణ్యమైన మిరప విత్తనాలను అందిస్తూ రైతుల నమ్మకాన్ని చుర గొన్నది అన్నారు. ఈ తప్పుడు ప్రచారం వల్ల రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారానికి పాల్పడుతు, మరియు దాన్ని ఫార్వార్డ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మేఘన సీడ్స్ కంపెనీ ఇప్పటికే ఖమ్మం జిల్లా పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ నకిలీ వార్త మూలాలను గుర్తించేందుకు సైబర్ క్రైమ్ విభాగం ఇప్పటికే దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. దోషుల పై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని పత్రికా ముఖంగా హెచ్చరించారు. కావున రైతు సోదరులు ఎవ్వరు ఇటువంటి అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఏదైనా సమాచారం కోసం నేరుగా కంపెనీ ప్రతినిధులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**ఖమ్మం టౌన్. ప్రభాతవార్త మార్చి 12:**



ముస్లీం సోదరులకు అత్యంత ప్రీతిపాత్రమైన పండుగ రంజాన్ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ముస్లిం మత పెద్దలు ఆధ్వర్యంలో 40 డివిజన్లోని తుమ్మల గడ్డ మసీదులో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూనా కుటుంబంలో ఒక దురదృష్ట ఘటన వల్ల వారం రోజులు దుబాయ్ లో ఉండాల్సి వచ్చింది. అబుదాబి లో ఎంతో నిష్టగా బారతీయ ముస్లీంలు రంజాన్ మాసం పాటిస్తున్న విషయం చూసా. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ప్రజా పాలనలో మంత్రిగా పని చేసే అవకాశం దక్కింది. హిందూ ముస్లీంలు కలసి మెలిసి జీవించే గొప్ప నగరం



ఖమ్మం అని అన్నారు. ఖబరస్థాన్ లు ఏర్పాటులో మత పెద్దల సూచనలు ప్రకారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషిచేద్దాం

**- తహసిల్దార్ శ్రీనివాసరావు సీఐ రాజువర్మ**

**చర్ల, మార్చి12 ( ప్రభాతవార్త ):**

డగ్స్ రహిత సమాజం కోసం మనమందరం కృషి చెయ్యాలని యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని ఉన్నత చదువులు చదివి సమాజంలో పైస్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు గ్రామానికి పేరుప్రఖ్యాతలు తీసుకు రావాలని తహసీల్దారు శ్రీనివాసరావు సిఐ రాజువర్మ అన్నారు. చర్ల లోని వెంకటకృష్ణ కళ్యాణ మండపంలో మత్తు పదార్థాలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అవగాహన సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు. మధురమైన జీవితాన్ని మత్తు అనేది చిత్తు చేస్తుందన్నారు. యువత చెడు వ్యాసానికి దూరంగా ఉండాలని లేకుంటే వారి జీవితం చీకటే అన్నారు అందుకు నిదర్శనంగా మైకెల్ జాక్సన్ అన్నారు. మైకెల్ ఒక్క షో ప్రదర్శనకు 100 కోట్లు వస్తాయని అంతటి



ప్రజాధరణ ప్రపంచం మెచ్చిన డాన్సర్ కేవలం మత్తుకు బానిసై తన జీవితాన్ని నాశనం చేసుకున్నాడని అన్నారు. ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకొంటున్నారని జీవితం అనేది గొప్ప వరమని ఆ జీవితాన్ని సంతోషమయంగా గడిపేందుకు మత్తు పదార్థాలను దూరంగా ఉండాలని అన్నారు. జించాలన్నారు. అనంతరం చర్లలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ లు నర్సి రెడ్డి కేశవ్ ఎంఈఓ పీవీ రమణ ఇతర ఉన్నతాధికారులు గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక వైద్య నిపుణులచే వైద్య శిబిరం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మరియు మిషన్ హెల్త్ 100 కార్యక్రమంలో భాగంగా దుమ్ముగూడెం పి హెచ్ సి లో స్పెషలిస్ట్ డాక్టర్స్ తో దుమ్ముగూడెం వైద్యాధికారి డాక్టర్ రుక్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ వైద్య శిబిరాన్ని భద్రాచలం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్ ప్రారంభించారు హెల్త్ క్యాంపులో 6 రకాల స్పెషలిస్ట్ డాక్టర్స్ పాల్గొని



క్యాంపుకు వచ్చిన రోగులను పరీక్షి ంచి రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు అత్యవసర కేసులను ఏరియా హాస్పిటల్



భద్రాచలం కు రిఫర్ చేశారు ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో 175 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు 44 మందికి రక్త పరీక్షలు చేశారు ఆరుగురిని రిఫర్ చేశారు ఈ వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు దుమ్ముగూడెం పి హెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి విద్యార్థులకు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ అవార్డులు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 12, ప్రభాతవార్త:**



త్రివేణి పాఠశాల విద్యార్థులకు నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో అవార్డులు రావడం పట్ల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. స్టేట్ టాపర్ గా ఐదవ తరగతి కి చెందిన అమరనేని నందన్, క్రియేటివ్ పెయింటింగ్ ఒలంపియాడ్ లో స్టేట్ టాపర్ గా మూడవ తరగతి చెందిన అమరనేని మనస్వి తేజకు, అలాగే నేషనల్ మాథ్స్ ఒలంపియాడ్ లో జిల్లా టాపర్ గా ఐదవ తరగతికి చెందిన వంగల ధీరజ్, క్రియేటివ్ పెయింటింగ్ ఒలంపియాడ్ లో జిల్లా టాపర్ గా ఐదవ తరగతికి చెందిన భీమాల కారుణ్యకి, ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాలకు చెందిన వైస్ ప్రిన్సిపాల్ స్వప్న కి బెస్ట్ వైస్ ప్రిన్సిపాల్ అవార్డు అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... భవిష్యత్తులో అత్యుత్తమ ర్యాంకులు కైవశం చేసుకోవాలని ఆకాంక్షి ంచారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీతాంజలి విద్యార్థులకు జిల్లా ర్యాంకులు

**ఖమ్మం విద్యా విభాగం మార్చి 12, ప్రభాతవార్త:**



ఖమ్మం పట్టణంలోని శ్రీనివాసనగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు పి. నవదీప్, యు. వేదశ్రీ లు ఎస్ ఎఫ్ ఐ టాలెంట్ టెస్ట్ లో అద్వితీయమైన ప్రతిభ కనబరిచి జిల్లా ర్యాంకులు కైవసం చేసుకున్నారు. పి. నవదీప్ కు జిల్లా మొదటి ర్యాంకు, యు . వేదశ్రీ కి జిల్లా స్థాయి 8 వ ర్యాంకు సాధించారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ( ఎస్ ఎఫ్ ఐ ) వారు జిల్లా స్థాయిలో 10 వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. దాదాపు జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ కు హాజరయ్యారు. ఈ టాలెంట్ టెస్ట్ లో పి. నవదీప్ కు జిల్లా మొదటి ర్యాంకు, యు . వేదశ్రీ కి జిల్లా స్థాయి 8 వ ర్యాంకు సాధించారు . ఈ సందర్భంగాపాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు తామిచ్చే అకడమిక్ స్టాండర్డ్ వల్లే ఈ ర్యాంకులు సాధ్యమయ్యాయని తెలిపారు. జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించిన పి. నవదీప్ ను, జిల్లా స్థాయి 8వ ర్యాంక్ సాధించిన యు. వేదశ్రీ ని పాఠశాల డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

## - ఎన్‌టీఈపీ ప్రోగ్రాం అధికారి పుల్లారెడ్డి



**పినపాక,ప్రభాతవార్త,మార్చి 12:**
మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోతురెడ్డిపల్లి సబ్‌సెంటర్‌లో గురువారం నిర్వహించిన శ్రమదానం,సామూహిక భోజన కార్యక్రమాన్ని ఎన్‌టీఈపీ ప్రోగ్రాం అధికారి వైద్యులు పుల్లారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా సబ్‌సెంటర్‌లో ఉన్న ఆరోగ్య సూచికలపై వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకుని ఏఎన్‌ఎంలు,ఆశా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.రోజువారీ రికార్డులు తప్పనిసరిగా నిర్వహించడంతో పాటు ప్రతి రోజు చివరలో అబ్‌స్ట్రాక్ట్ నివేదిక సిద్ధం చేయాలని వైద్యురాలు దుర్గాభవానికి సూచించారు. చికిత్స పొందుతున్న క్షయవ్యాధి (టీబీ) రోగులు, అనుమానిత కుష్టు వ్యాధి కేసులు,గర్భిణీ స్త్రీల వివరాలు తెలుసుకున్నారు.సబ్‌సెంటర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పినపాక పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ వేణు ఏఎన్‌ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపేద ఇల్లు కూల్చడం ప్రభుత్వం చేసిన ఘోర తప్పిదం

## - వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు

## - పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు



**మణుగూరు, ప్రభాతవార్త మార్చి 12 :**
ఖమ్మంలోని వెలుగుమట్ల గ్రామంలో నిరుపేదల ఇండ్లను కూల్చివేతతో రాష్ట్ర ప్రభుత్వం ఘోరమైన తప్పిదం చేసిందని పినపాక మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు లోని హనుమాన్ గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుపేదల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అతిపెద్ద తప్పిదం చేసిందని, ఒకవైపు పిల్లలకు పరీక్షలు మరోవైపు రంజాన్ మాసం అయినప్పటికీ ఎంతో దుర్మార్గమైన, దారుణమైన చర్యలకు పాల్పడిందన్నారు. నిరుపేద ఇళ్ల కూల్చివేత పై అసెంబ్లీలో నిలదీస్తాం అని అనటంతో భయంతో రాష్ట్ర ప్రభుత్వం కొంతమంది కి ఇళ్ల పట్టాలను ఇచ్చిందన్నారు. మంత్రుల అనుచరుల కోసం వెలుగుమట్లలో ఇండ్లను కూల్చివేసి పేద ప్రజలను నడిరోడ్డుపైన పడేసిందన్నారు. ఈనెల 16 నుండి అసెంబ్లీ ప్రారంభం కానుండడంతో అక్కడ ఉన్న వారందరూ పెయిడ్ ఆర్టిస్టులే అని చెప్పిన మంత్రులు, ముందుగా 412 మందికి పట్టాలిస్తామని చెప్పి 31 మందికి పట్టాలి ఇచ్చారని అన్నారు. నిరుపేదల పట్ల మంత్రుల తీరు హత్య చేసినోడే సానుభూతి తెలిపిన చందంగా ఉందన్నారు. ఇదంతా సిగ్గుమాలిన చర్యని అన్నారు. ఇప్పటికే 1885 మందికి భూదాన్ పట్టాలు ఉన్నాయని అక్కడ 720 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇల్లు మంజూరు చేసేందుకు ఇందిరమ్మ కమిటీల సభ్యులు ఇంటికి లబ్ధిదారు నుండి లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారని వారిపైన పీడీ యాక్ట్ పెట్టాలన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు సుమారు 200 కోట్లు బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని ముందు ఆ డబ్బులు ఇవ్వాలన్నారు. ముఖ్యం వె లుగుమట్ల నిరుపేదలకు న్యాయం జరిగే వరకూ బీ ఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అడపా అప్పారావు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ఎడ్ల శ్రీను సృజన్, బోశెట్టి రవి, రంజిత్ ఏర్పులు సురేష్, జావిద్ పాషా, రాంబాబులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతపై దుకాణ యజమానులతో అవగాహన సమావేశం



**అశ్వాపురం, ప్రభాతవార్త మార్చి12:**
ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మొండికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామంలోని అన్ని రకాల దుకాణ యజమానులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప సర్పంచ్ చలమల్ల శివకుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా దుకాణాల వద్ద ఏర్పడే చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి ప్రత్యేక డబ్బాలలో నిల్వ చేసి, గ్రామపంచాయతీ చెత్త సేకరణ వాహనం వచ్చినప్పుడు అప్పగించాలని సూచించారు.ఎవరూ కూడా చెత్తను రోడ్డు ప్రక్కన కుప్పలుగా వేయరాదని, ప్రతి దుకాణం ముందు తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకొని అందులోనే చెత్తను నిల్వ చేయాలని తెలిపారు. ముఖ్యంగా మటన్, చికెన్ దుకాణాల వద్ద ఉండే వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పారేయకుండా ఎప్పటికప్పుడు గ్రామంలోని డంపింగ్ యార్డ్‌కు తరలించాలని సూచించారు.గ్రామపంచాయతీ పరిధిలో పరిశుభ్రతను కాపాడడంలో దుకాణ యజమానులు ముందుండి సహకరించాలని, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవాలని కోరారు. గ్రామం శుభ్రంగా ఉంటే ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి సంధ్యా, గ్రామంలోని దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

# యువతా మేలుకో.. భవిష్యత్తును ఎలుకో..

## - యువత మాదకద్రవ్యాల బారిన పడొద్దు

## - మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి



**అశ్వాపురం, ప్రభాతవార్త మార్చి12 :**
ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యువత మరియు పిల్లలను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడాలనే లక్ష్యంతో గురువారం అశ్వాపురం మండల కేంద్రంలోని ఎస్‌కే టి ఫంక్షన్ హాల్లో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఈగల్ ఫోర్స్ తెలంగాణ వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, నార్కోటిక్ డీఎస్పీ బి. రమేష్, అశ్వాపురం సీఐ జి. అశోక్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, తహసీల్దార్ మణిధర్, అశ్వాపురం ఉపసర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత మేలుకొని తన భవిష్యత్తును సక్రమ మార్గంలో నడిపించుకోవాలని, మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకర వ్యసనమని తెలిపారు. సమాజం మొత్తం అప్రమత్తంగా ఉండి డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టేందుకు ముందుకు రావాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు మరియు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు గమనించాలని అన్నారు.డ్రగ్స్ వినియోగం లేదా విక్రయాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు ప్రోత్సాహకంగా పోలీస్ శాఖ తరఫున విద్యార్థులకు క్రీడా సామాగ్రిని కూడా అందజేశారు..... క్రీడల ద్వారా యువత ఆరోగ్యంగా ఉండటంతో పాటు చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. సమాజంలో డ్రగ్స్ వ్యసనాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు.ఈ అవగాహన సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈగల్ ఫోర్స్ తెలంగాణ సభ్యులు, యువత, ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని అధికారులు పిలుపునిచ్చారు.




# డ్రగ్స్ రహిత తెలంగాణకై కృషి చేయాలి

## - డీఎస్పీలు రవీందర్ రెడ్డి, ఈగల్ ఫోర్స్ డిఎస్పీ పుష్పన్ కుమార్

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 12:**




తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డ్రగ్స్ రహిత తెలంగాణ,డ్రగ్స్ రహిత జనరేషన్ అనే బృహత్తర కార్యక్రమానికి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని, తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ ని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్ రెడ్డి, ఈగల్ ఫోర్స్ డిఎస్పీ పుష్పన్ కుమార్ లు అన్నారు.మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం,పినపాక, జానంపేట, దుగినేపల్లి గ్రామాలలో ఏడూళ్ల బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు ఎస్సై సురేష్ ల ఆధ్వర్యంలో ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించి,విద్యార్థులు యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్ రెడ్డి, ఈగల్ ఫోర్స్ డిఎస్పీ పుష్పన్ కుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. డ్రగ్స్ వినియోగం వలన ఆరోగ్యం,విద్య,కుటుంబ వ్యక్తిగత జీవితం,భవిష్యత్తు దెబ్బతింటాయని, యువత డ్రగ్స్,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్ మాఫియా సిగిరెట్లు,చాక్లెట్ల రూపంలో విద్యార్థులను, యువతను లక్ష్యంగా చేసుకొని మత్తు పదార్థాలు అలవాటు చేసి వారిని తమ బానిసలుగా చేసుకుంటారని,వీటికి యువత విద్యార్థులు దూరంగా ఉండాలని కోరారు.డ్రగ్స్,మత్తు పదార్థాలు వాడటం వలన మహిళలపై అఘాయిత్యాలు హత్యలు వంటి కేసులు పెరుగుతున్నాయని వీటిని నిర్మూలించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని,ప్రజలు సహకరించాలని కోరారు. మీ సమీప ప్రాంతాలలో ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన డ్రగ్స్ వినియోగిస్తున్న సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాలని 1908 వంటి హెల్ప్ లైన్లకు ఫోన్ చేసి తెలపాలని వారు కోరారు.ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఈగల్ ఫోర్స్ అనే ప్రత్యేక పోలీసు విభాగాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు.అక్రమంగా గంజాయి వంటి మత్తు పదార్థాలు రవాణా చేస్తే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడమే కాకుండా వారి ఆస్తులను సైతం జప్తు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. పిల్లల భద్రత,మహిళలపై వేధింపులు, మానవ అక్రమ రవాణా,సైబర్ మోసాలు వంటి అంశాలపై పౌరులకు అవగాహన కల్పించారు.మత్తు పదార్థాల దృష్పరిణామాలపై పోస్టర్ల తో అవగాహన కల్పించారు.అనంతరం పోస్టర్ ఆవిష్కరించి, మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు.పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లను అందించారు.కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏడిఏ తాతారావు,మణుగూరు ఎక్సైజ్ సీఐ రాజిరెడ్డి, తాసిల్దార్ గోంది గోపాలకృష్ణ,ఫారెస్ట్ డిఆర్ఓ వెంకటేశ్వర రావు.ఎంఈఓ నాగయ్య, ఇ బయ్యారం ఎక్స్ రోడ్ వర్తక సంఘం సభ్యులు,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.






## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# విద్యార్థి భవిష్యత్తుకు తహసిల్దార్ కళ్లెం..!

- కుల ధ్రువీకరణ పత్రం మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం
- నవోదయ ప్రవేశానికి దూరమైన పేద విద్యార్థి
- అధికారుల ముందు తల్లిదండ్రుల వేడుకలు ఫలించలేదు
- తహసిల్దార్ వ్యవహారంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

**ఇల్లందు, మార్చి12, ప్రభాతవార్త:**

పేద విద్యార్థి భవిష్యత్తు అధికారుల నిరక్ష్యాన్లికి బలవుతున్న ఘటన మండలంలో వెలుగుచూసింది. నవోదయ విద్యాలయంలో చదవాలన్న కలతో సిద్ధమైన ఒక విద్యార్థి, కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడంలో తహసిల్దార్ కార్యాలయం నిరక్ష ్యంల్ల కారణంగా పరీక్షకు హాజరు కావాల్సి న అవకాశాన్ని కోల్పోయినట్లు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థి తల్లిదండ్రులు అవసరమైన అన్ని పత్రాలు సమర్పించి పలుమార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఎలాంటి స్పందన లభించలేదని వాపోతున్నారు. సమయానికి సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో నవోదయ ప్రవేశ ప్రక్రియలో పాల్గొనే అవకాశం దూరమైందని కన్నీటి పర్యంతమవుతున్నారు. పేద కుటుంబానికి చెందిన ఈ విద్యార్థి ఉన్నత విద్యపై ఆశలు పెట్టుకున్న సమయంలో అధికారుల నిరక్ష ్యంల్ల అతని భవిష్యత్తుపై ప్రశ్నలు లేవనెత్తిందని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సి న అధికారులు నిరక్ష ్యంల్లగా వ్యవహరిస్తే సాధారణ ప్రజలు ఎవరిని ఆశ్రయించాలి అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఘటనపై తహసిల్దార్ వ్యవహారాన్ని సమగ్రంగా విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### - ఇప్పటికైనా స్పందిస్తారా..?

పేద విద్యార్థి భవిష్యత్తు దెబ్బతిన్న ఈ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుంటారా..? లేక అధికార నిరక్ష్యంల్ల ఇదేలా కొనసాగుతుందా..? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

### - తల్లిదండ్రుల ఆవేదన....

ఇల్లందు తాసిల్దార్ పై పట్టణంలోని చెరువు కట్ట ఏరియా కు చెందిన బొమ్మెర శరణ్య కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. తన కుమారుడు నవోదయక పరీక్ష పై కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి న పరిస్థితుల్లో తాహాసిల్దార్ కార్యాలయంలో అప్లై చేసుకున్నట్లు శరణ్య తెలిపారు. ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రానికి సంబంధించిన అన్ని పత్రాలను తాహాసిల్దార్ కార్యాలయంలోని



అందరి అధికారులతో సంతకాలు చేయించామని పేర్కొన్నారు. ధ్రువీకరణ పత్రం మంజూరు పై తాహాసిల్దార్ సంతకం చేయకపోవడం వల్ల తమకు కుల ధ్రువీకరణ పత్రం మంజూరు కాలేదని వాపోయారు. నెలల తరబడి అనేకమార్లు తాహాసిల్దార్ కలిసామని తమ కుమారుడికి నవోదయ సీటు కోల్పోయే అవకాశం ఉందని విన్నవించినప్పటికీ కుల ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలు వెచ్చించి కోచింగ్ ఇప్పించి కోచింగ్ ఇప్పించామని వాపోయారు. కుల దృవీకరణ పత్రం లేనందున తన కుమారుడి భవిష్యత్తు అన్యాయం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత విద్యార్థి భవిష్యత్తుకు ఇబ్బంది కలిగే విధంగా ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేయకుండా తాహాసిల్దార్ నిరక్ష్యంల్గా వ్యవహరించారని పేర్కొన్నారు. తాహాసిల్దార్ కార్యాలయంలో దళారుల రాజ్యం కొనసాగుతుందని వారు తీసుకొచ్చే ధ్రువీకరణ పత్రాలు క్షణాల్లో మంజూరు అవుతున్నాయని దీనిపై జిల్లా కలెక్టర్, ఆర్డీవోకు హెచ్ఆర్సీకి తదితర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని అధికారులు క్షేత్రస్థాయిలో తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న విషయాలపై క్షేత్రస్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలని బొమ్మెర శరణ్య ము త్యం కోరారు. తమ కుమారుడికి జరిగిన అన్యాయం మరో విద్యార్థికి జరగకుండా ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు.





# మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారం

- యువత గంజాయికు దూరంగా ఉండాలి
- టేకులపల్లి ఎస్సై రాజేందర్ బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి

**టేకులపల్లి మార్చి 12 ప్రభాతవార్త :**

టేకులపల్లి పోలీసులు స్టేషన్, బోడు పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలకు ఈగల్ టీం ఎస్సై సందీప్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి గంజాయి పై యుద్ధం అవగాహన ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ... గంజాయి అనే మహమ్మారి నీ సమాజం నుండి తరిమి కొట్టాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై రాజేందర్ బోడు ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఈగల్ టీం ఎస్ఐ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టియుసి రాష్ట్ర ఈసీ మెంబర్గా రామకృష్ణ

**భద్రాచలం ప్రభాతవార్త :** ఐ ఎన్ టి యు సి తెలంగాణ స్టేట్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్ సారద్యంలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బి.రామకృష్ణ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి సంజీవరెడ్డి అధ్యక్షతన ఐ ఎన్ టి యు సి కార్యవర్గ సభ్యులని ఎన్నుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 జిల్లా అధ్యక్షులు బి. రామకృష్ణ రాష్ట్ర కార్యవర్గంలో తీసుకోవడం 327 యూనియన్ జిల్లా కమిటీ వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్, ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డిలకు భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని సభ్యులు అన్నారు.

# .భద్రాద్రి రామయ్యకు పోచంపల్లి చేనేత వస్త్రా లు

**భద్రాచలం ప్రభాతవార్త :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి



దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 27న శ్రీరామనవమిని పురస్కరించుకొని మిథిలా స్టేడియంలోని శిల్పకళా శోభితమైన కళ్యాణమండపంలో నిర్వహించే శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణానికి పోచంపల్లి చేనేత పట్టువస్త్రాల తయారీకి గురువారం దేవస్థాన కార్య నిర్వహణ అధికారి కే.దామోదర్ రావు శ్రీకారం చుట్టారు. సికింద్రాబాద్ కు చెందిన చేనేత కళాకారులు గత కొన్నేళ్లుగా రామయ్య కళ్యాణానికి చేనేత పట్టువస్త్రాలను తయారుచేసి ఇస్తున్నారు. ఈ క్రమంలో ఈసారి సైతం పట్టువస్త్రాలను శ్రీ సీతారామచంద్ర లక్ష ్మణ స్వాములకు ఆంజనేయ స్వామికి అందజేసేందుకు పట్టువస్త్రాల తయారీ పనులను చేపట్టగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈవో కే దామోదర్ రావు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేనేత కళాకారులు పాల్గొన్నారు.

# నవమికి భక్తులకు ఇబ్బంది కలగకుండా బస్సులు నడపాలి

- టి జి ఆర్ టి సి కరీంనగర్ ఈ డి సాల్మన్

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** టి జి ఆర్ టి సి భద్రాచలం డిపోకు సంబంధించి శ్రీ రామ నవమి సమీక్ష సమావేశం గురువారం ఐటిడిఏ లోని మీటింగ్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఈ డి సాల్మన్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా బస్సు లని నడపాలని సూచించారు. ఈ కార్యక్రమం నకు ఖమ్మం రీజినల్ మేనేజర్ సరిరామ్, డిప్యూటీ రీజియన్ మేనేజర్ మల్లయ్య, వి అండ్ ఎస్ ఓ రవీందర్, ఎలక్ట్రిసిటీ ఈ ఈ , ఆరు డిపో ల డిపో మేనేజర్ లు, ఏపీఎస్ఆర్టీసీ కు చెందిన గోకవరం, విజయవాడ, రాజమండ్రి డిపో మేనేజర్ లు హాజరయ్యారు. సమావేశానికి ముందు ఈ డి సాల్మన్ బస్టాండ్ ను మరియు ఏపీఎస్ఆర్టీసీ బస్సు పార్కింగ్ మైదానం అయిన జూనియర్ కాలేజీ గ్రౌండ్ ని పరిశీలించారు.

# శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ పాలక వర్గం

**ఇల్లందు అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త :**




ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ పై కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్ నందు గురువారం నిర్వహించిన కార్యక్రమంలో పారిశుద్ధం, విద్య, వైద్యం, డ్రగ్స్ నిర్మూలన, కౌన్సిలర్ల బాధ్యతలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, వైస్ చైర్మన్ పెండేల రాజు, 22వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివకిరణ్, నీలపు రమేష్, జాఫర్, సైదమి యా, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# విద్యాదివిటి బొగ్గారపు రామయ్య మృతి

**ఇల్లందు, మార్చి 12, ప్రభాతవార్త:**



ఇల్లందు పట్టణంలో శారదా విద్యానికేతన్, మెరిట్ జూనియర్ కళాశాల వ్యవస్థాపకుడు, విద్యాదివిటి బొగ్గారపు రామయ్య (81) అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున ఖమ్మంలోని ఓ వైద్యశాలలో మృతి చెందారు. 1984లో శారదా విద్యానికేతన్, 1997 లో మెరిట్ జూనియర్ కళాశాలను స్థాపించి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిగారు. అదేవిదంగా స్నేహ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిచేందుకు కృషి చేశారు. బోగ్గారపు రామయ్య మృతదేహాన్ని ఇల్లందు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, పూర్వ విద్యార్థులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# కిడ్నీలను కాపాడుకుందాం

**ఇల్లందు అర్బన్, మార్చి 12, ప్రభాతవార్త:** ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకొని గురువారం ఇల్లందు ఏరియా హాస్పిటల్ లోని డయాలసిస్ సెంటర్ నందు డిసిడిసి కంపెనీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ఇల్లందు డయాలసిస్ పేషెంట్స్ తో జరుపుకున్నారు. డయాలసిస్ పేషెంట్స్ తీసుకోవలసిన జాగ్రత్తలు , మరియు వాళ్ల ఆహారంలో పాటించవలసిన నియమాలు గురించి రోగులకున్న సందేహాలకు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సూపర్ ఇండెంట్ వైద్యుడు హర్ష వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## నూతన ప్రజాప్రతినిధుల శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, మార్చి 12 ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రం కొత్తగూడెంలో నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్



ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ మున్సిపాలిటీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీల సర్పంచులు, ఇతర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరై నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ప్రజాసేవే తమ ప్రధాన లక్ష    ్యంగా భావించి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.

## ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ డే కార్యక్రమం

*అశ్వారావుపేట అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేట ప్రభుత్వ వైద్యశాలలో గురువారం



ప్రపంచ డయాలసిస్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక వైద్యశాలలో గల డయాలసిస్ సెంటర్‌లో వరల్డ్ కిడ్నీడే కేక్‌ను కట్ చేశారు. వైద్యులు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ అర్షిత, ఆరఎంఒ మోనిక, ఎనస్తేషియా డాక్టర్ సుజాత, డాక్టర్ షఫీక్, డయా లసిస్ సెంటర్ మేనేజర్ సలోని రాణి, నర్సులు, లాబ్ టెక్నీషియన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, మార్చి 12 ప్రభాతవార్త:*

మండలంలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ చౌకధరల దుకాణాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గురువారం రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అవసరమైన బియ్యం, నిత్యావసర సరుకులు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం ఈ చౌకధరల దుకాణం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి వెళ్లి సరుకులు తీసుకోవాల్సిన ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఇప్పుడు చిన్నగొల్లగూడెం గ్రామంలోనే దుకాణం ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కక్కిరాల రమేష్, చిన్నశెట్టి యుగంధర్, దమ్మపేట జిసిసి అధికారి భూక్య వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ ముత్తిన రామకృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంగేజ్‌మెంట్ వేడుకలో పాల్గొన్న మంత్రి తుమ్మల

*దమ్మపేట, మార్చి 12 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఎంగేజ్‌మెంట్ వేడుకలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



నాగేశ్వరరావు గురువారం పాల్గొన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు కేదాసి సత్యనారాయణ (కెవి) రాధా దంపతుల కుమార్తె ఎంగేజ్‌మెంట్‌లో మంత్రి తుమ్మల పాల్గొని కాబోయే వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంట ఆలపాటి రామ చంద్రప్రసాద్, పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, సోయం ప్రసాద్, పానుగంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెడు వ్యవసానలకు దూరంగా ఉంటే మంచి భవిష్యత్

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*దమ్మపేట, మార్చి 12 ప్రభాతవార్త:*

యువత చెడు వ్యవసానలకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అశ్వారావుపేట, నార్కోటెక్ అధికారుల నేతృత్వంలో మండల కేంద్రం దమ్మపేటలో డ్రగ్స్ నిర్మూలనపై దమ్మపేటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. యువత మంచి భవిష్యత్తు కోసం మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్వారిగూడెం ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన ఉచిత హెల్త్ క్యాంప్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి ఇచ్చే ప్రాధాన్యతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకుని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో ఆత్మకమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, తహశీల్దార్ నరేష్, నార్కోటెక్ సిఐ విజయభాస్కర్‌రెడ్డి, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, కాంగ్రెస్ నాయకులు కాక రమేష్ ఆంగోతు శ్రీనివాసరావు, చిన్న శెట్టి చిట్టిబాబు, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.









## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

*దమ్మపేట రూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :*

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని గండుగులపల్లి లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు సిఐటియు ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గ్రామాల్లో నిర్వహిస్తున్న వైద్య సేవలతో ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆశ



వర్కర్లకు జనవరి, ఫిబ్రవరి రెండు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని వారు ఎలా బ్రతకాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన రూ :50 లక్షల ఇన్సూరెన్స్ ,మట్టి ఖర్చులు రూ:50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,హామీలు రెండు సంవత్సరాలు పూర్తయిన వాగ్దానాల ఊసే లేదన్నారు. పిఆర్సి సర్వే నగదు, పల్స్ పోలియో ఎలక్షన్ డ్యూటీ నగదు, పెండింగ్లో ఉన్నాయని వీటన్నిటిని పరిష్కరించే విధంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో ఆశ వర్కర్లకు నిధులు పెంచాలని , అలాగే కనీస వేతనం రూ :18 వేల రూపాయలు చేయాలని కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ :1500 రూపాయల పారితోషకాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురారి రఘు, రామకృష్ణ ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు సునీత, శారద, సంధ్య, సుభద్ర, రామలక్ష్మి    ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## పేటలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం విద్యార్థులతో మానవహారం!! ర్యాలీ

*అశ్వారావుపేట రూరల్, మార్చి 12 ప్రభాతవార్త:*

ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట పట్టణంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థులు, యువతకు మారకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలపై వివరించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ డీఎస్పీ బుచ్చయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా యువతలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్నది ఆందోళనకరమని అన్నారు. ఒకసారి డ్రగ్స్ అలవాటు పడితే ఆ అలవాటును విడిచిపెట్టడం చాలా కష్టమవుతుందని, మొదట వినోదం లేదా ఒత్తిడి తగ్గించుకోవడం కోసం తీసుకునే డ్రగ్స్ తరువాత జీవితాన్ని పూర్తిగా నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తాయని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ కూడలి వద్ద విద్యార్థులు, అధికారులు కలిసి మానవహారం నిర్వహించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎసఐ యయాతి రాజు, ఎక్సైజ్, రెవెన్యూ శాఖల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు



## డాక్టర్స్ మెడికల్స్ హెల్త్ విభాగం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన.... డాక్టర్ కాపా మురళి కృష్ణ

*వైరా టౌన్ మార్చి 12 (ప్రభాతవార్త)*

వైరా కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కాపా మురళీకృష్ణ ఖమ్మం నగరంలో గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, గౌడ్ అధ్యక్షతన జిల్లా డాక్టర్స్ మెడికల్ అండ్ హెల్త్ విభాగం జిల్లా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ గా డాక్టర్ కాపా మురళి కృష్ణ పదవీ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి పి సి సి కాంగ్రెస్ డాక్టర్స్ మెడికల్ అండ్ హెల్త్ విభాగం చైర్మన్ డాక్టర్ రాజీవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టి పి సి సి డాక్టర్స్ అండ్ మెడికల్ హెల్త్ విభాగం రాష్ట్ర చైర్మన్ రాజీవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయిలో విస్తరించే భాగంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అత్యంత శ్రద్ధతో పని చేసే వ్యక్తిని సూచించడం శుభప్రదమని, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి వర్యులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనరసింహ లకు ధన్యవాదాలు తెలుపుతూ, వారి సలహా సూచనల మేరకు అన్ని జిల్లాలలో డాక్టర్స్ సెల్ అధ్యక్షులను నియమిస్తున్నామని మొదటగా ఖమ్మం జిల్లా కు వచ్చానని, పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించడమే తన లక్ష్యంగా పనిచేస్తామని, ఈ జిల్లా లో కొత్తగా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ అండ్ హెల్త్ విభాగం చైర్మన్ డాక్టర్ కాపా మురళి కృష్ణ పదవికి వన్నె తెస్తారని. డాక్టర్ రాజీవ్. కితాబ్ ఇచ్చారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, శాసనసభ మాజీ సభ్యులు కొండబాలకోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ మెడికల్ హెల్త్ విభాగం చైర్మన్ పదవి స్వీకారకార్యక్రమానికి విచ్చేసిన డాక్టర్ రాజీవ్ కు, పదవీ స్వీకరణ గావిస్తున్న డాక్టర్ కాపా మురళి కృష్ణ కి అభినందనలు తెలిపారు. డాక్టర్ కాపా మురళీకృష్ణ ఈ పదవికి వన్నేతేవాలని, పేద ప్రజలకు వైద్యం అందించటంలోముందుండాలని తద్వారా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అనంతరం డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో అందరిసహాయ సహకారాలతో పనిచేస్తానని ప్రతి ఒక్కరిని కలుపుకుపోతూ పార్టీ అభివృద్ధి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఇచ్చిన బాధ్యతలను తూచా తప్పకుండా అమలుపరుస్తానని హెల్త్ విభాగం చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, వైరా అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, దాసరి దానియేలు ఉండ్రు శ్యాంబాబు , లగడపాటి ప్రభాకర్ రావు తోటకూర శ్రీకాంత్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి నూకల ప్రసాదరావు వజినేపల్లి చక్రవర్తి, మిట్టపల్లి శ్రీనివాసరావు, నంబూరి శ్రీనివాసరావు, నాళ్ల నాగేశ్వరరావు, వీరంశెట్టి సీతారాములు, పమ్మి అశోక్, చింతోజు నాగేశ్వరరావు, ఏపూరి రాజారావు, చెరుకూరి శ్రీనివాసరావు, రంగాజనార్ధన్, కిలారి అనిల్ కుమార్, వేల్పుల మురళి ,ఖమ్మం నగర ప్రముఖ వైద్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితర నాయకులు పాల్గొన్నారు.



## శాంతినగర్ వాసులకు శుభవార్త ఆర్ టి సి బస్ స్టాప్ మంజూరు

*వైరా టౌన్ 12 మార్చి (ప్రభాతవార్త)*

వైరా శాంతినగర్ నందు గత సంవత్సర కాలంగా ఎదురు చూస్తున్నా ఆర్ టి సి బస్ స్టాప్ మంజూరు అయింది, వార్డ్ కౌన్సిలర్ ఉండు వరలక్ష్మి శ్రీ, శ్యాంబాబు సమస్యను వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకొనివెళ్లడం తో, ఆర్టీసీ అధికారులతో మాట్లాడి,



శాంతినగర్ లో బస్ స్టాప్ ఏర్పాటు చేశారు, ఖమ్మం నుండి వైరా వచ్చే బస్సులు, వైరా నుండి ఖమ్మం వైపు వెళ్లే బస్సు, ఆర్డినరీ, ఎక్స్ప్రెస్ సర్వీస్ లు శాంతినగర్లో ఆగనున్నాయి, శాంతినగర్ బస్ స్టాప్ ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్ కు వైరా మున్సిపాలిటీ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కు శ్యాంబాబు, వరలక్ష్మి శ్రీ కృతజ్ఞతలు తెలియజేశారు, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య ప్రదాయిని, 20వ వార్డు కౌన్సిలర్ ఉండు వరలక్ష్మి శ్రీ, వైరా 20వ వార్డులో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోభాగంగా, గురువారం బోర్లు మరమ్మత్తు చేయించారు, మురికి కాలువలను శుభ్రం చేసి, తాగునీటి సరఫరా ట్యాంకులలో క్లోరినేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యమే ప్రగతికి సోపానం ఆరోగ్యమే మహాభాగ్యం

**పరిశుభ్రత అందరి బాధ్యత**

**కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి**

*కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*

పారిశుద్ధ్యమే ప్రగతికి సోపానమని కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం కామేపల్లి హరిజన వాడ, గోపాలపురం కాలనీలో డ్రైనేజీలలో పూడికతీత పనులను వారు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పరిశు భ్రత అందరి బాధ్యత అన్నారు. ఆరోగ్య మే మహాభాగ్యం అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని పేర్కొన్నారు. పంచాయితీ సమగ్ర అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మోలిక సదుపాయాల కల్పనకు నిరంతరం సైనికుల పనిచేస్తున్నట్లు తెలిపారు. తమ కృషికి ప్రతి ఒక్కరు సహక రించాలని కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్టు వివరించారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు చేస్తున్న పనుల పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, అజ్మీర్ రవి, జల్లి రాములు, అంగన్వాడీ టీచర్ పిడమర్తి ఉపేంద్రమ్మ, పంచాయతీ సిబ్బంది శీలపాక శేషయ్య, అజ్మీర రమేష్, పెరుగు శ్రీను, అజ్మీర భక్తీయా, కన్నెబోయిన హనుమంతరావు, గ్రామస్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.






## పాత కమలపురం సర్పంచ్ కి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

*కారేపల్లి: మార్చి 12 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పాతకమలపురం సర్పంచ్ తేజవత్ బాబురావు బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. సమాచారం తెలుసుకున్న



వైరా మాజీ ..ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం సర్పంచ్ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ధరవత్ పాండ్య నాయక్ ఇంట్లో స్థానిక నాయకులతో కలసి కాసేపు ముచ్చటించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు చాగంటి కోటయ్య, అజ్మీర వీరన్న, జర్పుల ప్రసాద్, శంకర్, లచ్చిరాం, బాలు, భావ్సింగ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పండితాపురం పశువుల సంత వేలం

**సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ మల్లికార్జున్, కార్యదర్శి శంకర్**

*కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి పంచాయితీ పరిధిలోని పండితాపురం కృష్ణ ప్రసాద్ పశువుల సంత బహిరంగ వేలం ను శుక్రవారం ఉదయం 11 గంటలకు సంత ఆవరణంలో నిర్వహిస్తు న్నట్లు సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి జి. శంకర్ గురువారం తెలిపారు. ఏప్రిల్ 1, 2026 నుండి మార్చి 31, 2027 వరకు సంత నిర్వహణకు గాను వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పిసా చట్టం ప్రకారం పంచాయతీ పరిధిలోని గిరిజనులు మాత్రమే వేలంలో పాల్గొనేందుకు అర్హులన్నారు. వేలంలో పాల్గొనేవారు ధరావత్ సొమ్ము, రిజిస్ట్రేషన్



ఫీజు కింద రూ.30,00,000 తో పాటు సాల్వెన్సీ కింద రూ.5,00,000 డిడి లేదా నగదు రూపం లో పంచాయతీ కార్యదర్శి కొమ్మినేపల్లి పేరుతో డిపాజిట్ గా చెల్లించి పాటలో పాల్గొనాలని కోరారు. పాట పాడేవారు కనిష్టంగా రూ.10, గరిష్టంగా రూ.50 వర కు పాడాలని కోరారు. హెచ్చు పాటదారు డు పాడిన వెంటనే మొత్తం1/3 వంతు పైకంను సాయంత్రం 4 గంటల లోపు చెల్లించాలని కోరారు. మిగిలిన మొత్తం పైకం 9 సమాన వాయిదాలలో 31 డిసెం బర్ 2026 వరకు చెల్లించాలని కోరారు. లేనియెడల హక్కులు రద్దుపరిచి చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.

## వ్యవసాయ పద్ధతులపై రైతులు అవగాహన అలవర్చుకోవాలి

**ఆయిల్ ఫామ్ పంటల సాగు చేపట్టాలి**

**రైతు శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు భాస్కర్, తారా దేవి**

*కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం పాతలింగాల రైతు వేదిక లో వ్యవసాయ సాంకేతిక యాజ మాన్య సంస్థ బిటిటి కన్వీనర్, ఖమ్మం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఆధ్వర్యం లో రైతులకు వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులు, ఆయిల్ ఫామ్ పంటల సాగు విధానం పై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం వ్యవ సాయ అధికారి ఇంటూరి భాస్కర్, కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి. తారా దేవి, ఉద్యాన అధికారి ఆకుల వేణు, రైతులకు నానో టెక్నాలజీ గురించి నానో యూరియా, నానో డిఏపి, అధిక యూ రియా వాడకం వలన కలిగే నష్టాలు, అక్ర మ హెచ్ టిబిటి పత్తి సాగు తో సమస్య లు, ఆయిల్ పామ్ సాగు విధానాలు, ప్రభుత్వ రాయితీలను వివరించారు. ఆత్మ కమిటీ ఖమ్మం డివిజన్ చైర్మన్ దిరిశాల వెంకటేశ్వరరావు, ఉద్యాన అధికారి ఆకుల వేణు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ప్రకృతి వైపరీత్యాల ను తట్టుకునే సామర్థ్యం కలిగినదని, కోతుల బెడద తక్కువగా ఉండే పంటగా కూడా ఇది ప్రసిద్ధి చెందిందని అన్నారు. ఈ పంటకు సరైన మార్కెట్ సౌకర్యం ఉం డటంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. ఆయిల్ పామ్ సాగు విధానాలు, మొక్కల నాటడం, నిర్వహణ, రాయితీల వివరాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ఖమ్మం డివిజన్ దిరిశాల వెంకటేశ్వరరావు, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి ఇం టూరి భాస్కరరావు, ఉద్యానవన శాఖ అధికారి ఏ. వేణు, కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి. తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు బి. జగదీశ్వర్ , బి. భాస్కర్, హార్టికల్చర్ విస్తరణ అధికారి సత్యేంద్ర ,మండల అభ్యుదయ రైతులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి, నూతలపా టి సత్యనారాయణ, ఎడ్లపల్లి శేషగిరిరావు, బైరెడ్డి యుగంధర్ రెడ్డి ,శేఖర్, అల్లరి సం పత్, తుమ్మలపల్లి రాంబాబు, కొనకంచి నాగేశ్వర్ రావు, రాయల కోటయ్య, కిషన్, భూక్యా మోహన్ లాల్, తుమ్మలపల్లి చిన్న వీరయ్య, రాయల విజయ్, చెరుకుమళ్ళ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు ఏం.నరేందర్ రెడ్డిని కలిసిన ఆదివాసి నాయకపోడు నేతలు...



**సత్తుపల్లి మార్చి 12 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ తరఫుననూతనం గా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి నీ రాష్ట్ర ఐ డి సి చైర్మన్ ముప్పా విజయబాబు ఆధ్వర్యంలోమర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర ఆదివాసి నాయకపోడు సంఘ నేతలు. ఆదివాసి నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుల బుచ్చయ్య , జాయింట్ సెక్రెటరీ పూచి గోవర్ధన్ , కల్చరల్ సెక్రెటరీ భోగి వీరస్వామి, రాజ్యసభ సభ్యులు ఏం నరేందర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, నాయక పోడు జాతిని గోండులో కలిపి చూపిస్తున్న సందర్భంగా గోండు జాతి నుంచి వేరుచేసి ప్రత్యేక సీరియల్ నెంబర్ కేటాయించాలని అలాగే రాచకొండ కోటలో సభ ఏర్పాటు చేయుట గురించి మాట్లాడి వినతి పత్రాన్ని అందించడం జరిగిందని ఆ సంఘం జాయింట్ సెక్రటరీ పూచి గోవర్ధన్ తెలిపారు.

## టియుసిఐ రాష్ట్ర తరగతులను జయప్రదం చేయండి

**పెనుబల్లి, మార్చి 12, ప్రభాతవార్త :**
సూర్యాపేటలో కిరాణా మర్చంట్ హాల్లో ఈ నెల 14, 15 తేదీలలో జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని గురువారం మండలకేంద్రమైన పెనుబల్లిలో సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందన్నారు. కార్మికులు తన శ్రమ శక్తిని అమ్ముకొని బతకడానికి కూడా పరిస్థితులను కల్పించకుండా వారు తమ జీతాల కోసం తమ పని పరిస్థితుల మెరుగు కోసం పోరాడి సాధించుకున్న హక్కులన్నింటిని నాలుగు లేబర్ కోడ్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తుందన్నారు. సంఘటిత అసంఘటిత కార్మికులకు జీవన భద్రత ఉద్యోగ భద్రత పని పరిస్థితుల మెరుగుకై భారత దేశంలో 40 కోట్ల కార్మిక వర్గం పోరాడుతుందన్నారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా టియుసిఐ వివిధ రంగాల కార్మికులకు తమ సమస్యల పట్ల హక్కుల పట్ల బాధ్యతల పట్ల అవగాహన కల్పించడానికి రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నాం అన్నారు. తెలంగాణ హాస్పటల్ శానిటేషన్ వర్కర్స్ , కార్మికులలో పని చేస్తూ అనేక హక్కులను పరిరక్షి ంచగలిగాము అనేక అగ్రిమెంట్లు చేసి విజయాలు సాధించాం కార్మికులను సమీకరించి పోరాడుతుందన్నారు. పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలని ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది గంటల పని దినం కావాలని పోరాడి సాధించుకున్న హక్కును నేడు కేంద్రం 12 గంటలకు మార్చడం చేస్తున్నది అన్నారు. పని స్థలాలలో రక్షణకై మోడీ ప్రభుత్వ నాలుగు లేబర్ కోర్సు రద్దు కోసం టియుసిఐ ఉద్యమిస్తున్నది అని పై అన్ని అంశాల పైన విషయాలపైన అవగాహన కల్పించడానికి రాజకీయ చైతన్యం చేయడానికి తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్య కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించి, మరిన్ని కార్మిక పోరాటాలు బలంగా నిర్వహించి పోరాటాలకు కార్మికులను సిద్ధం చేస్తున్నది అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేబర్ కోడ్స్ ను అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాలని టియుసిఐ డిమాండ్ చేస్తున్నది అన్నారు. శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పాపారావు, రమేష్, కళ్యాణ్, రమణ, రాంలి, లక్షి ్మ, నాగమ్మ, సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల పర్యవేక్షణ లేకుండా సిసి రోడ్ల నిర్మాణాలు

### - అంతా మేమే అంటున్న మేస్త్రి, గ్రామ పంచాయితీలో షాడో సర్పంచ్



**కల్లూరు, మార్చి 12, ప్రభాతవార్త:**
కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి గ్రామపంచాయతీకి ఎస్ టి, ఎస్ సి సప్లై నిధులు రూ. 95 లక్షలు రాగా, ఈజీఎస్ 5 లక్షల నిధులు తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగింది. ఈ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ లేకుండా వారి ఇష్టం సారంగా సిసి రోడ్ల నిర్మించడం జరుగుతుంది . వారిపై ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని నిధులు దుర్వినియోగం జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు తెలియజేశారు. ఈ విషయమై కల్లూరు పంచాయతిరాజ్ డీ ఈను వివరణ కోరగా పెద్ద కోరుకోండి సిసి రోడ్డుపై పర్యవేక్షి ంచి ఎటువంటి లోటు పాట్లు ఉన్న రికార్డ్ చేయటం జరగదని వివరించారు.

## రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధిగా "నంబూరి"

**సత్తుపల్లి మార్చి 12 ప్రభాతవార్త :**



రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధిగా ఖమ్మం బిజెపి పార్లమెంటరీ కన్వీనర్, నంబూరి రామలింగేశ్వర రావునీ నియమిస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు గురువారం ఆదేశాలు జారీ చేశారు. నంబూరు రామలింగేశ్వరరావు సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు జిల్లాలో బిజెపి బలోపేతం కోసం గత కొన్ని సంవత్సరాల నుంచి కృషి చేస్తున్నారు. నంబూరు రామలింగేశ్వర పార్టీ కోసం కష్టపడుతున్న తీరును పార్టీఅధిష్టానం వర్గం గుర్తించి ఆయనకు రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 27 మందిని అధికార ప్రతినిధులుగా ఆ పార్టీ రాష్ట్రఅధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు నియమిస్తూ ఇచ్చిన ఆదేశాల్లో నంబూరు రామలింగేశ్వరరావు ఒకరుగా ఉన్నారు. తనను బిజెపిఅధికార ప్రతినిధిగా నియమించినందుకు బిజెపి రాష్ట్ర చీఫ్ ఎన్ రామచంద్రరావుకు, నంబూరు రామలింగేశ్వరరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కల్లూరు ఎస్సైకు సన్మానం

**కల్లూరు, మార్చి 12, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు దోసపాటి సంధ్యారాణి కల్లూరు ఎస్ఐ డి. హరిత ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సముద్రాల పుల్లారావు, లక్షి ్మ, పద్మప్రియ ,దోసపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## అక్రమ మట్టి రవాణాపై ఉక్కుపాదం..

### – సీతారామ కాలువ మార్గంలో ట్రంచ్‌ల తవ్వకం

**ములకలపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:** మండలంలోని మాదారం అటవీ ప్రాంతంలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ మట్టి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. సీతారామ ప్రధాన కాలువ వెంబడి ఉన్న దారిని అక్రమార్కులు మట్టి తరలింపునకు వాడుకుంటున్నారన్న ఫిర్యాదులతో, ఆ మార్గానికి అడ్డంగా ట్రంచ్ (లోతైన కందకం) తవ్వినట్లు ఎస్సై మధు ప్రసాద్ తెలిపారు.

### – సంయుక్త తనిఖీలు – కఠిన నిర్ణయాలు

గత కొంతకాలంగా మాదారం అటవీ ప్రాంతం నుండి భారీగా మట్టి అక్రమంగా బయటకు తరలిపోతోందని అధికారులకు ఆరోపణలు అందాయి. ఈ నేపథ్యంలో ఇరిగేషన్, రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు సమన్వయంతో రంగంలోకి దిగాయి. అక్రమ వాహనాలు కాలువ మార్గంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు వ్యూహాత్మకంగా ఈ కందకాలను తవ్వించారు. ఈ సందర్భంగా ఎస్సై మధు ప్రసాద్ మాట్లాడుతూ.. "ప్రభుత్వ ఆస్తులను, అటవీ వనరులను కాపాడటం అందరి బాధ్యత. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే సహించేది లేదు. నిబంధనలు అతిక్రమించి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు. ప్రస్తుతం అధికారులు తీసుకున్న ఈ చర్యతో అక్రమ రవాణాకు తాత్కాలికంగా బ్రేక్ పడినట్లయింది. నిరంతరం నిఘా కొనసాగిస్తామని అధికారులు స్పష్టం చేశారు.






## ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్..

**సత్తుపల్లి మార్చి 12 ప్రభాతవార్త:**



నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి లోని ప్రభుత్వానికి సంబంధించిన విజయ డైరీ ప్రదేశాన్ని, ప్రభుత్వ ఆస్పటల్ వెనుక ఉన్న ఖాళీ ప్రదేశాన్ని, సెంట్ మేరీస్ హై స్కూల్ పక్కనే ఉన్న ఎన్టీఆర్ కెనాల్ ప్రదేశాన్ని, కోర్టు ప్రాంగణంలోని ప్రదేశాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లు గురువారం స్వయంగా పరిశీలించారు. పట్టణంలోని నిరుపేదలకు ఇల్లు లేక సంవత్సరాలు తరబడి నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దృష్టికి పలుసార్లు తీసుకురావడంతో ఎమ్మెల్యే చూసిన మేరకు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, రెవిన్యూ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధతో గురువారం పై ప్రదేశాలను పరిశీలించారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న విజయ డైరీ దాదాపు నాలుగున్నర ఎకరాల భూమి ఎంతో కాలంగా వృధాగా పడి ఉందని, దీన్ని స్వాధీనం చేసుకొని ఉపయోగం లోకి తేవాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు సూచించారు. అలాగే ప్రభుత్వ ఆస్పటల్ వెనక భాగంలో దాదాపు 20 ఎకరాలు భూమి వివిధ రకాల ఫారెస్టు చెట్లు ఉన్నాయని, ఇట్టి భూమిని కూడా రెవెన్యూ వారు స్వాధీనం తీసుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే సెంట్ మేరీ స్కూల్ సమీపంలోనే బేతుపల్లికాలువ వృధాగా పడి ఉందని ఇట్టి కాలువ కొంత గతంలో సింగరేణి వారు మట్టితో పూడ్చారని, మిగతా కాలవ పూర్చటానికి ఫారెస్ట్ అధికారులు అడ్డు తగులుతున్నారని సబ్ కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకొచ్చారు. పరిశీలించినపై ప్రదేశాలను రెవెన్యూ సిబ్బందితో సమగ్రంగా పరిశీలించి, సరైన వివరాలతో నివేదిక ఇవ్వాలని తహసిల్దార్ కుందూరు లక్షి ్మని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమఆనంద్ బాబు, మున్సిపల్ చైర్పర్సన్ రెహనా కమల్ భాష, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, కౌన్సిలర్ దేవజ్యోతి, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, కంటే నాగలక్షి ్మ, మండల సర్వేయర్ నాగు, అధికారులు ఆనాధికారులు పాల్గొన్నారు.

### - కోర్టు ప్రాంగణాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్..

సత్తుపల్లి ప్రధాన రహదారి పక్కన కొనసాగుతున్న నూతన కోర్టు ప్రాంగణంలోని ఉత్తర దిక్కున ఉన్న కాళీ ప్రదేశాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ లుగురువారం పరిశీలించారు. పై ప్రదేశంలో న్యాయ వాదులువిశ్రాంతి తీసుకోవడానికి, వివిధ రకాల టైపింగు, జిరాక్స్ కాఫీల కోసం, అలాగే కోర్టు పనులు పై వస్తున్న వివిధ రకాలప్రజల కోసం , ఆ ప్రదేశంలో ఉపయోగపడే విధంగా నిర్మాణాలు చేపట్టాలని, ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్కు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల వెంకటేశ్వరావు విజ్ఞప్తి చేశారు. ఈ విషయమై పరిశీలన చేసి నివేదిక పంపాలని తహసిల్దార్ కుందూరు లక్షి ్మ,నీ సబ్ కలెక్టర్అజయ్ యాదవ్ ఆదేశించారు.



# ఆరోగ్యవంతమైన సమాజం రైతులతోనే సాధ్యం

### ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం అధికారి అరుణ కుమారి వెల్లడి

*నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*

ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు రైతులతోనే సాధ్యమని ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం అధికారి అరుణకుమారి వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ వ్యవసాయ విధానంను బట్టి ఆరోగ్యం




ఉంటుందని అన్నారు. రైతాంగం సేంద్రియ వ్యవసాయం పై దృష్టి సారించాలని చెప్పారు. మండలం లోని రైతాంగం వ్యవసాయంలో వచ్చే మార్పులను అమలు చేయటంతో ముందుంటారని చెప్పారు. రైతాంగం విచక్షనారహితంగా మందులు వాడొద్దని చెప్పారు. సేంద్రియ ఎరువులను వినియోగించాలని అన్నారు. వాటి వలన కలిగే ప్రయోజనాలను పొందాలని చెప్పారు. రసాయన ఎరువులు వాడకం వలన కలుషితమైన అహారంను తింటున్నారని అన్నారు. సమాజం లో భద్రత కలిగిన ఆహారంను అందించే ఏకైక వ్యక్తి రైతు అన్నారు. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకుని సేంద్రియ సాగు ను చేపట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం అధికారిణి అరుణజ్యోతి, మండల వ్యవసాయాధికారి యం.రాధ, ఏఈవో లు అవినాష్, అరవింద్, శిరిషా, ఈశ్వరీ, రైతు ప్రతినిధులు చింతనిప్పు సైదులు, బాజా నాగేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, రామకృష్ణ. దుంపల సుధాకర్. దేశబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ చేసిన ఏఎంసీ చైర్మన్ వెన్నపూస

*నేలకొండపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:*

రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని జమా మసీద్ నందు రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన రంజాన్ కిట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెనపూసల సీతారాములు మాట్లాడుతూ అన్ని పండుగలను అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని ప్రభుత్వం కిట్ల ను పంపిణీ చేస్తుందని అన్నారు. పవిత్రమైన రంజాన్ మాసం ను ఘనంగా నిర్వహించుకునేందుకు రంజాన్ ఈద్ ముబారక్ తోపా కిట్ల ను అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని మతాలను ప్రభుత్వం గౌరవిస్తుందని పేర్కొన్నారు. ముస్లింలకు తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలతహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, జీపీవో షేక్. జానిమియా, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న మజీద్ సదర్ ఎండి మహబూబ్ అలీ, ముస్లిం పెద్దలు ఎండి వాజిద్, షేక్. సుభాన్ మియా, ఎండి షాకీర్, పటాన్ పాషా, రసూల్, జమాల్ సాహెబ్, షేక్.మదార్, జానీమియా, షేక్ ఖాజా మియా, షేక్ ఖాసింసాహెబ్, అహ్మద్ పాషా, గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పరిశుభ్రత అందరి బాధ్యత:

### సర్పంచ్ గూడూరు ఉపేందర్.గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి వైపు అడుగులు..

*తిరుమలాయపాలెం, మార్చి 12(ప్రభాత వార్త*




)కాకరవాయి గ్రామంలో అభివృద్ధి ఉరకలు వేస్తుంది. సర్పంచ్, కార్యదర్శి పట్టుదలతో, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజల సహకారంతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు వారు కృషి చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మార్చి 6, 2026 నుండి జూన్ 12, 2026 వరకు"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని ఐదు దశల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతుంది. ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశ్యం, ప్రభుత్వ పథకాలు, సేవలను (ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం, అభివృద్ధి వంటివి) గ్రామ/పట్టణ స్థాయిలో నేరుగా పేదలకు అందించడం, ప్రజా సమస్యలను పరిష్కరించడం కార్యక్రమం ఉద్దేశం. ఇది ఒక దీక్షలా భావించి, పారదర్శకంగా, సమన్వయంతో పనులు చేపట్టాలని అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కాకర వాయి గ్రామంలో శుక్రవారం సర్పంచ్, గూడూరు ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి అంజయ్య నేతృత్వంలో పారిశుద్ధ్య పనులు ప్రారంభి ంచారు. ప్రతి వార్డులోనూ వీధులను శుభ్రం చేయిస్తున్నారు. డ్రైనేజీలో పూడిక తీపించడం వంటి కార్యక్రమాలు కూడా చేపట్టారు. ఇది ఒక దీక్షలా భావించి, పారదర్శకంగా, సమన్వయంతో గ్రామంలో అభివృద్ధి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పడమటి తండా ప్రైమరీ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు వేడుకలు...

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ గుగులోత్ కమల.

*తిరుమలయపాలెం మార్చి 12 (ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలం లోని పడమటి తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఫేర్వెల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గూగులోత్ కమల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రాథమిక పాఠశాల నుంచి హైస్కూల్‌కు అడుగుపెడుతున్న విద్యార్థులు జీవితంలో కొత్త దశలోకి ప్రవేశిస్తున్నారని అన్నారు. చదువును లక్ష ్యంగా తీసుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలని, గురువుల సూచనలు పాటిస్తూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. విద్యే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే గొప్ప ఆయుధమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. అనంతరం విద్యార్థులకు సర్పంచ్ గుగులోత్ కమల రుచికరమైన భోజనం ఏర్పాటు చేసి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సింధు, ఉపాధ్యాయులు ఎస్. అరుణ, పంచాయతీ కార్యదర్శి బి. సంధ్యారాణి, అంగన్వాడీ టీచర్ బి. పద్మ గుగులోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# కొక్కిరేణిలో ఘనంగా కట్ట మైసమ్మ పోతురాజు విగ్రహాల ప్రతిష్ట.

*తిరుమలాయపాలెం, మార్చి12 (ప్రభాత వార్త)*

మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో గురువారం ఘనంగా కట్ట మైసమ్మ పోతురాజు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని పెద్ద చెరువు కట్టపై నూతనంగా గ్రామస్తుల సహకారంతో నిర్మించిన గుడిలో కట్ట మైసమ్మ ఎదురుగా



పోతురాజు విగ్రహాలను వేద పండితుల చేతుల మీదుగా వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల మధ్య గ్రామస్తుల అందరి సమక్షంలో విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్నాటి రాజేంద్రప్రసాద్ కుటుంబ సమేతంగా హాజరై విగ్రహ ప్రతిష్టను తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మల్లెల వెంకటేశ్వర్లు, భాగ్యమ్మ ఎలకొండ సాంబయ్య, పద్మ, గంట కృష్ణ, నిర్మల దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో ఉండాలని గ్రామ ప్రజలందరినీ కట్టమైసమ్మ తల్లి పోతురాజు దీవెనలు ఉండాలని వారు అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్లకొండ నాగేశ్వరరావు, చావా వెంకట్రావు, నంబూరు శేషు, గద్దల నాగేశ్వరరావు ,చావా రాజేష్, సిరి గద్దె ఉపేందర్, గుగ్గిళ్ళ అంబేద్కర్, ఏలూరి వెంకట్రావు, ఉలవ వీరభద్రం, ఎలకొండ బుచ్చయ్య, గద్దల మధు, ఊడుగు ఉపేందర్, గుగ్గిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దుకై పోరాడుదాం ఐఫ్టియు.

### మార్చి16న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి.

*తిరుమలాయపాలెం మార్చి12 (ప్రభాత వార్త)*

దేశంలో నరేంద్ర మోడీ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో ఐ యఫ్ టి యు జిల్లా అధ్యక్షులు షేక్ సుభాహన్ గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోడీ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని, కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తుందనీ భారతదేశ వ్యాప్తంగా శ్రమను నమ్ముకొని జీవిస్తున్న కార్మికుల పొట్ట కొట్టటమే కాకుండా కార్పొరేట్ కంపెనీలు పుట్టగొడుగుల్లాగా పుట్టకొచ్చి కంపెనీలలో కార్మికులను వెట్టిచాకిరి వైపు మళ్ళించే వైపు ఈ చట్టాలు పనిచేస్తాయని అన్నారు. పది గంటల పని చేయించే ప్రమాదం ఉన్నదని కార్మికులకు ఎలాంటి ప్రమాదం భీమా సౌకర్యం లేకుండా వారు చెప్పిందే వేదం లా ఉండబోతుందని ఇది నష్టదాయకమని తక్షణమే నాలుగు లేబర్ కోర్టులను రద్దుచేసి 44 కోడ్ ను అమలులోకి తీసుకురావాలని కోరారు. ఈనెల16వ తారీఖున జిల్లాల వ్యాప్తంగా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం వేలాది మంది కార్మికులతో చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా నాయకులు గౌని మోహన్ రావు తిరుమలాయపాలెం మండల నాయకులు మాగి లక్ష ్మణ్,నాగరాజు, ఉపేందర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల భద్రత డ్రగ్స్‌కి అడ్డుకట్ట

**డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజమే లక్ష్యం**

**తెలంగాణ ఈగల్ ఫోర్స్ టీమ్ డీఎస్పి శివన్ నాయుడు**

**పాల్వంచ డీఎస్పి సతీష్ కుమార్**




బూర్గంపహాడ్, ప్రభాతవార్త:
డ్రగ్స్ రహిత తెలంగాణ సమాజ సమాజమే లక్ష్యంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈగల్ టీం డి.ఎస్.పి శివన్ నాయుడు, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్లు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ కి అడ్డుకట్ట నేను నినాదంతో గురువారం మండల వ్యాప్తంగా బూర్గంపహాడ్, లక్ష్మీపురం ,నాగినేని ప్రోలు, సారపాక గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలలో తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై మేడ ప్రసాద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రగ్స్ దుష్పరిణామాలపై పోస్టర్లు, నినాదాలతో అవగాహన కల్పించి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ, సమావేశాల్లో పాల్గొన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ డ్రగ్స్ సమస్యను అరికట్టడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించడం లేదా వినియోగించడం గమనిస్తే వెంటనే 1908 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్ వ్యసనానికి గురైన వారికి సహాయం చికిత్స చేయించుకునేలా అవగాహన కల్పించాలని అన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు డ్రగ్స్ రహిత సమాజాన్ని అందించాల్సిన బాధ్యత అందరిదని పేర్కొన్నారు. డ్రగ్స్ తీసుకున్న వ్యాపారం చేసిన కఠినమైన చట్టాలు కఠినంగా ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కేఆర్ కే ప్రసాద్, ఎంఈఓ ఎదుసింహ రాజు, బూర్గంపహాడ్ ఎస్ఐ మేడాప్రసాద్, ఈగల్ ఫోర్స్ ఎస్సై కుమార్ స్వామి, బూర్గంపహాడ్ అదనపు ఎస్సై దేవ్ సింగ్, పాల్వంచ ఫారెస్ట్ రేంజ్ డీఆర్వో క్రాంతి కుమార్, బూర్గంపహాడ్ బాయ్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్, గురుకుల పాఠశాల-కళాశాల లక్ష్మీపురం ప్రిన్సిపాల్, శ్రీనివాస విద్యానికేతన్ ప్రిన్సిపాల్, జడ్‌పిహెచ్ఎస్ సారపాక ప్రిన్సిపాల్, బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న, సారపాక ఉపసర్పంచ్ కన్నెదారిరమేష్, నాగినేనిప్రోలు ఉపసర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, సారపాక పంచాయతీ ఈవో మహేష్, నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఇంగువ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆటో యూనియన్ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మోడల్ కాలనీ గా వెలుగుమట్లను తీర్చిదిద్దుతాం...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు..**

**ఉగాది లోపు విద్యుత్ సరఫరా పనులు పూర్తి..**

**పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా చర్యలు..**

**వెలుగుమట్ల భూదాన్ భూములలో 38 ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం
తెలంగాణ రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా వెలుగుమట్లను తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం వెలుగుమట్ల భూదాన్ భూములలో 38 ఇండ్ల నిర్మాణ పనులకు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ పేదరికం ఆసరా చేసుకొని ధనార్జన కోసం దళారులను అడ్డుపెట్టి ఇతర జిల్లా, రాష్ట్రాల వారిని రెచ్చగొట్టి ఫేక్ డాక్యుమెంట్ లతో భూమి పేదలకు మోసపూరితంగా అప్పగించారని తెలిపారు. 1953 లో ఆసామి 31 ఎకరాల 7 గుంటల భూమి దానం చేశారని తెలిపారు.గత 8 సంవత్సరాల కాలంలో అనేక సమస్యలు పేదలు ఎదుర్కొన్నారని, త్రాగునీటి, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పన లేకుండా బాధలు పడ్డారని తెలిపారు. కరెంట్, మంచి నీరు ప్రతి అంశానికి డబ్బులు డిమాండ్ చేస్తూ మాఫియా నడిపించారని మంత్రి తెలిపారు. పేదలను దిన దిన గండం నుంచి కాపాడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కఠినంగా వ్యవహరించిందని అన్నారు. భూదాన్ భూములు ఆక్రమించుకోవాలని సిసిఎల్‌ఏ ఇచ్చిన ఆదేశాల ప్రకారం కూల్చివేతలు జరిగాయని అన్నారు. మోడల్ కాలనీగా వెలుగు మట్లను తీర్చి దిద్దుతామని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన తల్లి సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9 నాటికి కాలనీ పూర్తి చేస్తామని తెలిపారు. పేదలకు పంచిన తర్వాత మిగిలిన భూమిలో స్కూల్, కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిరుపేదలకు సున్నా వడ్డీతో రుణాలు అందిస్తామని తెలిపారు. పేదలకు ఇంటి నిర్మాణంలో హౌసింగ్ శాఖ సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. వెలుగుమట్ల లేఔట్ లో కరెంటు పోల్స్, విద్యుత్ సరఫరా పనులు యుద్ధ ప్రాతిపదికన ఉగాది లోపు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి పైప్ లైన్ పనులు చేపట్టాలన్నారు. దళారులకు ఎవరు ఎంత డబ్బులు ఇచ్చారు వివరాలు పోలీసు అధికారులకు అందించాలని అన్నారు. ప్రజలను మోసం చేసిన ఎవరిని విడిచి పెట్టే సమస్య లేదని కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, హౌజింగ్ పిడి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అండ...

**27 మంది మావోయిస్టు సభ్యులకు చెక్కులు పంపిణీలో**

**పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, మార్చి 12
ప్రభాతవార్త:
లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తూ ఇటీవల కాలంలో జిల్లా పోలీసులు ఎదుట లొంగిపోయిన 27 మంది సభ్యులకు 62,50,000 నగదు రివార్డును చెక్కుల రూపంలో జిల్లా ఎస్పీ గురువారం ఓఎస్డి కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తూ లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదును వారి పునరావాసం కోసం అందజేయడం జరిగిందని చెప్పారు. కాలం చెల్లని సిద్ధాంతాలతో స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ నాయకులు అమాయకులైన ఆదివాసీలను బలవంతంగా తమ పార్టీలోకి చేర్చుకొని వారి చేత చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయించారని లొంగిపోయిన నిషిద్ధ సిపిఐ మావోయిస్టు పార్టీ సభ్యులకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ ఆర్ ఐ ఆపరేషన్స్ రవి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిజమైన భూదాన్ బాధితులకు తీవ్ర అన్యాయం




**పైరవీ కారులకు పట్టాలు ఇచ్చారు**

**రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి**

**అక్రమాలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**విలేకరుల సమావేశంలో వెలుగుమట్ల భూదాన్ బాధితులు**

ఖమ్మం మార్చి 12, ప్రభాతవార్త
ఖమ్మం వెలుగుమట్లలో నిజమైన భూదాన్ బాధితులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా, కొంతమంది అనర్హులకు, అక్రమార్కులకు, పైరవీకారులకు పట్టాలు పంపిణీ చేశారని, అసలైన బాధితులకు తీవ్ర అన్యాయం జరిగిందని భూదాన్ భూముల బాధితులు పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో భూదాన్ బాధితులు సత్య నారాయణరెడ్డి, నరగాని కోటేశ్వరరావు, రవి, సీతా రాములు, కళ్యాణి, కవిత, జయమ్మ లు మాట్లాడుతూ... 8 సంవత్సరాలుగా తాము వెలుగుమట్ల భూదాన్ భూములలో గుడిసెలు వేసుకుని, ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని, కొందరు వ్యక్తులు తమ వద్ద డబ్బులు వసూలు చేసి ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు హడావుడిగా, సక్రమంగా సర్వే చేయకుండా అసలైన లబ్ధిదారులను గుర్తించకుండా, కాలనీకి చెందని వారికి పట్టాలి ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు..? ఎటువంటి సౌకర్యాలు లేకపోయినా రాత్రింబవళ్లు చీకట్లో ఉండి పాములు, తేళ్ల మధ్య నివాసం గడిపి, నీళ్ల లేక, కరెంటు లేక అనేక ఇబ్బందులు పడ్డ తమలాంటి కుటుంబాలను గుర్తించకుండా అనర్హులను ఎలా ఎంపిక చేస్తారని నిలదీశారు. సర్వం కూలిపోయి రోడ్డు పాలైన తమలాంటి వారికి అన్యాయం చేయటం సరైనది కాదన్నారు. మరొక్కసారి రీ సర్వే నిర్వహించి నిజమైన లబ్ధిదారులను గుర్తించి తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిరికొండ కల్యాణి, గాదె భాగ్యలక్ష్మి, పసుమర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పాత కమలాపురం సర్పంచ్ మృతి

కారేపల్లి మార్చి 12 ప్రభాతవార్త

సింగరేణి మండలం,పాత కమలాపురం గ్రామ సర్పంచ్ తేజావత్ బాబురావు గుండెపోటుకు గురై ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. సర్పంచిగా ఎన్నికైన రెండు నెలల వ్యవధిలోనే మరణించడంతో గ్రామపంచాయతీలో విషాదం నెలకొంది. ఇంటి దగ్గరే



సర్పంచ్ బాబురావు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో. కుటుంబ సభ్యులు వెంటనే మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందించి నప్పటికీ ఆరోగ్య పరిస్థితి విషమించి బాబురావు మరణించాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా ఎన్నికైన కొన్ని నెలల్లోనే గ్రామ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని స్థానికులంటున్నారు. సర్పంచ్ మృతి వార్తతో పాత కమలాపురం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. సర్పంచి మృతి పట్ల నివాళులర్పించిన వారిలో మండల రైతుబంధు మాజీ చైర్మన్ గుగులోతు శ్రీను నాయక్ మల్లెల నాగేశ్వరరావు ఇమ్మడి తిరుపతిరావు బానోతు రామ్మూర్తి నాయక్ సర్పంచ్ వడ్డే సులోచన రంగారావు.ఉప సర్పంచ్ దుధిపాళ్ళ భాస్కర్ రావు. ఆవుల సాగర్.పప్పుల నిర్మల.చాందిని.తోటకూర వెంకయ్య.కట్ల శ్రీనివాసరావు.వడ్డే అనంతయ్య.మాజీ ఎంపీటీసీ పాండ్య నాయక్.తదితరులు పాల్గొన్నారు

## మూడు పరీక్ష కేంద్రాలు 610 మంది విద్యార్థులు

**పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి**

**ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చి!డౌన్లోడ్ హాల్ టికెట్లకు అనుమతిఎంఈఓ జయరాజ్**

కారేపల్లి, మార్చి 12 : ప్రభాతవార్త

సింగరేణి మండలం లో పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మూడు పరీక్షా కేంద్రాల ద్వారా 610 మంది విద్యార్థులు హాజరవుతారని ఈనెల 14 నుంచి జరగనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు సింగరేణి మండల విద్యాశాఖ అధికారి జయరాజు తెలిపారు. సింగరేణి మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం ఎంఈఓ విలేకరులతో మాట్లాడుతూ ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిఓ, 9మంది ఇన్విజిలేటర్లు పరీక్ష నిర్వహణ విధులలో ఉంటారని తెలిపారు. అదేవిధంగా మూడు సిట్టింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన, నెట్లో డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లు కలిగి ఉన్న అనుమతి



ఇస్తామన్నారు. ప్రతి సెంటర్లో మొబైల్ క్లాక్ రూమ్ ఏర్పాటు చేశామని పరీక్ష నిర్వహణ సిబ్బంది, విద్యార్థులు సెల్ ఫోన్లు, ఇతరత్రా ఎలక్ట్రానిక్ వస్తువులను అక్కడ భద్ర పరుచుకోవాలన్నారు.అన్ని పరీక్ష కేంద్రాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసి వేయాలన్నారు. ప్రతి కేంద్రంలో హెల్త్ సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు వివరించారు. దీంతోపాటు విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని రకాల సౌకర్యాలను, సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. దూర ప్రాంతం నుండి పరీక్ష కేంద్రాలకు వచ్చే విద్యార్థుల కొరకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయడమైనదన్నారు. 3 పరీక్ష కేంద్రాలలో 610 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కారేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది, కారేపల్లి తెలంగాణ మోడల్ పాఠశాలలో 210 మంది, కోమట్ల గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(సి.సెంటర్)లో 200 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు చెప్పారు. పరీక్షలు సజావుగా సాగేందుకుసంబంధిత అన్ని శాఖల సిబ్బంది సహకరించాలని మండల విద్యాశాఖ అధికారి కోరారు.

# విద్యార్థుల భవిష్యత్తు బాటకు తొలి మెట్టు పదవ తరగతి.

**పట్టుదలతో చదివి పాఠశాలను..ఆదర్శంగా నిలపాలి.**

**పదో తరగతి విద్యార్థులకు..తొమ్మిదోవ తరగతి విద్యార్థుల వీడ్కోలు**

**సమా వేశం మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి.**

ఏన్కూరు,మార్చి 12, ప్రభాతవార్త :

విద్యార్థుల భవిష్యత్తు..బాటకు తొలి మెట్టు పదో తరగతి అని మండల వి ద్యాశాఖ అధికారి నాగిరెడ్డి అన్నారు.పదేళ్ల పాఠశాల ప్రయాణం..వెలకట్ట లే ని స్నేహాలు..కన్నతండ్రిలా విద్యాబుద్ధుడు నేర్పిన గురువులు..ఇవన్నీ ఒకే ఎ త్తైతే..ఇప్పుడు ఆ గడప దాటి వెళుతున్నామన్న బాధ మరో ఎత్తు..మండల కేంద్రమైన ఏన్కూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తర గతి విద్యార్థులు..పదో తరగతి విద్యార్థులకు..పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు వాసవి దేవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవ లం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికగా మారింది.ఈ వీడ్కోలు సమావే శానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి హాజరై మాట్లా డుతూ..విద్యార్థులు..ఉపాధ్యాయులు నిర్దేశించినటువంటి మార్గదర్శకాలను చక్కగా పాటించాలని..లక్ష్యాలు సాధించే విధంగా శ్రమించాలని ఆయన తెలి పారు.తరగతి గదిలో బోధించిన విషయాలు విద్యార్థుల జీవితాలపై చాలా ప్ర భావం చూపుతుందని ఆయన అన్నారు.పదో తరగతిలో అత్యుత్తమ ఫలి తాలను సాధించి విద్యార్థి జీవితంలో పొందేటటువంటి మొట్టమొదటి పట్టా ను చాలా ప్రశంసనీయంగా చూసుకోవాలని ఆయన సూచించారు.తల్లిదం డ్రులు నిర్దేశించినటువంటి ఆశయాలను సరియైన క్రమంలో పయనించి వాటి ని సాధించే దిశగా ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు.ఎంతో మంది మ హానుభావులు వారి ఉపాధ్యాయుల మార్గాలను పాటించి..అవలంబించి విధానాలను చాలా బాగా అమలు పరిచి ఉత్తమంగా ఉండాలని ఆయన అ న్నారు.పాఠశాలలో చదువుకున్న రోజులు చాలా మధుర జ్ఞాపకాలను మిగు లు స్తాయని అన్నారు.పరీక్షలు అంటే భయపడవద్దని..భయం వీడితోనే జ యం కలుగుతుందన్నారు.అందుకని ప్రతి ఒక్క విద్యార్థిని..విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో ఉండి మహత్తర కార్యాలు సాధించాలన్నారు.విద్యార్థులు ఉన్న త లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసవిదేవి.కష్టపడి చదివి పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పా ఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వాసవి దేవి అన్నారు.పరీక్ష ల్లో అక్షర దోషాలు లేకుండా అందంగా రాయాలని పరీక్షలో మేలకువలనను విద్యార్థులకు ఆమె తెలియజేశారు.కార్పొరేట్ పాఠశాలల కన్నా.. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఆలోచన శక్తి.. సృజనాత్మక శక్తి..అధి కంగా ఉంటుందని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు కలెక్టర్లుగా..డాక్టర్లుగా..ఇంజనీర్లుగా ఉన్నత స్థితిలో ఉన్నారని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆటపాటలతో పలువురిని ఆలరించాయి.పదో తరగతి విద్యార్థులు తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వే గాలకు లోనయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో గడి పిన ప్రతి క్షణం విద్యార్థుల కళ్ల ముందు కదలాడాయి.తమను తీర్చిదిద్దన ఉ పాధ్యాయుల పాదాలకు నమస్కరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతు న్నప్పుడు పలువురి కళ్లు చెమర్చాయి.ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలు త మ జీవితాలకు వెలుగునిస్తాయంటూ విద్యార్థులు ఉద్వేగంగా ప్రసంగించా రు.తరగతి గదిలో సందడి..ఆట స్థలంలో కేరింతలు..భోజనాలు పంచుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు కౌగిలించుకుని వీడుకోలు చెప్పు కున్నారు.రేపు పాఠశాల గంట మోగితే తాము ఇక్కడ ఉండమన్న ఆలోచన వారిని కలిచి వేసింది.అయితే తమ సీనియర్లు భవిష్యత్తు బంగారు మయం గా ఉండాలని 9వ తరగతి విద్యార్థులు ఆకాంక్షి ంచి వారిని సాగినంపారు.వీ డ్కోలు అంటే విడిపోవడం కాదు..కొత్త శిఖరాలను అధిరోహించేందుకు చేసే మరో ప్రయాణం అని ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించి అభినంద నలు..శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు రాఘవరావు,శ్రీధర్, కస్తూరి,విజయలక్ష్మి, పుల్లయ్య,శంకర్ రావు,వర్జిని యా భీమ్ సింగ్,నరసింహారావు,హత్తి రామ్,రాంబాబు,కమల సులోచన,చం ద్ర ప్రకాష్,శ్రీరామ్ మూర్తి, ఇక్బాల్,సిఆర్ పి లచ్చిరాం కృష్ణ ప్రసాద్,తదితరు లు పాల్గొన్నారు.





## సర్పంచుకు నివాళులర్పించిన మాజీ చైర్మన్

కారేపల్లి మార్చి12 ప్రభాతవార్త

సింగరే మండలం పాతకమలాపురం సర్పంచ్ బాబూరావు గుండెపోటుతో బుధవారం మృతిచెందగా గురువారం రాష్ట మార్క్ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ కాంగ్రెస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ.. నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన బాబూరావు అకాల మరణం దురదృష్టకరమని అన్నారు.సర్పంచ్ కుటుంబానికి రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అండగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు.మల్లెల నాగేశ్వరావు.గూగులోతు శ్రీను.సర్పంచ్ వడ్డే సులోచన రంగారావు.ఉప సర్పంచ్ దుధిపాళ్ళ భాస్కర్ రావు.ఆవుల సాగర్.పప్పుల నిర్మల.చాందిని. తోటకూర వెంకయ్య.కట్ల శ్రీనివాసరావు.వడ్డే అనంతయ్య.మాజీ ఎంపీటీసీ పాండ్య నాయక్.తదితరులు పాల్గొన్నారు



## సర్పంచ్ అంతిమయాత్రలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే

**బాధిత కుటుంబానికి 50, వేలు ఆర్థిక సహాయం**

కారేపల్లి మార్చ్ 12 ప్రభాతవార్త

సింగరేణి మండలం పాత కమలాపురం గ్రామ సర్పంచ్ తేజావత్ బాబురావు గుండెపోటుతో మృతి చెందగా గురువారం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ పాడే మోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చే కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనతి కాలంలోని గ్రామపంచాయతీ లో మంచి పేరు తెచ్చుకొని ఇటీవల జరిగిన సర్పంచుల ఎన్నికల్లో విజయం సాధించాడని కొనియాడారు. ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా ఉంటూ ఈ ప్రాంతంలో పార్టీ ఉన్నతకి పాటు పడిన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు మాజీ చైర్మన్ గుగులోతు శ్రీను నాయక్ మల్లెల నాగేశ్వరరావు ఇమ్మడి తిరుపతిరావు పెదపోయిన ఉమా శంకర్ బానోతు రామ్మూర్తి నాయక్ దుగ్గిని శ్రీనివాసరావు సర్పంచ్ వడ్డే సులోచన రంగారావు.ఉప సర్పంచ్ దుధిపాళ్ళ భాస్కర్ రావు. ఆవుల సాగర్.పప్పుల నిర్మల.చాందిని.తోటకూర వెంకయ్య.కట్ల శ్రీనివాసరావు.వడ్డే అనంతయ్య.మాజీ ఎంపీటీసీ పాండ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వంట గ్యాస్ ను ప్రజలకు అందుబాటులో ఉంచాలి

## సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్

**నేలకొండపల్లి, మార్చి 12ప్రభాతవార్త:**

వంట గ్యాస్ ను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నేలకొండపల్లి నందు మండల సిపిఎం పార్టీ కమిటీ సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయం నందు పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత పేరుతో ప్రభుత్వం



వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లో వంటగ్యాస్ సకాలంలో అందక విద్యార్థులకు అవసరమైన భోజన ఏర్పాట్లను తయారు చేయడంలో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యా సంవత్సరం చివరి దశలో పరీక్షల సమయంలో వంటలు సకాలంలో తయారు కాక విద్యార్థులతోపాటు నిర్వాహకులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి మూడు ఏళ్ల గడుస్తున్న ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని లేనియెడల రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరిని సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలకు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే.వి. రామిరెడ్డి, నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, బెల్లం లక్ష్మి, ఇంటూరి అశోక్, దండా సూర్యనారాయణ, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, పెద్దిరాజు నరసయ్య, బలుసు ప్రమీల, బొడ్డు మధు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా పరిశీలించిన గోవింద్రాల సర్పంచ్

**కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం గోవింద్రాల బంజర ప్రభుత్వ ప్రాథమిక, గోవింద్రాల ఉన్నత పాఠశాలను సర్పంచ్ బానోత్ కమలా దేవయ్య, ఉప సర్పంచ్ ఆలోత్ తారా శివ గురువారం ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సర్పంచ్ కమలా దేవయ్య, ఉప సర్పంచ్ తారా శివ, పాలకవర్గ సభ్యులు మధ్యాహ్న భోజనంచేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన నాణ్యతను వారు పరిశీలించారు. భోజనం లో డైట్ మెనూ సక్రమంగా అమలు అవు తుందా లేదా అనే విషయంపై విద్యార్థు లు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకు న్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకా హార భోజనం అందించడంతో పాటు ప్ర భుత్వం సూచించిన డైట్ మెనూను ఖచ్చి తంగా పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సురేష్, భార్గవిరాణి, నాయకు లు బి.లక్ష్మీ నారాయణ, సంతోష్, మోహా న్, సుమన్, ప్రసాద్, సైదులు, బావు సింగ్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి జిల్లా నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్ రాజీనామా

## మండల పార్టీ అధ్యక్షుడు వైఖరికి నిరసనగా గుడ్ బై

**కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామాని కి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్ కాంగ్రెస్ పార్టీకి గురువారం రాజీనామా చేశారు. మండల కేంద్రమైన కామేపల్లి లో మాజీ ఉప సర్పంచ్ రాయల లక్ష్మయ్య నివాస గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేంద్ర కుమార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తు న్నట్లు ప్రకటించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి అనుసరిస్తున్న ఒంటెద్దు పోకడలకు నిర సనగా కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తు న్నట్టు వెల్లడించారు. గత 40 ఏళ్లుగా కాం గ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నా మని ప్రత్యర్థి పార్టీల దాడులకు భయపడ కుండా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుప డుతూ మెజార్టీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఎంపీటీసీ లను గెలిపిస్తూ వస్తు న్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృ ద్ధి కోసం నిరంతరం పాటుపడే నాయకు లు, కార్యకర్తలకు మంత్రి పొంగులేటి శ్రీని వాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య మండల



పర్యటనల వివరాలు, కాం గ్రెస్ పార్టీ కార్యక్రమాలు ఇతర విషయాల సమాచారం తెలియజేయకుండా ఇస్తారా జ్యంగా వ్యవహరిస్తున్నాడని అందుకే తాను కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో ఉండలేక పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. ప్రజా సమస్యలను మహబూ బాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బల రాం నాయక్ దృష్టికి తీసుకు వెళ్లేందుకు పలుమార్లు ప్రయత్నించిన కనీసం ఆయ న ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు ఎమ్మెల్యే కోరం కనకయ్య విజ్ఞప్తి మేరకు ఎన్నికలకు ముందు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పార్టీ బలోపేతానికి, ఎన్నిక ల్లో విజయ సాధనకు అహర్నిశలు శ్రమించడం జరిగిందని, ఊటుకూరు నుండే ఎన్నికల సమర శంఖారావం పూరించి విజయం సాధించడం జరి గిందని తెలిపారు. శుక్రవారం మండలం లో ముఖ్యంగా తన స్వగ్రామమైన ఊ ట్కూర్ లో రోడ్డు శంకుస్థాపనకు విచ్చేస్తు న్న మంత్రి, ఎమ్మెల్యే సమాచారం కూడా తనకు తెలియజేయకపోవడంతో పార్టీకి కనువిప్పు కోసం రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. రూ.కోటి 80 లక్షలతో నిర్మించ నున్న రోడ్డు మంజూరు కోసం కృషి చేసిన తనకు కనీస సమాచారం మండల పార్టీ అధ్యక్షులు ఇవ్వకపోవడాన్ని ఆయన తీ వ్రంగా నిరసించారు. కాగా ఏపూరి మహేం ద్ర కుమార్ బాటలోనే మరికొందరు నాయ కులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు ప యనించే అవకాశాలు ఉన్నట్లు తెలు స్తుంది. దీంతో కాంగ్రెస్ పార్టీకి పలు గ్రామా ల్లో నష్టం సంభవించే ప్రమాదం పొంచి ఉందని తెలుస్తుంది. ఏది ఏమైనా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే కోరం కనకయ్య మండల విస్తృత పర్యటనకు ఒకరోజు ముందుగానే ఏపూరి మహేంద్ర కుమార్ రాజీనామా చేయటం సర్వత్ర చర్చనీయాంశం అవుతుంది.

# అగ్ని ప్రమాదల ను అవగహనతో నివారించ వచ్చు

**వైరా టౌన్ మార్చి 12 (ప్రభాతవార్త)**

రాబోవు వేసవి కాలం లో అగ్ని హెచ్ ప్రమాదాలు ఎక్కువ గా జరిగే అవకాశం ఉంటుంది, వీటిని అవగాహన తో అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చు అని వైరా మం విద్యాధి కారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వైరా అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన కల్పించాడా నికి ప్రత్యేక అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు, గ్యాస్ సిలిండర్ నుండి గ్యాస్ లీక్ అయినప్పుడు అగ్ని ప్రమాదం ఏర్పడితే ఆ సిలిండర్ నుండి ఎలా గ్యాస్ ఆపాలో రెగ్యులేటర్, పైపు ఎలా నిర్వహించు కోవాలో విద్యార్థులకు చూపించారు అత్యవసరమైతే ఫైర్ డిపార్ట్ మెంట్ కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అధికారులు పాల్గొన్నారు.



# రామకృష్ణాపురంలో గంగమ్మ దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

**పూజలు నిర్వహించిన యాదవులు, గ్రామస్తులు వితరణ అందించిన సర్పంచ్ దంపతులకు ఘన సన్మానం**

**స్థలదాతను సత్కరించి దాతృత్వాన్ని కొనియాడిన యాదవులు, గ్రామస్తులు**

**కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న యాదవుల కులదైవమైన గంగమ్మ దేవా లయం నిర్మాణానికి గురువారం సాంప్ర దాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో శంకుస్థాపన చేశారు. యాదవులు, గ్రామస్తులు ఈ సంద ర్భంగా పూజలు నిర్వహించారు. యాదవు లు గ్రామ పెద్దలు, స్థానికుల సహకారంతో వైభవంగా శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని రామ





క్రిష్టాపురం గ్రామంలో యాదవ్ కులస్తుల ఆరాధ దైవం గంగమ్మ దేవాలయ నిర్మా ణానికి గురువారం కులస్తులు ఉమ్మడి సహకారంతో గ్రామ పెద్దల అండదండల తో అంగరంగ వైభవంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిం చారు. దేవాలయం నిర్మాణానికి అవసరమైన విలువైన స్థలా న్ని అదే గ్రామానికి చెందిన తాటిపల్లి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమా రులు తాటిపల్లి నరసింహారావు, తాటిప ల్లి వెంకటేశ్వర్లు వితరణగా ఇవ్వడంతో ఈ సందర్భంగా యాదవ్ కులస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారిని శాలువతో ఘనంగా సత్కరించారు. పంచాయతీ ఎన్ని కల్లో తమకు మద్దతుగా నిలిస్తే యాదవ్ కులస్తుల కులదైవం గంగమ్మ దేవాల యం నిర్మించేందుకు తాను రూ.2 లక్షలు వితరణగా అందజేస్తానని మాట ఇచ్చి గెలిచిన సందర్భంగా సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న ఇచ్చిన మాట ప్రకారం 2లక్ష లు వితరణగా అందజేశారు. వారిని కూ డా యాదవ్ కులస్తులు శాలువతో సత్క రించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ దేవాల యం నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తమకు సహకరించాలని కోరారు. తమ కుల దైవం గంగమ్మ దేవాలయం నిర్మాణానికి సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర ద్వాలి చ్ని, ఉప సర్పంచ్ అజ్మీర బన్సీ లాల్, గ్రామ పెద్దలు బాగం రంగారావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సూదనపు కోట య్య, యాదవ సంఘ ప్రతినిధులు వరకా ల సర్వయ్య, వీరబోయిన నాగేశ్వ రరావు, పెరుగు సైదులు, పెరుగు మల్లయ్య, వీర బోయిన మాదారు, మాజీ సర్పంచ్ జర్పుల రామారావు, వార్డ్ మెంబర్ ఆంగోత్ రమే ష్, వివిధ పార్టీల నాయకులు, యాదవ్ కులస్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు కామేపల్లి మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**విస్తృత పర్యట విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు**

**గింజల నరసింహారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు**

**కామేపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం విస్తృతంగా పర్యటిస్తారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి గురువారం తెలిపారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి తో కలిసి మంత్రి శ్రీనివాస్ రెడ్డి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుడతా రని తెలిపారు. ఉదయం 11 గంటలకు పండితాపురం గ్రామ బస్టాండ్ సెంటర్ లో స్వాగత కార్యక్రమం తర్వాత నేరుగా జాస్తిపల్లి గ్రామంలో 11.10 గంటలకు బీటీ రోడ్డు శంకుస్థాపన అనంతరం 11.30 గంటలకు ముచ్చర్ల గ్రామంలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు ప్రారంభోత్సవ కార్యక్ర మం, లాల్యతండా లో మధ్యాహ్నం 12 గం టలకు బీటీ రోడ్ శంకుస్థాపన, ఊట్కూరు గ్రామంలో 12.20 గంటలకు బీటీరోడ్డుకు శంకుస్థాపన, తాళ్ల గూడెం గ్రామంలో 12.40 గంటలకు బీటీ రోడ్డు శంకుస్థాప, పింజరమడుగు గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రారంభోత్సవం చేస్తారని తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ బానోతు జ్యోతి కొండకు ఘన సన్మానం..

**బోనకల్, ప్రభాతవార్త :** గ్రామ అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి. కొండను స్థానిక చర్చ్ పాస్టర్లు బుధవారం ఘనంగా సన్మానించారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చూపుతున్న చొరవను అభినందిస్తూ పాస్టర్లు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్లు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పారిశుద్ధం, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో సర్పంచ్ బానోతు జ్యోతి కొండ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. సన్మానానికి స్పందించిన సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారంతో మరింతగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్లు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## నేత్రదానం చేసి ధన్యజీవి అయిన సీతారాములు



**బోనకల్, ప్రభాతవార్త :** నేత్రదానం చేయడం ద్వారా ఆవుల సీతారాములు ధన్యజీవిగా నిలిచిపోయారని ఖమ్మం నేత్రనిధి బాధ్యులు, టెక్నీషియన్ ఎం.నాగేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో నేత్రదానం చేసిన సిపిఎం సీనియర్ నాయకులు ఆవుల సీతారాములు కుటుంబ సభ్యులకు గురువారం సర్టిఫికెట్, మెమెంటోలను ఉపసర్పంచ్, పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు బహూకరించారు. పల్లా కొండలరావు మాట్లాడుతూ నేత్రదానం చెసిన సీతారాములు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. నేత్రదానంలో చొప్పకట్లపాలెం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉండడం గర్వకారణం అన్నారు. రక్తదానంలోనూ గ్రామంలో యువత ముందున్నారని, అవయవదానంపై కూడా అవగాహన పెంచేందుకు పల్లెప్రపంచం ఫౌండేషన్ తరపున అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బూసి వెంకటేశ్వర్లు, సిపిఎం గ్రామ కన్వీనర్ చలమల అజెయ్ కుమార్, ఆవుల సీతారాములు కుటుంబ సభ్యులు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, ఉపేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్ కళాశాల ప్రిన్సిపాల్ ,వార్డెన్ దేవదాస్ ను ఆదేశించారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని కృష్ణ సాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం తహసిల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో పలు రికార్డులను పరిశీలించారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు గురువారంతో ముగిసిన అనంతరం విద్యార్థులను కళాశాలలో అందుతున్న ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు మంచిగా రాశారా అని కళాశాలకు జిల్లా స్థాయిలో మంచి పేరు తెచ్చే విధంగా మార్కులు సాధించాలని అన్నారు. అనంతరం మధ్యాహ్నం విద్యార్థులు తో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ సాగర్ ఉపసర్పంచ్ మోహన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నాగిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారీ ఇనుప ఛానల్ మాయం...?

**కల్లూరు, మార్చి 12, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో ఉంచిన డోజర్ బ్లేడ్‌కు ఉపయోగించే భారీ ఇనుప ఛానల్ మాయం కావడం కలకలం రేపుతోంది. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురు కలిసి ఎత్తాల్సినంత బరువైన ఈ ఛానల్‌ను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు సమాచారం. మున్సిపాలిటీ ఆవరణలోనే ఇలా విలువైన సామగ్రి మాయం కావడం పట్ల స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై మున్సిపల్ అధికారులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ సంఘటన ఎలా జరిగింది..? ఎవరు తీసుకెళ్లారు..? అనే విషయాలపై విచారణ కొనసాగుతోంది. మున్సిపాలిటీ ఆస్తుల భద్రతపై అధికారులు మరింత జాగ్రత్తలు తీసుకోవాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



## విద్యార్థులు భవిష్యత్తు కోల్పోవద్దు

**- చెడు వ్యసనాలను విడనాడాలి**

**- అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి**



**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 12:** ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా సమాజాన్ని మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడాలనే లక్ష్యంతో ఈగల్ ఫోర్స్ తెలంగాణ సహకారంతో అశ్వాపురం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీ కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామాల్లో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు ప్రజల్లో చైతన్యం కల్పించడం, ముఖ్యంగా యువతను ఈ దుష్ప్రభావాల నుంచి దూరంగా ఉంచడం ప్రధాన ఉద్దేశంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నార్కోటిక్ డీఎస్పీ బి. రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాదక ద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకర వ్యసనమని, సమాజం మొత్తం అప్రమత్తంగా ఉండి ఈ వ్యసనాన్ని అరికట్టాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. డ్రగ్స్ వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు కుటుంబాలు, సమాజం తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు గమనిస్తూ, అనుమానాస్పద పరిస్థితులు కనిపిస్తే వెంటనే స్పందించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం, విక్రయాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, విద్యార్థులు చెడు వ్యసనాలకు లోనే తమ బంగారు భవిష్యత్తు ను కోల్పోవద్దని విద్యార్థులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని, డ్రగ్స్ వ్యాపారాన్ని పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. యువత తప్పుదోవ పట్టకుండా క్రీడలు, విద్య మరియు సానుకూల కార్యకలాపాల వైపు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రామచంద్ర రెడ్డి, గ్రామ సర్పంచ్ ముచ్చు నర్సింహారావు, ఉప సర్పంచ్ గాడిద ముఫీ, పంచాయతీ కార్యదర్శి జ్యోతి రెడ్డి, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా తీర్మానం చేశారు.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన లయన్స్ క్లబ్ సభ్యులు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 12:**



భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ అంకిత్ ని లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్ ప్రెసిడెంట్ నల్లగట్ల సత్య ప్రకాష్ వైస్ ప్రెసిడెంట్ నంబూరు వెంకటేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిసి అశ్వాపురం మెయిన్ సెంటర్లో ప్రజానీకం బస్సు షెల్టర్ లేక పడుతున్న ఇబ్బందులు గురించి తెలియజేసి లయన్స్ క్లబ్ అశ్వాపురం వారు బస్సు షెల్టర్ నిర్మించడానికి సిద్ధంగా ఉన్నారని అందుకుగాను మెయిన్ సెంటర్లో స్థలాన్ని ఇవ్వవలసిందిగా కోరారు.

## కస్తూరిబా విద్యాలయాన్ని సందర్శించిన తహసీల్దార్ శ్రీనివాస్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 12 :**



మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యాలయంలో పరిసరాలు, తరగతి గదులు, వసతిగదుల పరిశుభ్రతను పరిశీలించారు. గదిలో నిల్వ ఉంచిన విద్యార్థులకు ఆహారం తయారీకి అవసరమైన వస్తువులను పరిశీలన చేశారు. పిల్లల కోసం తయారుచేసిన ఆహారాన్ని పిల్లలతో కలిసి తినడంతో పాటు అన్నం, కూర, సాంబారు నాణ్యతను పరిశీలించారు. అంతేగాక వసతి గదుల్లో సౌకర్యాలు, తాగునీరు వంటి పలు సమస్యల గురించి ఆరా తీశారు. విద్యాలయంలోని పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించడంతోపాటు, ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ప్రత్యేక అధికారి పద్మజకు సూచించారు. దీంతోపాటు పవిత్ర రంజాన్ పర్వదిన సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో జూలూరుపాడు ముస్లిం కమిటీ సోదరులకు ప్రభుత్వం తరపున రంజాన్ కానుకను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రైనీ డిప్యూటీ తహసీల్దార్ పంకజ్, సీనియర్ అసిస్టెంట్ దేశ్ పాండే పలువురు ఉన్నారు.

## రోడ్డుపై వ్యర్థాలు వేయొద్దు....

**- సర్పంచ్ ఆదిలక్ష్మి**

**ములకలపల్లి మార్చి 12 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని మూకమామిడి గ్రామపంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం దుకాణదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ దుకాణాలలో పాడైపోయిన బల్క్ వ్యర్థాలను రోడ్డుమీద వేయకుండా సంచుల్లో సేకరించి డంపింగ్ యార్డ్ వద్ద వేయాలని సూచించారు. అలాగే పంచాయతీ ట్రాక్టర్ గ్రామంలోకి వచ్చినప్పుడు అందులో వేయాలని దుకాణదారులకు తెలిపారు. మాంసం, చేపల వ్యర్థాలను తప్పనిసరిగా డంపింగ్ యార్డ్ దగ్గర వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కేసుపాక శ్రీనివాసరావు, వార్డు సభ్యులు భూక్య అశోక్, బచ్చుల చైతన్య కుమారి, ఆశ వర్కర్లు గుగులోత్ జ్యోతి, కొడిమె వనిత, సున్నం లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ వేప విజయ, దుకాణదారులు అద్దంకి రమేష్, అనంతుల నిర్మల, చిట్టి సత్యనారాయణ, అనంతుల వీరస్వామి, సీమకుర్తి కిషోర్, పంచాయతీ సిబ్బంది కొరసా వెంకటేష్, కొండ్రం శ్రీను, గద్దం వెంకటేష్, కుంజా నగేష్, సున్నం శ్రీను, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

**- ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేసుకోవాలి**

**- ఈగల్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ రాణి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 12:**
పోలీస్ మరియు ఈగల్ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం "డ్రగ్స్ వ్యతిరేక అవగాహన" సదస్సును పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈగల్ ఫోర్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హేమ రాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువతను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు జీవితాలను చిన్నాభిన్నం చేస్తాయని, యువత వీటికి దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వాడకం వల్ల గుండెపోటు, క్యాన్సర్, కాలేయం, ఊపిరితిత్తుల వ్యాధులు సంభవిస్తాయని, మెదడు పనితీరు మందగిస్తుందని తెలిపారు. మత్తుకు బానిసలైన వారిలో తీవ్ర ఆందోళన, డిప్రెషన్, ఆత్మహత్య ధోరణులు పెరుగుతాయని చెప్పారు. చెడు వ్యసనాల వల్ల కేవలం వ్యక్తే కాకుండా కుటుంబాలు రోడ్డున పడతాయని, ఆర్థికంగా, చట్టపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వెల్లడించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకోమని బలవంతం చేసినా ధైర్యంగా"నో" చెప్పే సంకల్పం విద్యార్థుల్లో ఉండాలన్నారు. అమూల్యమైన మానవ జీవితాన్ని మత్తు పదార్థాలతో పాడు చేసుకోవద్దని విద్యార్థుల చేత సీఎం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. చంద్రుగొండ క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి, విద్యాశాఖ అధికారి బానోతు జూంకిలాల్, పీహెచ్సీ వైద్యులు బానోతు వెంకటేశ్వర్లు, ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు, ఏఎస్ఐ శ్రీనివాసరావు, హెచ్ఎం లక్ష్మీ నర్సయ్య, నేతాజీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఎగ్జామ్ కిట్ల పంపిణీ...

**లక్ష్మీదేవిపల్లి, మార్చి 12 ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్‌లను పంపిణీ చేశారు. టీం సంభవ ఫౌండేషన్, హైదరాబాద్ సహకారంతో రూప్లా నాయక్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా రాయడానికి అవసరమైన ఎగ్జామ్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, స్థానిక యువకులు నూనావత్ విజయ్, రమేష్, విద్యార్థులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## బస్టాండ్, మరుగుదొడ్లు, మార్కెట్ యార్డు నిర్మాణం తక్షణమే చేపట్టాలి

**- వైరా ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 12:**
మండల కేంద్రంలో బస్టాండ్,మరుగుదొడ్లను తక్షణమే నిర్మించాలని, మార్కెట్ యార్డ్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఆయన స్వగృహంలో పార్టీ నాయకులు కలిసి సమస్యలను వివరించారు. మండల కేంద్రంలో ప్రయాణికులకు బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మండలంలోని మారుమూల గ్రామాల నుంచి తమ అవసరాల కోసం మండల కేంద్రానికి వచ్చిన ప్రజలు, ముఖ్యంగా మహిళలకు ప్రజా మరుగుదొడ్లు లేకపోవడంతో సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.అదేవిధంగా మండల కేంద్రంలో మార్కెట్ యార్డు నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నెలలు గడుస్తున్నా, నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో వచ్చే సీజన్లో రైతులు మరిన్ని కష్టాలు పడే అవకాశం ఉందన్నారు. రైతులు పండించిన పంటలను మార్కెట్లో అమ్ముకునేందుకు తక్షణమే మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులను చేపట్టే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేగాక రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హులైన నిరుపేదలకు ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే ను కలిసినవారిలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోతు కృష్ణ, జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోతు ధర్మ తదితరులున్నారు.



## గడువు ముగిసిన వాటిని విక్రయిస్తే చర్యలు తప్పవు...

**- పాఠశాలల సమీపంలోని దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి**

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అంకిత**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 12 ప్రభాతవార్త:**




గడువు ముగిసిన వాటిని విక్రయిస్తే చర్యలు తప్పవని, పాఠశాలల సమీపంలోని దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. జిల్లాలోని బీసీ, ఎస్సీ, మైనారిటీ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, ఏకలవ్య పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసి కార్యాలయంలో సంబంధిత జిల్లా అధికారులు, ఆహార భద్రత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇకపై కలుషిత ఆహార ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పరిశుభ్రంగా, నాణ్యంగా ఉండేలా ప్రత్యేక కార్యాచరణతో నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని తెలిపారు. ఆహారం కలుషితం కావడానికి గల కారణాలను ఆహార భద్రత అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలు, వసతి గృహాల సమీప ప్రాంతాల్లో ఉన్న చిరు తిండ్ల దుకాణాలు, ఐస్‌క్రీమ్ బండ్లు మరియు ఇతర ఆహార విక్రయ కేంద్రాలపై ఆహార భద్రత అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విక్రయించే ఆహార పదార్థాల గడువు తేదీలు, నాణ్యత, నిల్వ విధానాలను క్రమం తప్పకుండా పరిశీలించాలని సూచించారు. నాణ్యత లేని లేదా గడువు ముగిసిన ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పాఠశాలలకు బయట నుండి ఆహార పదార్థాలు తీసుకురావడం అనుమతించరాదని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా పాఠశాలల వంటగదులు, భోజనశాలలు పరిశుభ్రంగా ఉండేలా సంబంధిత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఓ సంజీవరావు, బీసీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ అధికారి శ్రీలత, ఆహార భద్రత అధికారి శరత్, ఆర్సీఓలు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బీమా పథకాలపై అవగాహన సదస్సు

**ములకలపల్లి, మార్చి 12 ప్రభాతవార్త :**
ఖాతాల నిర్వహణతో పాటు వివిధ బీమా పథకాలపై అవగాహన కల్పించేందుకు గురువారం కమలాపురంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నాబార్డ్ సహకారంతో పోస్టల్ శాఖ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.ఈ సందర్భంగా ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ సంజీవ్ మాట్లాడుతూ పోస్టల్ పేమెంట్ బ్యాంక్ ఖాతాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల నగదును సులభంగా పొందవచ్చని తెలిపారు. ఇప్పటికే రైతులు, ఉపాధి హామీ కూలీలు ఈ ఖాతాలను వినియోగిస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ శాఖ ద్వారా ఈ ఖాతాలను ఉపయోగించుకొని సులభంగా నగదు పొందే అవకాశం ఉందన్నారు.అయితే చాలా మందికి ఈ ఖాతాల ద్వారా జీవిత బీమా పథకాలను కూడా పొందవచ్చన్న విషయం తెలియదని పేర్కొన్నారు. ఖాతాలు కలిగిన వారు జీవిత బీమా పథకాల్లో చేరడం ద్వారా తమ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించవచ్చని సూచించారు. అలాగే పది సంవత్సరాలు నిండిన పాఠశాల విద్యార్థుల నుండి కళాశాల విద్యార్థుల వరకు ఉపకార వేతనాలను కూడా ఈ ఖాతాల ద్వారా పొందవచ్చని తెలిపారు.పోస్టల్ శాఖ పాల్వంచ సబ్ డివిజన్ మెయిల్ ఓవర్సీర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దగ్గరలోని పోస్టాఫీస్‌లో ఖాతాలు తెరవాలని కోరారు. ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి పథకం ఎంతో ఉపయోగకరమని, 10 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాలికల తల్లిదండ్రులు ఈ ఖాతాలు తెరవాలని సూచించారు. వయోజనులకు సీనియర్ సిటిజన్ పథకం, బాలురకు పీఎఫ్ ఖాతాలు వంటి పథకాలు కూడా ప్రయోజనకరమని చెప్పారు.ఈ కార్యక్రమంలో కమలాపురం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, బ్రాంచ్ పోస్టుమాస్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజం కోసం పోలీసులు విస్తృత ప్రచారం



- సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహరెడ్డి ఆధ్వర్యంలో ఈగల్ ఫోర్స్ అవగాహన కార్యక్రమాలు

- యువత డ్రగ్స్కు దూరంగా ఉండి... క్రీడల్లో రాణించాలి...

- స్పోర్ట్స్ కిట్లు అందజేత..

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత మండలంగా అన్నపురెడ్డిపల్లిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోలీసులు విస్తృత అవగాహన కార్యక్రమాలు గురువారం నిర్వహించారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆదేశాలతో స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ విజయ్ సింహరెడ్డి ఆధ్వర్యంలో ఈగల్ ఫోర్స్ టీం ఇన్స్పెక్టర్ పుర్ణేశ్వర్ తో కలిసి డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై యువతకు విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిల్లల భద్రత... డ్రగ్స్కు అడ్డుకట్ట కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ గంటా ప్రతాప్, విద్యాశాఖ అన్నపురెడ్డిపల్లి మండలాధికారి ఉండేటి ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.మండలంలోని పెంట్లం గ్రామ పంచాయతీ కార్యాలయం, రాజాపురం, అన్నపురెడ్డిపల్లి, ఎర్రగుంట గ్రామాల్లోని స్కూల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.డ్రగ్స్ కు దూరంగా ఉండి. క్రీడల వైపు మళ్లేలా విద్యార్థులను యువతను ప్రోత్సహిస్తూ స్పోర్ట్స్ కిట్లును పంపిణీ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించి. డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రజలకు సందేశం అందించారు. విద్యార్థులు, యువకులు, ప్రజలతో కలిసి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు. గ్రామాల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో సర్పంచ్లు కారం శివ, పోతినేని నీల,ఉప సర్పంచ్లు తేజావత్ వస్రాం, పుచ్చకాయల నర్సా రెడ్డి,వేముల నరేష్,మారగాని అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేముల రమణ,ప్రధానోపాధ్యాయులు రవికుమార్,శంకర్ మహాదేవన్,పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సమగ్రాభివృద్ధికి 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కీలకం

- పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యత
- ప్రజలకు సంక్షేమ పథకాలు చేరేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలి
- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ అంకిత్








**కొత్తగూడెం, మార్చి 12 ప్రభాతవార్త:** పార్టీలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడం ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత అని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్‌లో గురువారం నిర్వహించిన సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ... తన పాటతో సభలో పాల్గొన్న వారందరినీ ఉత్సాహపరిచారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి చేరేలా ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం లభించిందంటే అది పూర్వజన్మ సుకృతంగా భావించాలని అన్నారు. అందిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సేవే లక్ష్యంగా, ప్రజల శ్రేయస్సే పరమావధిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని ఆయన సూచించారు. పేదల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు మరింత కృషి చేయాలని తెలిపారు. తన నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నదని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతిరోజు తెల్లవారుజామున ఐదు గంటల నుంచి పది గంటల వరకు అత్యవసర కేసులకు చికిత్స అందిస్తున్న వైద్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు సేవలందిస్తున్న వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ ముందుగా మండలాల వారీగా ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ కౌంటర్లను పరిశీలించారు. సర్పంచులు, వార్డు సభ్యులకు అందజేస్తున్న శిక్షణ కిట్లు, ఐడీ కార్డులను పరిశీలించి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం వైద్య శాఖ ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రాన్ని సందర్శించి అత్యవసర పరిస్థితుల్లో అవసరమయ్యే మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను పరిశీలించారు. శిక్షణా కేంద్రంలో మండలాల వారీగా ఏర్పాటు చేసిన సిట్టింగ్ ఏర్పాట్లను పరిశీలించి ప్రజా ప్రతినిధులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్ర స్థాయిలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయబడిందన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన విధి విధానాలను చర్చించి తదుపరి కార్యాచరణపై మార్గదర్శకాలు జారీ చేశారని తెలిపారు. ఈ ఉపసంఘంలో మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభ్యులుగా ఉన్నారని తెలిపారు . మార్చి 6న ప్రారంభమైన ఈ కార్యక్రమం జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ 99 రోజుల కార్యాచరణను పలు ప్రధాన అంశాల ఆధారంగా అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుధ్యం, పెండింగ్ సమస్యల పరిష్కారం, ఆరోగ్యం, రోడ్డు భద్రత , సంక్షేమ పథకాల అమలు, బాలల భద్రత, మాదకద్రవ్యాల నివారణ, వ్యవసాయం, విద్య, యువత మరియు క్రీడలు, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై శాఖల వారీగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఏప్రిల్ 6 నుండి 11 వరకు ఆరోగ్య కార్యక్రమాలు, ఏప్రిల్ 13 నుండి 18 వరకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు, ఏప్రిల్ 20 నుండి 25 వరకు సంక్షేమ పథకాల అమలు సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పాఠశాలలు, కళాశాలల్లో "పిల్లల భద్రత - డ్రగ్స్‌కు నో" అవగాహన కార్యక్రమాలు నిర్వహించ బడతాయని చెప్పారు. మే 4 నుండి 9 వరకు వ్యవసాయ రంగానికి సంబంధించిన కార్యక్రమాలు, మే 11 నుండి 16 వరకు విద్యా రంగంపై ప్రత్యేక సమీక్షలు, మే 18 నుండి 23 వరకు యువత మరియు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు . మే 25 నుండి 30 వరకు మహిళల సాధికారతపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జూన్ 1 నుండి 12 వరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం సమర్థవంతంగా అమలు కావడానికి ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించామని కలెక్టర్ తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరేలా చూడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీరాజ్ చట్టంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని శాఖలు తమ పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసే విధంగా ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజా ప్రతినిధులు ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామాలు, పట్టణాల్లో అమలు చేసి అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గణేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల మధ్య సమన్వయాన్ని పెంపొందించే గొప్ప కార్యక్రమమన్నారు. వివిధ శాఖల సమస్యలను గుర్తించి వాటికి పరిష్కార మార్గాలు కనుగొనేందుకు ఈ 99 రోజుల కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచలో గత 27 సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడంతో అభివృద్ధి కార్యక్రమాలు మందగించాయని, ఇప్పుడు ఎన్నికైన కార్పొరేటర్లు ఈ 99 రోజుల కార్యాచరణను సద్వినియోగం చేసుకొని డివిజన్లలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని సూచించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ... ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ కావడంతో పాటు గ్రామాలు, పట్టణాల్లో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరించడానికి ఇది మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ... ప్రజా ప్రతినిధులకు ప్రభుత్వ శాఖల పనితీరు, సంక్షేమ పథకాలు, సమస్యల పరిష్కార విధానాలపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామాల్లో లేదా పట్టణాల్లో సమస్యలు వచ్చినప్పుడు ఏ శాఖను సంప్రదించాలి, ప్రభుత్వ పథకాలను ఎలా అమలు చేయాలి అనే విషయాలను వివరంగా తెలియజేస్తామని చెప్పారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేస్తే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి వేగవంతమవుతుందని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ... పారిశుధ్యం, విద్య, ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులు ఈ శిక్షణలో వివరాలు అందిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకువెళ్లడంలో ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను క్లీన్ అండ్ గ్రీన్ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్దిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖలు, గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా పరిషత్, పంచాయతీ రాజ్, మున్సిపాలిటీ తదితర శాఖలు తమ పరిధిలో అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలపై తీసుకోవలసిన చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మరియు మాస్టర్ ట్రైనర్లు నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు వివిధ ప్రభుత్వ పథకాలు, వాటి అమలు విధానం, గ్రామాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమాచారాన్ని అందించారు.ప్రజా ప్రతినిధులు శిక్షణ, సంక్షేమ పథకాలు,. తలెత్తిన సందేహాలను జిల్లా అధికారులు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, ఏ డి ఏం ఏ జిల్లా నోడల్ అధికారి జోత్స్న, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ లలిత కుమారి,ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వారావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ, ,ఆర్ డి ఓ మధు, గృహ నిర్మాణ శాఖ పి డి రవీందర్ నాథ్, వైద్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డి సి హెచ్ ఓ రవిబాబు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనినా, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డి పి ఓ సుధీర్ అన్ని శాఖల జిల్లా అధికారులు నూతనంగా సర్పంచులు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.